జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 11, మార్చి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# 'సోమా'యనమః

- ప్రత్యర్థులకు సోము ఝలక్
- సీనియారిటీకి పట్టం కట్టిన కమలం
- పురందేశ్వరికి తెలియకుండానే సోము ఎంపిక
- పురందేశ్వరి వైఫల్యమే సోము విజయానికి కారణమంటున్న సీనియర్లు
- కోర్ కమిటీతో మాట్లాడితే కథ మరోలా ఉండేదంటున్న కమలదళాలు
- తపనా చౌదరి కోసం ఫలించని అగ్రనేతల ప్రయత్నాలు
- మాధవ్, రాపా సత్యనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డికి నిరాశ
- అసలు మొన్నటి వరకూ కోటా ఊసులేని బీజేపీ
- ఆదివారం హస్తినలో మారిన సీన్
- చక్రం తిప్పిన రవీంద్రరాజు, కేంద్రమంత్రి వర్మ
- సంతోష్‌జీపై ఫలించిన ఆ ఇద్దరి ఒత్తిడి
- టీడీపీ, సొంత పార్టీ సీనియర్ల షాక్
- సోముకు సీటుపై టీడీపీ విస్మయం




(మార్తి సుబ్రహ్మణ్యం)

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి పార్టీలో పలుకుబడి పలచనయిందా? ఆమె సిఫార్సులను కేంద్ర నాయకత్వం పట్టించుకోవడం లేదా? అసలు ఎమ్మెల్సీ సీటు ఆమెకు తెలియకుండానే కేంద్ర నాయకత్వం తీసుకుందా? రాష్ట్ర పార్టీకి తెలియకుండానే సోము వీర్రాజుకు బీజేపీ సీటొచ్చిందా? అసలు వీర్రాజు కోసమే బీజేపీ ఎమ్మెల్సీ సీటు అడిగిందా? సీనియర్ అయిన సోముకు సీటివ్వడం ద్వారా.. సంఘ్ అటు టీడీపీ, ఇటు బీజేపీలోని సీనియర్లకు ఏకకాలంలో ఝలక్ ఇచ్చిందా? పూర్వ సంఘటనామంత్రి రవీందర్‌రాజు, కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ జమిలిగా చక్రం తిప్పి తమ వర్గీయుడైన సోముకు సీటు ఇప్పించారా? అసలు తమకు బద్ధ వ్యతిరేకి, వైసీపీకి రహస్యమిత్రుడిగా భావించే సోముకు సీటు ఇస్తే టీడీపీ ఎందుకు వ్యతిరేకించలేదు? లేక అది ఆ పార్టీ కోటా కాబట్టి మనకెందుకులే అని మౌనంగా ఉందా? ఈ లెక్కన వీర్రాజుకే మళ్లీ పార్టీ రాష్ట్ర పార్టీ పగ్గాలిస్తారా?.. ఇదీ ఇప్పుడు కూటమిలో హాట్ టాపిక్.

బీజేపీ నాయకత్వం సీనియారిటీకే పట్టం కట్టింది. పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర పార్టీ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చింది. వీర్రాజుకు సీటు ఇవ్వడంపై పార్టీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. కాపు కోటాలో బీజేపీ నాయకత్వం సోముకు సీటిచ్చిన నేపథ్యంలో, ఆ వర్గాల్లో సానుకూలత వ్యక్తమవుతోంది. గతంలో ఎమ్మెల్సీగా పనిచేసిన సోము సమర్ధవంతంగా పనిచేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా జాతీయ నాయకత్వం సూచనల మేరకు వైసీపీకి అనుకూలంగా, టీడీపీకి వ్యతిరేకంగా వ్యవహరించారన్న విమర్శలున్నప్పటికీ.. మొత్తంగా ఇప్పటి నాయకత్వం కంటే బాగా పనిచేశారన్న వ్యాఖ్యలు కూడా లేకపోలేదు.మాస్ లీడర్ కన్నా లక్ష్మీనారాయణ స్థాయిలో పనిచేయకపోయినప్పటికీ, పురందేశ్వరి కంటే చురుకుగా పనిచేశారన్న వ్యాఖ్యలు పార్టీ వర్గాల నుంచి వినిపించాయి. ఇప్పుడు ఇంత తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ ..సంఘ్ మళ్లీ ఆయననే మండలికి పంపించడం బట్టి, సోము సేవలను మరోసారి వినియోగించుకోవాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తాజా ఎంపిక స్పష్టం చేసిందని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

అయితే తాజా సోము ఎంపిక నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కేంద్ర నాయకత్వం వద్ద పట్టు, పలుకుబడి పలచబడిందన్న వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. నిజానికి అసలు బీజేపీకి సీటు ఇవ్వాలన్న ప్రతిపాదన, ఆలోచన ఆదివారం వరకూ లేదని చెబుతున్నారు. అయితే సోము వీర్రాజు సన్నిహితుడైన పూర్వ రాష్ట్ర సంఘటనా మంత్రి రవీందర్‌రాజు, సోము మిగతా.. 2లో

## ప్రభుత్వ సేవల్లో 100 శాతం
# నాణ్యత, సంతృప్తి వ్యక్తం కావాలి

- అధికారులు, ఉద్యోగుల తీరుపై ఎక్కడా ఫిర్యాదులు రాకూడదు
- వర్క్ ఫ్రం హోంపై సర్వే నివేదిక ఆధారంగా నూతన పాలసీ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- వివిధ పథకాల అమల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో సమీక్ష
- ప్రతివారం నాలుగు శాఖల చొప్పున 16 శాఖలపై పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ స్టడీ



అమరావతి: ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో 100 శాతం నాణ్యత కనిపించాలని, లబ్ధిదారుల నుంచి పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం కావాలని సీఎం చంద్ర బాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజలు సంతృప్తి చెందేలా కార్యక్రమాలు అమలుచేయడంపై అన్ని స్థాయిల్లో దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సమీక్ష చేశారు. వివిధ పథకాల అమల్లో లబ్ధిదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా అధికారులతో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. ప్రతివారం నాలుగు శాఖలపై సమీక్ష చేస్తున్న సీఎం చంద్రబాబు...ఈ వారం రెవెన్యూ సర్వీసులు, ఆసుపత్రుల్లో సేవలు, దేవాలయాలు, మునిసిపల్ శాఖలోని సేవల్లో వచ్చిన మిగతా.. 2లో




ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అసెంబ్లీ ఆవరణలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సమర్పించారు . బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూధనా చారి, మాజీ మంత్రులు హరీష్ రావు ప్రశాంత్ రెడ్డి , తలసాని శ్రీనివాస యాదవ్, మల్లారెడ్డి సహా పలువురు ఎమ్మెల్యేలు నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూరవ్వకంగా కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి

# ప్రకృతి వ్యవసాయానికి ఏపీని చిరునామాగా మారుస్తాం

- 50 లక్షల ఎకరాలకు ప్రకృతి సేద్యాన్ని విస్తరిస్తాం
- మాతృభాషలో చదువుకుంటేనే జ్ఞానం వస్తుంది
- కమ్యునికేషన్‌కు మాత్రమే ఇంగ్లీష్ భాష అవసరం
- నోరి దత్రాత్రేయుడుని క్యాన్సర్ వ్యాధిపై ప్రభుత్వ సలహాదారుగా తీసుకుంటాం
- క్యాన్సర్ నివారణకు దత్తాత్రేయుడు సుధీర్ఘ సేవలందించారు..ఆయన తెలుగువారిగా పుట్టడం గర్వకారణం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- నోరి దత్తాత్రేయుడు రచించిన మంటాడు టు మ్యాన్ హ్యాటన్ గ్రంథావిష్కరణలో పాల్గొన్న సీఎం



అమరావతి: 'మనం తీసుకునే ఆహారమే మెడిసిన్... వంటగదే ఫార్మసీ. సరిగ్గా అనుసరిస్తే ఆరోగ్య సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. మిగతా.. 8లో





## ఎంఎల్ఏ కోటాలో ఎమ్మెల్సీ స్థానానికి కూటమి అభ్యర్థుల నామినేషన్ దాఖలు

అమరావతి, మహానాడు: ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యుల కోటాలో ప్రకటించిన ఐదు శాసన మండలి సభ్యుల (ఎమ్మెల్సీ) ఎన్నికకు కూటమికి చెందిన నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చివరి రోజైన సోమవారం నామినేషన్లు వేశారు. టీడీపీ, జనసేన, బీజెపి కూటమి లోని జనసేన పార్టీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు గత శుక్రవారం నామినేషన్ దాఖలు చేయగా, టీడిపీ కి చెందిన ముగ్గురు అభ్యర్థులు, బీజేపీ కి చెందిన ఒక అభ్యర్థి నామినేషన్లు దాఖలు







07

రిలయన్స్ సంస్థకు 2600 ఎకరాలు అవసరమా?



08

చరిత్రలో నిలిచేలా 'జనసేన' ఆవిర్భావ సభ ఏర్పాట్లు



03

12న 'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం






# మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలకు శ్రీకారం

- ఎయిమ్స్‌కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి
- సిఎస్ఆర్ కింద ఎలక్ట్రిక్ బస్సులను అందజేసిన మెగా ఇంజనీరింగ్
- ఉచిత బస్ సర్వీసులను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్

అమరావతి, మహానాడు: మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేష్ దృష్టికి వచ్చింది. సిఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను మంత్రి లోకేష్ అభ్యర్థించారు.

లోకేష్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఫౌండేషన్ రూ. 2.4 కోట్ల విలువైన రెండు అత్యాధునిక ఓలెక్ట్రా 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి మిగతా.. 2లో

## బండి చొరవతో ఏపీ-తెలంగాణ
# బందీలకు విముక్తి

- విదేశాల్లో ఉద్యోగాల పేరుతో ఎర
- సైబర్ నేరగాళ్ల వలలో థాయ్ లాండ్‌లో బందీగా మారిన యువత
- కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం
- 540 మంది బందీలకు విముక్తి
- ప్రత్యేక విమానంలో భారత్‌కు రాక
- ఏపీ, తెలంగాణకు చెందిన పలువురికి సైతం విముక్తి



హైదరాబాద్: ఉద్యోగాల కోసమని వెళ్లి థాయ్‌లాండ్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో బందీలుగా మారి బలవంతంగా సైబర్ వెట్టిచాకిరికి గురవుతున్న వందలాది మంది భారతీయ యువతకు విముక్తి లభించింది. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జోక్యంతో వీరందరినీ స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. మొత్తం 540 మంది బందీలను గుర్తించగా వీరిలో తెలంగాణ, ఏపీకి చెందిన 42 మందిని గుర్తించారు.

వీరందరినీ 270 మంది చొప్పున మిగతా.. 7లో



# కృష్ణా నదిపై కేబుల్ బ్రిడ్జికి లైన్ క్లియర్?

- రూ.1,062 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా
- దేశంలో రెండు వరుసల వంతెనలు అరుదు
- తొలిసారి సోమశిల వద్ద

అమరావతి: దేశంలోనే తొలిసారి రెండు అంతస్తుల కేబుల్ వంతెన రాష్ట్రంలో నిర్మాణం కాబో తుంది కృష్ణ నదిపై సోమశిల వద్ద ప్రతిపాదించిన భారీ బ్రిడ్జికి కేంద్ర రవాణా మిగతా.. 2లో

# బాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ

- బాబును ప్రశ్నించే దమ్ము రేవంత్ రెడ్డికి లేదు
- కృష్ణానదిలో రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు నీళ్లు దోచుకుంటుంటే కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు.
- ఇది కాలం తెచ్చిన కరువు కాదు, రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు
- పాలన చేతకాక ప్రకృతిపైన, ప్రతిపక్షాలపైన, నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తుండు
- రేవంత్ రెడ్డిది 20-20 మ్యాచ్ అని అన్నాడు మొన్న
- ఫైనాన్స్‌లో బిల్లులు ఇవ్వాలంటే 20% కమిషన్.
- రెవెన్యూ డిపార్ట్మెంట్లో భూములకు క్లియరెన్స్ ఇవ్వాలంటే 20% కమిషన్.
- మున్సిపల్ డిపార్ట్మెంట్లో అపార్ట్మెంట్ లకు, గేటెడ్ కమ్యూనిటీలకు పర్మిషన్ ఇవ్వాలంటే 20% కమిషన్
- కాంగ్రెస్ వైఫల్యం వల్లనే వరంగల్ జిల్లాలో లక్ష ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి
- వెంటనే దేవాదుల ఫేజ్ 3 మోటార్లను ప్రారంభించి పంట పొలాలకు నీళ్లు అందించాలని డిమాండ్ చేస్తున్నాం.
- జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు మీడియా సమావేశం



జనగామ: కృష్ణానదిలో రేవంత్ రెడ్డి గురువు చంద్రబాబు నాయుడు నీళ్లు దోచుకుంటుంటే కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మౌనంగా ఉన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడలేదు. ప్రజాభవన్ కి చంద్రబాబు నాయుడును పిలిచి అడుగులకు మడుగులు ఒత్తింది రేవంత్ రెడ్డి. బాబును ప్రశ్నించే దమ్ము రేవంత్ రెడ్డికి లేదు. ఉత్తంకుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా చంద్రబాబు దగ్గరికి వెళ్లి భోజనం చేసి వచ్చాడు. రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నాడు. ఈ కారణంగా ఈరోజు నల్గొండ జిల్లాలో పంటలు మిగతా.. 2లో

రేవంత్ రెడ్డి బీజేపీ కోవర్టు 7లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 11, మార్చి 2025 ||





## మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి..

బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ప్రయాణికులకు ఉచితంగా సేవలందిస్తుంది.

ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఒక ఛార్జీతో 150 కి.మీ. వరకు నడపగలదు.

ఈ బస్సులు డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్, రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్, రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతాప్రమాణాలు కలిగి ఉంటాయి.

ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కేవీ ప్రదీప్, ఎయిమ్స్ డైరెక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరక్టర్ శశికాంత్,లక్ష్మీనరసింహస్వామి ఆలయకార్యనిర్వహణాధికారి ఎ.కోటిరెడ్డి, టీడీపీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అమరా సుబ్బారావు, తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, టీడీపీ నాయకులు గోవాడ దుర్గారావు, కొల్లి శేషు, షేక్ రియాజ్, తాళ్ల అశోక్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సేవల్లో 100 శాతం

## నాణ్యత, సంతృప్తి వ్యక్తం కావాలి

మొదటి పేజీ తరువాయి..

రిపోర్టులపై సమీక్ష చేశారు.

పదేపదే ఫిర్యాదులు వస్తున్న విభాగాల్లో బాధ్యులను గుర్తించి మార్పు వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులకు ఉన్నతాధికారులు కౌన్సెలింగ్ నిర్వహించడం ద్వారా సేవలు మెరుగుపర చాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి విష యంలో ఏమాత్రం సహించవద్దని ఆదేశాలు ఇచ్చారు. కరప్షన్ అనేది ఒక జబ్బులాంటిదని, దీన్ని పూర్తిగా నివారించాల్సిందే అని సీఎం అన్నారు.

**మెరుగుపడ్డ ఆసుపత్రి సేవలు**

ఆసుపత్రుల్లో అందించే సేవలపై రోగుల నుంచి ప్రభుత్వం అభిప్రాయం సేకరించింది. డాక్టర్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటు న్నారా అన్న ప్రశ్నకు 68.6 శాతంమంది ఉంటున్నారని సమాధాన మిచ్చారు. డాక్టర్ల ప్రవర్తనపై 71.7 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 65.6 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్లు రాసిచ్చిన మందులు ఆసుపత్రిలో ఇస్తున్నారా, ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత ఎలా ఉంది అన్న ప్రశ్నల నుంచి కూడా ప్రభుత్వం అభిప్రాయాలు తీసుకుంది. ఈ విభాగంలో 65 శాతం వరకు సంతృప్తి వ్యక్తం అవ్వగా...దీన్ని మరింత మెరుగుపరుచుకోవాలి సీఎం సూచించారు. గత నివేదికలతో పోల్చుకుంటే సేవలు కొంత మెరుగుపడినట్లు చెప్పారు.

**చెత్త సేకరణ**

అదే విధంగా మున్సిపల్ సేవల నుంచి కూడా అభిప్రాయం తీసుకున్నారు. మీ నుంచి రోజూ చెత్త సేకరిస్తున్నారా, మీ పరిసర ప్రాంతాల్లో చెత్త కుప్పలను 24 గంటల్లోపు తొలగిస్తున్నారా అనే అంశాలపై సమాచారం సేకరించారు. ఈ విషయంలో 67 శాతంమంది అవును అని చెప్పారు. పలు ప్రాంతాల్లో సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు ఉన్నాయని...వాటిని పరిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.

**రెవెన్యూ సేవలు**

రెవెన్యూ సేవలకు సంబంధించి మీ పాసుపుస్తకం దరఖాస్తుపై రుసుము కాకుండా ఏవైనా అదనపు ఛార్జీలు తీసుకున్నారా అన్న ప్రశ్నకు అవును అని 24.95 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి విచారణ కొరకు నోటీసు ఇచ్చారా అన్న ప్రశ్నకు ఇచ్చారు అని 40.61 శాతం మంది, మీ అర్జీ గురించి గ్రామ రెవెన్యూ అధికారి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారా అన్న ప్రశ్నకు 63.33 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు.

అదే విధంగా మీ సర్వే దరఖాస్తుపై దరఖాస్తు రుసుము కాకుండా అదనపు ఛార్జీలు తీసుకున్నారా అన్న ప్రశ్నకు 22.04 శాతం మంది అవును అని, మీ భూమి సర్వే చేయుటకు మీకు విచారణ తేదీ, సమయం తెలుపుతూ నోటీసు జారీ చేశారా అన్న ప్రశ్నకు అవును అని 59.80 శాతం మంది, మీకు ఇచ్చిన నోటీసు ప్రకారం సర్వేయర్ మీ భూమిని సర్వే చేశారా అన్న ప్రశ్నకు అవును అని 56.51 శాతంమంది సమాధానం ఇచ్చారు. రెవెన్యూ సేవల్లో మార్పు కనిపించాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ విభాగంలో మార్పు చూపిస్తే ప్రజల్లో సానుకూలత వ్యక్తం అవుతుందని...ఆ మేరకు అధికారులు పనిచేయాలని సీఎం అన్నారు.

**భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి**

దేవాలయాల్లో దర్శనం, వసతులు, పరిశుభ్రత, వంటి వివిధ అంశాలపై భక్తుల అభిప్రాయాలను కూడా ప్రభుత్వం తెలుసుకుంది. దర్శనం మీరు భావించిన సమయంలో జరిగిందా అన్న ప్రశ్నకు 70 శాతం మంది అవును అని, దేవాలయాల్లో మౌలిక వసుతుల, తాగునీరు, వాష్ రూమ్‌లు, వెయిటింగ్ ఏరియా, రవాణా సౌకర్యాలపై 63 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రసాదం తాజాగా, రుచిగా ఉందా అన్న ప్రశ్నకు 81 శాతం మంది అవును అని సమాధానం ఇచ్చారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...దేవాలయాల్లో భక్తుల పట్ల మర్యాదగా, సౌమ్యంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు. దేవాలయాల్లో దేవుని సేవకు వాలంటీర్ల విధానాన్ని అమలు చేయాలని, క్యూలైన్ల నిర్వహణతో పాటు పలు సేవల్లో పనిచేసేందుకు వాలంటీర్లు సిద్ధంగా ఉంటారని, స్వచ్ఛందంగా వచ్చే వారిని సేవలకు ఉపయోగించు కోవాలని సూచించారు.

దేవునిసేవలో పని చేసేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తారు. వారికి సరైన శిక్షణ, అవగాహన కల్పించి దేవాలయ సేవలకు విని యోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో తరహా పూజలు, జాతరలు జరుగుతాయని, వాటికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సీఎం అన్నారు. జాతరలు, ఇతర వేడుకల సందర్భాల్లో అందరికీ వసతి ఇవ్వలేని సమయంలో టెంట్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

**వర్క్ ఫ్రం హోంపై సర్వే**

రాష్ట్రంలో వర్క్ ఫ్రం హోంను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. వర్క్ ఫ్రం హోంతో పాటు నైబర్ హుడ్ వర్కింగ్, కో వర్కింగ్ విధానాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇంటి నుంచే పని విధానంలో వసతులు, అవకాశాలు కల్పించడం, శిక్షణ అందించడం ద్వారా పెద్ద ఎత్తున అవకాశాలు సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వర్క్ ఫ్రం హోంపై సర్వే నిర్వహిస్తున్నారు. 2.68 కోట్ల మందిని సర్వే చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఇందులో ఇప్పటి వరకు 82.06 లక్షల మందిని సర్వే చేశారు. వీరిలో 1.72 లక్షల మంది వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేస్తున్నట్లు వివరించారు. వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నా..తమకు తగిన అవకాశాలు లేవని...అటువంటి ఉపాధి కల్పిస్తే తాము కూడా వర్క్ ఫ్రం హోం విధానంలో పనిచేస్తామని 20.43 లక్షల మంది తెలిపారు. సర్వే చేసిన వారిలో ఇంటర్ కంటే తక్కువ చదివిన వారు 9.05 లక్షల మంది ఉండగా, డిప్లొమా, ఆపై చదువులు చదివిన వారు 10.73 లక్షల మంది ఉన్నారు.

ఆయా గ్రామాల్లో వర్క్ ఫ్రం హోం సెంటర్లు, పని స్టేషన్ సెంటర్ల ఏర్పాటుకు ఉన్న భవనాలపైనా సర్వే నిర్వహిస్తున్నారు. విద్యార్హతలు ఉండి, పని చేసే సామర్థ్యం ఉన్నవారికి ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా ఇంటి వద్ద నుంచి పనిచేసే అవకాశాలు కల్పించేందుకు ఆయా సంస్థలతో మాట్లాడాలని సీఎం అధికారులకు సూచించారు. అనంతరం మనమిత్ర ద్వారా అందుతున్న వాట్సాప్ సర్వీసులపైనా సీఎం సమీక్ష చేశారు. ప్రస్తుతం 200 రకాల సేవలు వాట్సాప్ ద్వారా అందుతున్నాయని అధికారులు వివరించారు.

డిజిటల్ లిటరసీ ట్రైనింగ్ జరగాలని, అన్ని సేవలు ఆన్‌లైన్‌లో ఇస్తున్నారనే సమాచారం ప్రజలకు చేరాలని సీఎం అన్నారు. ఆధార్‌తో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని, అవినీతిని నివారించవచ్చని సీఎం అన్నారు. డ్రోన్ సేవలను విస్తృతంగా ఉపయోగించుకునే విధానంపైనా అధికారులు దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. పోలీసు విభాగంలో రాత్రి గస్తీ విధుల్లో సిబ్బందిని తగ్గించి డ్రోన్ ద్వారా పర్యవేక్షించే పరిస్థితి రావాలన్నారు. అదే విధంగా పారిశుధ్య పనుల్లో కూడా డ్రోన్ వాడకాన్ని మెరుగుపరచాలని సూచించారు. టెక్నాలజీ సాయంతో ఎఫెక్టివ్‌గా పనిచేసే మంచి ఫలితాలు సాధించే అవకాశాలు ఉన్నప్పుడు వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సీఎం అన్నారు.

## బాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణ

మొదటి పేజీ తరువాయి..

ఎండిపోతున్నాయి.

మొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎండల వల్ల పంటలు ఎండిపోతుంటే కెసిఆర్ , హరీష్ రావు సంతోషపడుతున్నారని అన్నాడు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కెసిఆర్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు కూడా ఎండలు కొట్టాయి. కానీ ఆనాడు ఎందుకు పంటలు ఎండలేదు, ఈరోజు ఎందుకు ఎండిపోతున్నాయి? మండుటెండల్లో కూడా వాగులు, వంకలు, చెరువుల్లో నీళ్లు ఉండేవి. ఒక ఎకరం కూడా ఎండకుండా కెసీఆర్ పాలనలో పంట పండింది. పాలన చేతకాక ప్రకృతిపైన, ప్రతిపక్షాలపైన నిందలు వేసి తప్పించుకునే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తుండు.

ఇది కాలం తెచ్చిన కరువు కాద రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు. దేవాదుల ఓ అండ్ ఎం కాంట్రాక్టర్ కు 7000 కోట్లు బిల్లులు చెల్లించకపోవడం వల్ల 33 రోజులు పంపుల మోటర్లు ఆన్ చేయలేదు. 33 రోజులు దేవాదుల పంపుల మోటార్లు ఆన్ చేసి ఉంటే రిజర్వాయర్లు నిండేవి, పొలాలకు నీళ్లు వచ్చేవి. రేవంత్ రెడ్డి చేసిన తప్పును ప్రకృతి మీద మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. నీళ్లు ఇవ్వద్దని మోటార్లకు అడ్డంగా హరీష్ రావు, బిఆర్ఎస్ నాయకులు నిలుచున్నారా?

రేవంత్ రెడ్డిది 20- 20 మ్యాచ్ అని అన్నాడు మొన్న. ఫైనాన్స్ లో బిల్లులు ఇవ్వాలంటే 20% కమిషన్. రెవెన్యూ డిపార్ట్మెంట్లో భూములకు క్లియరెన్స్ ఇవ్వాలంటే 20% కమిషన్. మున్సిపల్ డిపార్ట్మెంట్లో అపార్ట్మెంట్ లకు, గేటెడ్ కమ్యూనిటీలకు పర్మిషన్ ఇవ్వాలంటే 20% కమిషన్. కాంగ్రెస్ వైఫల్యం వల్లనే వరంగల్ జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయి. ఈసారి ప్రకృతి కనికరించింది. పోయినసారి కంటే ఈసారి వర్షాలు సమృద్ధిగా పడ్డాయి.

వేలాది టీఎంసీల నీళ్లు గోదావరిలో కలిశాయి. కెసిఆర్ ఉన్నప్పుడు చుక్క చుక్కను ఓడిసిపెట్టాడు.రేవంత్ రెడ్డి ఏమో నీళ్ళను వృథాగా వదిలిపెడుతుండు. గోదావరిలో ప్రవాహం ప్రారంభం అయిందని తెలివంగానే మోటర్లు ఆన్ చేసి రిజర్వాయర్లు చెరువులు కుంటలు నింపి ఉండాల్సింది. సకాలంలో ఓ అండ్ ఎం పనులు పూర్తిచేసుకుని ఎండాకాలం కోసం నీళ్లు సిద్ధం చేసుకోవాల్సింది.

తెలంగాణకు పట్టిన గ్రహణం రేవంత్ రెడ్డి. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వంతో పోరాటం చేసి ఇరిగేషన్ మంత్రి, ఇరిగేషన్ సెక్రటరీ చుట్టూ తిరిగి వెంటపడి 30 రోజులకి ఏడు కోట్ల రూపాయలు విడుదల చేయించుకొని మోటర్లు రిపేర్ చేపించారు. 33 రోజులు మోటర్లు బాగు చేసి భీమ్ఘన్పూర్ నింపుకొని, చలి వాగు నింపుకొని, ధర్మసాగర్ నింపుకొని, గడ్డి రామారం నింపుకొని, బొమ్మకూరు నింపుకొని, తపాస్పల్లి దాకా నీళు తెచ్చుకునే వాళ్ళం. ఇప్పుడు మోటార్ ఆన్ చేసిన నీళ్లు అందని పరిస్థితి ఉంది. ఒక వరంగల్ జిల్లాలోని లక్ష ఎకరాలు ఎండిపోతున్నాయి అంటే ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, రేవంత్ రెడ్డి చేతకానితనం, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. ముఖ్యమంత్రి సొంత జిల్లా మహబూబ్ నగర్ లో కూడా పంటలు ఎండిపోతున్నాయి. ఈరోజు నల్గొండ, మహబూబ్ నగర్ లో పంటలు ఎండిపోవడానికి ఆంధ్రప్రదేశ్ అడ్డగోలుగా కృష్ణ నది జలాలను దోచుకోవడమే కారణం. దేవాదుల మంచిగా కట్టినిల్లు పెట్టిన పోయి.కెసిఆర్ సమ్మక్క సాగర్ కట్టారు. మూడు నుండి నాలుగు టీఎంసీల నీళ్లు ఈరోజుకి సమ్మక్క సాగర్ లో ఉన్నాయి.

ప్రభుత్వం బిల్లులు లేకపోవడం వల్ల, మోటార్లు సకాలంలో ఆన్ చేయకపోవడం వల్ల నీళ్లు రావడం లేదు. దేవాదుల ఫేజ్ 3 కూడా పూర్తయింది. ఫేజ్ 3 మోటార్ ఆన్ చేస్తే కూడా ఇంకెక్కువ నీళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. 60 , 70 శాతం పంటలు ఎండిపోయిన పరిస్థితి ఏర్పడింది. ఈ జిల్లా కాంగ్రెస్ మంత్రులు, నాయకులు పట్టించుకోరా రివ్యూ చేయరా? లక్ష ఎకరాల్లో పంట ఎండిపోతుంటే కాంగ్రెస్ నాయ కులకు చీమ కుట్టినట్టయినా లేదా?

వెంటనే దేవాదుల ఫేజ్ 3 మోటార్లను ప్రారంభించి పంట పొలాలకు నీళ్లు అందించాలని డిమాండ్ చేస్తున్నాం. పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. వానకాలం రైతుబంధు ఎగ్గొట్టినవ్, యసంగి రైతుబంధు పడలేదు, రుణమాఫీ కాలేదు, ఎరువుల తిప్పలు పోలేదు, మోటార్లు కాలిపోతున్నాయి. ఇంకా 400 కోట్ల రూపాయల సన్న వడ్ల బోనస్ పెండింగ్ ఉన్నాయి. యాసంగి పంట కోతకొచ్చినా ఇప్పటికీ వానకాలం పంట బోనస్ డబ్బులు ఇంకా రైతులకు పడలేదు.

### ఎంఎల్ఏ కోటాలో ఎమ్మెల్సీ స్థానానికి

## కూటమి అభ్యర్థుల నామినేషన్ దాఖలు

మొదటి పేజీ తరువాయి..

చేయడంతో మొత్తం ఐదు స్థానాలకు ఐదురుగు కూటమి అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు.

తొలుత టీడీపీ కి చెందిన ముగ్గురు అభ్యర్థులు వరుసగా బీద రవిచంద్ర, బి.టి.నాయుడు, కావలి గ్రీష్మ తమ నామినేషన్లను దాఖలు చేయగా తుదుపరి బీజేపీకి చెందిన సోము వీర్రాజు నామినేషన్ దాఖలు చేశారు. తదుపరి ఈ నలుగురు అభ్యర్థులు తమ రెండో సెట్టు నామినేష్ పత్రాలను కూడా దాఖలు చేశారు. రాష్ట్ర శాసన సభ భవనంలో రిటర్నింగ్ అధికారి, రాష్ట్ర శాసన మండలి ఉప కార్యదర్శి ఆర్. వనితా రాణికి వరుసగా తమ నామినేషన్ పత్రాలను అంద జేశారు. రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణి ఆయా నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం భారత సంవిధానపు 173 (ఎ) ప్రకారం ఒక్కొక్కరిచే ప్రతిజ్ఞ చేయించారు.

ఎం.ఎల్.సి. అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన బీద రవిచంద్రతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. నామినేషన్ దాఖలు చేసిన బి.టి.నాయుడు తోపాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరు కాగా, మరో అభ్యర్థి కావలి గ్రీష్మతో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, శాసన సభ్యులు కె.లలిత కుమారి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, శాసన మండలి చీఫ్ విప్ పి. అనురాధ హాజరయ్యారు.

కూటమిలోని బీజేపీకి చెందిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సోము వీర్రాజుతో పాటు రాష్ట్ర ఆరోగ్య, వైద్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. సహాయ రిటర్నింగ్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ శాసన సభ సహాయ కార్యదర్శులు ఆర్.శ్రీనివాసరావు, ఎం. ఈశ్వరరావు నామినేషన్ తదితర పత్రాల పరిశీనలో రిటర్నింగ్ అధికారి సహకరించారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సచివాలయంలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సోము వీర్రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీలో నామినేషన్ వేసిన అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి, మంత్రి సత్యకుమార్, బీజేపీ ఎమ్మెల్యేలు, నేతలతో పాటు వచ్చి సీఎంను కలిశారు.

## కృష్ణా నదిపై కేబుల్ బ్రిడ్జికి లైన్ క్లియర్?

మొదటి పేజీ తరువాయి..

హైవేల మంత్రిత్వ శాఖ ఆధీనంలోని స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ ఆమోద ముద్ర వేసింది. శుక్రవారం ఢిల్లీలో ఈ కమిటీ బేటి అయింది మరో రెండు మూడు నెలల్లో జాతీయ రహదారుల విభాగం కేబుల్ వంతెనకు టెండర్లకు పిలువనుంది. మూడేళ్లు క్రితమే ఈ కేబుల్ బ్రిడ్జిని చేపట్టాల్సి ఉండగా కార్యరూపం దాల్చలేదు. దీంతో ఈ ప్రాజెక్టు రద్దు యింది. ఇటీవల దాన్ని నేషనల్ హైవేస్ ఒరిజినల్ NHO, జాబితాలోకి మార్చ డంతో ప్రాజెక్టు మళ్లీ తెరపైకి వచ్చింది. 800 మీటర్లు నిడివి కలిగి ఉండే ఈ బ్రిడ్జి నిర్మాణంకు రూ.1,062 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు.రెండు వరుసల కేబుల్ సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం ద్వారా కృష్ణా నది ఇవతల తెలంగాణలోని మల్లేశ్వరం నుంచి అవతల ఏపీలోని సంగమేశ్వరం పుణ్యక్షేత్రాలను కలుపుతూ తెలంగాణ - ఏపీ మధ్య మరోమార్గం ఏర్పడనుంది. ఈ బ్రిడ్జి నిర్మాణం పనులను త్వరలోనే ప్రారంభించేందు కు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మార్గం ద్వారా తెలం గాణ నుంచి తిరుపతి మధ్య దూరం తగ్గనుంది. తెలంగాణ నుండి ప్రస్తుతం నంద్యాల, తిరుపతికి వెళ్లాలంటే కర్నూలు మీదుగా చుట్టూ తిరిగి వెళ్లక తప్పని పరిస్థితి. అదే కొల్లాపూర్ మీదుగా కృష్ణా నదిని దాటేలా కేబుల్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే.. తెలంగాణ నుంచి తిరు పతికి దాదాపు 90 కిలో మీటర్లు దూరం తగ్గుతుంది.

కృష్ణా నదిపై సోమశిల వద్ద ప్రతిపాదిత రెండు వరుసల కేబుల్ సస్పెన్షన్ బ్రిడ్జి దేశంలోనే ఇప్పటి వరకు లేని తరహాలో కొత్త డిజైన్ తో రూపుదిద్దుకోనుంది. దేశంలో రెండు వరుసల వంతెనలు అరుదు...

అందులోనూ కేబుల్ కమ్ సస్పెన్షన్ బ్రిడ్జితో పర్యాట కులు అక్కడ ప్రకృతి అందాలను వీక్షించేందుకు గాజుతో కూడిన నడకదారి డిజైన్ తో అనుసంధానిం చడం ఇప్పటి వరకు ఎక్క డా లేదు. తొలిసారి సోమశిల వద్ద రూపు దిద్దుకోనుంది.

## 'సోమా'యనమః

మొదటి పేజీ తరువాయి..

శిష్యుడైన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ చివరి నిమిషంలో రంగంలోకి దిగడంతో, మొత్తం సీన్ మారేందుకు కారణమయిందట. వారిద్దరూ పార్టీ జాతీయ సంఘటనా మహా మంత్రి బీఎల్ సంతోష్‌జీపై ఒత్తిడి తీసుకువచ్చిన కారణంగా, తమకు ఒక సీటివ్వాలని ఆదివారం ఢిల్లీ నుంచి టీడీపీ నాయకత్వానికి సందేశం వెళ్లిందని చెబుతున్నారు.

అంతకుముందు మాధవ్, పాకా సత్యనారాయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, తపనా చౌదరి పేర్లు చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ హటాత్ పరిణా మాలతో టీడీపీ నాయకత్వం, తన పార్టీ నుంచి ముగ్గురు అభ్యర్థులను మాత్రమే ప్రకటించాల్సి వచ్చింది. లేకపోతే మరో నాయకుడికి అవకాశం వచ్చి ఉండేది.

**కాపులకు చేరువుతున్న కమలం**

సోముకు ఎమ్మెల్సీ ఇవ్వడం ద్వారా బీజేపీ కాపులకు చేరువవుతున్నట్లు కనిపిస్తోంది. వీర్రాజుకు ఎమ్మెల్సీ ఇచ్చేందుకు, బలమైన కారణాలు చాలా ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ఒక్క కాపు నేతకు టికెట్ ఇవ్వలేదు. ఇప్పుడున్న ఎమ్మెల్యేలలో నలుగురు, ఒక ఎంపి కమ్మ సామాజికవర్గానికి చెందిన వారే. నామినేటెడ్ చైర్మన్ పదవి తీసుకున్న లంకా దినకర్ కూడా, కమ్మ సామాజికవర్గానికి చెందిన నాయకుడే. అందువల్ల సామాజికవర్గ సమీకరణ కోసం, కాపు వర్గానికి చెందిన సోమును మళ్లీ ఎమ్మెల్సీ తెరపైకి తీసుకువచ్చినట్లు కనిపిస్తోంది. దీనితో కాపులకు దగ్గరవ్వాలన్న పార్టీ వ్యూహం నెరవేరినట్టయింది.

నిజానికి అంతకుముందు..మాజీ ఎమ్మెల్సీ మాధవ్ పేరు చర్చకు వచ్చినప్పుడు, ఉత్తరాంధ్రలో ఇప్పటికే ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలున్నం దున ఆప్రాంతం నుంచి ఇవ్వకూడదన్న వాదన వినిపించింది. గతంలో సోము ఎమ్మెల్సీగా పనిచేసినందున, మళ్లీ ఆయనకు ఇవ్వకూడదని, రాయలసీమ నుంచి ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం ఉన్నందున.. రాజధాని గుంటూరు జిల్లాకు ప్రాతనిధ్యం ఇవ్వాలన్న వాదన వినిపించారు. అసలు ఇప్పటివరకూ అవకాశం రాని నేతకు అవకాశం ఇవ్వాలన్న చర్చ జరిగింది. గుంటూరు రాజధాని ప్రాంతమైనందున, అక్కడి నుంచి ప్రాతినిధ్యం లేకపోతే ఎలా? అన్ని రాష్ట్రాల రాజధాని నగరాల్లో బీజేపీ బలంగా ఉంటే, ఏపీలో మాత్రం ఆ పరిస్థితి లేదన్న చర్చ చాలాకాలం నుంచి జరుగుతున్న విషయం తెలిసిందే.

అంతా ఆమె వల్లనే...

కాగా ఎమ్మెల్సీగా సోము వీర్రాజు ఎంపిక.. బీజేపీ అంతర్గత రాజకీయాలపై అవగాహన ఉన్న ఆ పార్టీ వాదులను పెద్దగా విస్మయానికి గురిచేయకపోయినప్పటికీ, వీర్రాజును వ్యతిరేకించే పార్టీలోని టీడీపీ అనుకూలవాదులను మాత్రం షాక్‌కు గురిచేసింది. అసలు చడీచప్పుడు లేకుండా రేసులోకి వచ్చి, సీటు సాధించడమే వారి విస్మయానికి అసలు కారణం. దీనికి కారణం రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి క్రియాశీలకంగా వ్యవహరించకపోవడమేనన్న వ్యాఖ్యలు ఆ పార్టీ సీనియర్ల నుంచి వినిపిస్తున్నాయి.

నిజానికి ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తున్నందున, పార్టీ కోటా నుంచి ఒక సీటు అడగాలా? వద్దా? దాని బదులు నామినేటెడ్ పదవి కోరాలా? వద్దా? అన్న అంశంపై రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, కోర్ కమిటీని సమావేశపరిచి వారి అభిప్రాయాలు కోరిన దాఖలాలు లేవని సీనియర్లు చెబుతున్నారు. "సోము ఢిల్లీ స్థాయిలో ఎమ్మెల్సీ సీటు కోసం ప్రయత్నిస్తుందున, ఆయనకు రాకూడదన్న ధోరణితో మేడమ్ అసలు కోటాపై ఎలాంటి అభిప్రాయం చెప్పలేదు. పోనీ ఢిల్లీ నుంచి సోము తర్వాత కాపులలో ప్రత్నామ్నాయం ఎవరని సూచించిన సందర్భంలో.. పార్టీ కోసం రెండేళ్ల పదవీకాలం త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్సీ, బాపట్ల నేత సతీష్ పేరు సూచించినా ఈ పరిస్థితి వచ్చేది కాదు. అసలు నాయకులతో ఆమె ఎప్పుడు మాట్లాడారని?! కోర్ కమిటీని ఉత్సవ విగ్రహంగా మార్చి ఏం సాధించారు? నాయకుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోని పార్టీ అధ్యక్షులను ఇప్పుడే చూస్తున్నాం" అని ఓ సీనియర్ నేత విశ్లేషించారు. ఆరకంగా సోముకు ఎమ్మెల్సీ వచ్చేందుకు, పురందేశ్వరి వైఫల్యమే కారణమన్న వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లో ప్రముఖంగా వినిపిస్తున్నాయి.

**సంఘటనా మంత్రి ఏం చేస్తున్నట్లు?**

రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కోర్ కమిటీ ఏర్పాటుచేసి, అభ్యర్థి ఎంపికపై చర్చించి ఉంటే పరిస్థితి మరోరకంగా ఉండేదంటున్నారు. అటు రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్‌జీ వైఫల్యం కూడా ఇందులో స్పష్టంగా కనిపిస్తోందని నేతలు స్పష్టం చేస్తున్నారు. కోర్ కమిటీ సమావేశం నిర్వహించి, అందులో సభ్యుల అభిప్రాయాలు తెలుసుకుని వాటిని ఢిల్లీ పార్టీకి పంపించాల్సిన మధుకర్‌జీ , అంటీముట్టనట్లు వ్యవహరించారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "అసలు ఇన్నేళ్లు ఆయనను కొనసాగించ డమే సంఘ్ చేస్తున్న తప్పు. మధుకర్‌జీ హయాంలో ఇక్కడ ఏం విజయాలు సాధించిందో ఎవరికీ అర్థం కాదు. ఆయన వల్ల రాష్ట్రంలో పార్టీ ఏమాత్రం విస్తరించలేదు. కన్నా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సోమును ఆయనే ప్రోత్సహించారన్నది బహిరంగరహస్యం. ఇప్పుడూ ఒక చేయి వేసి వేసే ఉంటారు. రాష్ట్ర అధ్యక్షులను సమర్థవంతంగా నడిపించి, మార్గ దర్శిగా ఉండాల్సిన సంఘటనామంత్రి హయాంలో, పార్టీ విఫలమవు తుంటే ఇంకా సంఘ్ ఆయనను కొనసాగించడమే ఆశ్చర్యం. దీన్నిబట్టి సంఘ్‌కు ఇక్కడి నుంచి సరైన సమాచారం పోవడం లేదనుకోవాలి. లేదా సంఘ్‌కు ఏపీ రాజకీయాలపై అవగాహన లేదనుకోవాలని" అని ఓ సీనియర్ నాయకుడు విశ్లేషించారు.

**కూటమిలో కులం లెక్కలు కుదరలేదా?**

తాజా ఎమ్మెల్సీల ఎంపికలో టీడీపీ నాయకత్వం కాపులకు సీటివ్వలేదు. ఇద్దరు బీసీ, ఒక దళితవర్గానికే చోటిచ్చింది. ఎలాగూ కాపు వర్గానికి చెందిన నాగబాబుకు.. జనసేన కోటాలో సీటు ఇచ్చినందున, మళ్లీ ఇక కాపులకు ఇవ్వడం ఎందుకున్న రాజకీయ కోణమే దానికి కారణమంటున్నారు. అయితే బీజేపీ నాయకత్వం మాత్రం కాపు వర్గానికి చెందిన సోముకు సీటివ్వడంతో.. ఈ సామాజికవర్గ సమతుల్యం దెబ్బ తిన్నట్లయిందని, దీనితో కాపుల్లో టీడీపీ అప్రతిష్ఠపాలు కావలసిన పరిస్థితి ఏర్పడిందన్న వ్యాఖ్యలు, అటు టీడీపీ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికే పవన్ కల్యాణ్ జత కూడిన తర్వాత, తమ పార్టీ నాయకత్వం కాపులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదన్న అసంతృప్తి టీడీపీ కాపులలో స్పష్టంగా కనిపిస్తోంది.

టీడీపీ బీసీ,ఎస్సీలు, జనసేన కాపు వర్గానికి సీట్లు ఇచ్చినందున, బీజేపీ మరో వర్గానికి సీటిస్తే సామాజిక సమీకరణ సరిపోయేదన్న విశ్లేషణ కూటమి నుంచి వినిపించింది. కానీ అందుకు భిన్నంగా బీజేపీ కూడా కాపులకే సీటివ్వడం ద్వారా.. జనసేన-బీజేపీలు మాత్రమే కాపులకు న్యాయం చేసి, టీడీపీ ఒక్కటే అన్యాయం చేసిందన్న అసంతృప్తి ఏర్పడేం దుకు కారణమయిందని.. అటు టీడీపీ కాపు నేతలు కూడా వ్యాఖ్యా నిస్తున్నారు. ఇది తమకు కాపు వర్గాల్లో తమకు ప్రతికూల అంశమేనని అంగీకరిస్తున్నారు.

**రాజుకు పెట్టిన షరతులు సోముకు ఎందుకు పెట్టలేదు?**

తాజా పరిణామాలు టీడీపీ శ్రేణులను విస్మయపరిచాయి. సోము వీర్రాజుపై వైసీపీ అనుకూల ముద్ర బాహాటంగా ఉన్నప్పటికీ, ఆయనను ఎలా ఎంపిక చేశారు? ఆయన పేరును ఎంపిక చేసిన తర్వాత.. ఆ విషయాన్ని నాయకత్వానికి సమాచారం ఇచ్చిన సమయంలో, సోము పేరు ప్రతిపాదనను పార్టీ నాయకత్వం ఎందుకు వ్యతిరేకించలేదు? ఈ విషయంలో పార్టీ నాయకత్వం మౌనంగా బీజేపీ ప్రతిపాదనను ఎందుకు అంగీకరించింది? గతంలో ఆయన టీడీపీకి వ్యతిరేకంగా చేసిన ప్రకటనలు బీజేపీ నాయకత్వానికి ఎందుకు గుర్తు చేయలేదు?

పార్టీ కార్యకర్తల మనోభావాలకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోలేమని ఎందుకు స్పష్టం చేయలేకపోయిందని టీడీపీ శ్రేణులు ప్రశ్నిస్తున్నారు. ఆ మేరకు జగన్ హయాంలో బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న సోము వీర్రాజు చంద్రబాబుపై చేసిన విమర్శల వీడియోలు మళ్లీ సోషల్‌మీడియాలో ప్రత్యక్షమవుతున్నాయి. మరి ఇప్పుడు సీటు ఇచ్చినందున, గతంలో సోము చేసిన విమర్శలకు క్షమాపణ కోరతారా? అని ప్రశ్నిస్తున్నారు.

కాగా దీనిపై టీడీపీ-బీజేపీ సోషల్‌మీడియా గ్రూపులలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. గత ఎన్నికల ముందు నర్సాపురం సీటు రఘురామ కృష్ణంరాజుకు తప్ప ఎవరికయినా అడగండి అన్న బీజేపీ తరహాలోనే.. సోము వీర్రాజుకు మినహా ఎవరికయినా సీటు ఇవ్వండి అన్న షరతు టీడీపీ నాయకత్వం విధిస్తే, ఆయనకు సీటు వచ్చేది కాదని టీడీపీ కార్యకర్తలు పోస్టింగులు పెడుతున్నారు. అయితే..పొత్తులో బీజేపీకి ఒక సీటు కేటాయించిన తర్వాత, ఎవరికి సీటు ఇవ్వాలన్నది మా పార్టీ ఇష్టం తప్ప, అందులో టీడీపీ ప్రమేయం ఏమిటని అటు బీజేపీ కార్యకర్తలు ఘాటుగా బదులిస్తున్న విచిత్ర పరిస్థితి కనిపిస్తోంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 11, మార్చి 2025





## బిడ్డను కోల్పోయిన
# తల్లితండ్రులపై కేసులా.. సిగ్గుందా రేవంత్?

- ఓదార్చాల్సింది పోయి కేసులు పెడతారా?
- రేవంత్‌కు మానవత్వం లేదా?
- వరుస మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కారు చేసిన హత్యలే
- గురుకులాల్లో 83 మంది విద్యార్థులు బలికావడం దేశ చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయం
- ఎక్స్ వేదికగా రేవంత్ సర్కారుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

హైదరాబాద్,

గురుకులాల్లో మోగుతున్న విద్యార్థుల మరణమృదంగాన్ని ఆపడం చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చివరికి కనీస మానవత్వం కూడా లేదని తేలిపోయింది. అసమర్థ కాంగ్రెస్ సర్కారు వల్ల ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో లాలిత్య అనే మరో తొమ్మిదో తరగతి విద్యార్థిని అనుమానాస్పదంగా మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతికరం. కళ్లముందు విగతజీవిగా పడి ఉన్న బిడ్డ మృతదేహం చూసి గుండెలు పగిలిన తల్లిదండ్రులను ఓదార్చాల్సింది పోయి, పుట్టెడు దుఖంలో ఉన్న తండ్రిని పోలీసులు అదుపులోకి తీసుకోవడం అత్యంత దుర్మార్గం. రోజురోజుకూ ప్రజల దృష్టిలో దిగజారిపోవడమే కాకుండా, కనికరం కూడా లేకుండా పోయిన కాంగ్రెస్ సర్కారు తీరును చూసి విద్యార్థుల తల్లిదండ్రులే కాదు, రాష్ట్ర ప్రజలు కూడా అసహ్యించుకుంటున్నారు.

ఈ దాష్టీకానికి విద్యాశాఖ మంత్రిగా విఫలమై, హోంమంత్రిగా కూడా అట్టర్ ఫ్లాప్ అయిన ముఖ్యమంత్రిదే పూర్తి బాధ్యత. కేవలం 14 నెలల వ్యవధిలోనే ఒక రాష్ట్రంలోని గురుకులాల్లో 83 మంది విద్యార్థులు బలికావడం భారత దేశ చరిత్రలోనే ఓ చీకటి అధ్యాయం. ముఖ్యమంత్రి పూర్తి అసమర్థత వల్ల జరుగుతున్న ఈ వరుస మరణాలు ముమ్మాటికీ కాంగ్రెస్ సర్కారు చేసిన హత్యలే. అందుకే రాష్ట్ర ప్రభుత్వంపై హత్యానేరం కింద కేసులు నమోదుచేయాలి.

బాలిక మరణంపై తల్లిదండ్రులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నందున ఈ దారుణంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు కనీసం మంచి భోజనం పెట్టడం కూడా చేతకాని ప్రభుత్వం చివరికి వారి ప్రాణాలను కూడా బలితీసుకోవడం సంక్షోభంలో కూరుకుపోయిన విద్యావ్యవస్థకు అద్దం పడుతోంది. ప్రభుత్వ నిర్లక్ష్యానికి అర్ధాంతరంగా రాలిపోతున్న ఈ విద్యాకుసుమాల పాపం ముఖ్యమంత్రికి తగలక మానదు. దయ లేని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

## మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్‌తో
# అబ్దుల్ అజీజ్ సమీక్ష

- వక్ఫ్ బోర్డ్‌ను వివిధ రంగాల్లో అభివృద్ధి పరచాలి.
- మైనార్టీల ఆర్థిక స్థితిని మెరుగుపరచాలి.
- ప్రణాళికను త్వరితగతిన రూపొందించండి.
- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

విజయవాడ: బందర్ రోడ్డు లోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మైనారిటీ వెల్ఫేర్ కమిషనర్ శ్రీధర్‌తో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు వక్ఫ్ బోర్డ్ కు ఏ విధంగా ఉపయోగపడుతాయి అనే విషయం పై అధ్యయనం చేశారు. వక్ఫ్ ఆస్తులను ఎన్ని రకాలుగా అభివృద్ధి పరచగలం అనే అంశం పై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిధులను, వక్ఫ్ ఆస్తులను ఉపయోగించి క్రీడ, వ్యాపార, పారిశ్రామిక, వ్యవసాయ, స్కిల్ డెవలప్మెంట్ రంగాల్లో వక్ఫ్ బోర్డ్



ను అభివృద్ధి పథంలో నడిపించాలని అన్నారు. ఆదాయాన్ని పెంచి, వచ్చిన ఆదాయాన్ని మైనారిటీ ల అభ్యున్నతికి ఉపయోగించాలని, తద్వారా మైనార్టీ ల యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరచాలని అబ్దుల్ అజీజ్ అధికారులకు సూచించారు. దీనికి సంబంధించిన ప్రణాళికను త్వరితగతిన రూపొందించాలని పేర్కొన్నారు. వారితో వక్ఫ్ బోర్డ్ సీఈఓ మొహమ్మద్ అలీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు
## గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను
# వెంటనే పరిశీలించాలి

- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్: జనవరి మూడవ వారంలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రిగారు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపి గౌతమ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జనవరి 26వ తేదీన మోడల్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేసిన 562 గ్రామాల్లో ఎదురైన పరిస్థితులు, మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని ఇప్పటివరకు ఎదురైన సమస్యలను అంచనావేసి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. అర్హతగల లబ్దిదారులను గుర్తించడంలో పకడ్బందీగా వ్యవహరించాలి.

వీలైనంత మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాకూడా అనర్హులని తేలితే వాటిని రద్దుచేస్తామని ప్రకటించారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసిన సమయంలోనే వారి అర్హతలను నిర్ధారించగలగాలి, దీనివలన సమయంతోపాటు అర్హులకు న్యాయం జరుగుతుంది. అర్హతలేని వారు లబ్దిదారుల జాబితాలో చేరకుండా ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి. అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన వారు ఇండ్లు పొందలేదని ఫిర్యాదులు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలి. ఇండ్ల మంజూరులో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిరుపేదలు ఎదురు చూస్తున్నారు. వారి ఆశలకు అనుగుణంగా అధికారులు పనిచేసి అత్యంత నిరుపేదలను ఎంపిక చేసి పారదర్శకంగా జాబితాను తయారు చేయాలి. ఏదశలోనూ అనర్హులకు మంజూరు చేశామన్న మాటే రాకూడదు.

# దేశవ్యాప్తంగా శ్రీచైతన్యపై ఐటి దాడులు

- హైదరాబాద్, వియవాడ, ముంబై, పుణె, బెంగళూరులో ఏకకాలంలో ఐటి దాడులు
- 20 బృందాలతో శ్రీ చైత న్య విద్యాసంస్థలపై సోదాలు
- ఫీజులు క్యాష్ రూపంలో వసూలు చేస్తున్నారని ఆరోపణలు
- వాటికి పన్నులు ఎగ్గొడుతున్నందుకే ఐటీ దాడులు




హైదరాబాద్: అధిక ఆదాయం, విద్యార్థుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేసే అగ్రశ్రేణి విద్యాసంస్థల్లో ఒకటైన శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ఆదాయపన్ను శాఖ అధికారులు దేశవ్యాప్తంగా ఏకకాలంలో దాడులు చేయడం షాక్ ఇచ్చింది. విద్యార్థుల వద్ద ఫీజులను ఆన్‌లైన్‌లో కూడా కాకుండా.. క్యాష్ వసూలు చేస్తూ, వాటికి ఐటీ చెల్లించకుండాఎగ్గొడుతున్నారన్నది శ్రీచైతన్యపై ఐటీ అధికారులకు వచ్చిన ఫిర్యాదు. దానితో రంగంలోకి దిగిన 20 మంది ఐటి అధికారుల బృందం శ్రీచైతన్య కాలేజీ కార్యాలయాలను జల్లెడ పట్టింది. ఈ సోదాలు మంగళవారం కూడా కొనసాగే అవకాశాలున్నట్లు ఐటీ వర్గాలు చెబుతున్నాయి. శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విస్తృత తనిఖీలు దేశవ్యాప్తంగా నిర్వహించడం సంచలనం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, ముంబై, పూణే, బెంగళూరు నగరాల్లోని శ్రీ చైతన్య కళాశాలల శాఖల్లో ఏకకాలంలో ఈ సోదాలు నిర్వహించారు.

విద్యార్థుల నుంచి నిర్దేశించిన ఫీజులను ఆన్‌లైన్‌లో వసూలు చేయడానికి ఒక సాఫ్ట్‌వేర్‌ను, పన్ను ఎగవేతకు మరో సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నట్లు ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. శ్రీ చైతన్య కళాశాలల్లో విద్యార్థుల నుంచి నగదు రూపంలోనే ఫీజులు వసూలు చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

నగదు రూపంలో వసూలు చేసిన ఫీజులను ఐటీ రిటర్న్‌లో చూపకుండా పన్ను ఎగవేస్తున్నారని అనుమానిస్తున్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం విద్యార్థుల నుంచి ఫీజులు, పరీక్ష ఫీజులు, అడ్మిషన్ ఫీజుల రూపంలో వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నాయి. ఈ లావాదేవీలు ఎక్కువగా నగదు రూపంలోనే జరుగుతున్నాయని, దీని ద్వారా పన్ను ఎగవేసే అవకాశం ఉందని ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ విద్యాసంస్థల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో, ఐటీ అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. విద్యార్థుల నుంచి నగదు రూపంలో ఫీజులు వసూలు చేసి పన్ను ఎగవేతకు పాల్పడినట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థలపై అభియోగాలు.

మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో ఉన్న శ్రీ చైతన్య కళాశాల ప్రధాన కార్యాలయంలో కార్పొరేట్ వ్యవహారాలు, విద్యార్థులకు సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నాయి. సుమారు 20 మంది ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు.



## రైతు భరోసాపై
# కాంగ్రెస్ పిల్లిమొగ్గలు

- ఇది ప్రజాపాలన కాదు .. రైతులను వేధించే పాలన
- వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్: మూడెకరాలు ఉన్న రైతులకూ ఇప్పటి వరకు నాలుగు విడతల్లో 44,82,265 మంది రైతుల ఖాతాలకు, 58.13 లక్షల ఎకరాల గాను రూ.3487.82 కోట్లు మాత్రమే విడుదల చేశారు. మూడెకరాల లోపు రైతులకు ఎంతోమందికి రైతుభరోసా నిధులు విడుదల కాలేదు. మార్చి 31 వరకు అందరు రైతులకు రైతుభరోసా అందిస్తామని జనవరి 26న ప్రకటించారు.

రైతు భరోసా కోసం భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు తెచ్చారు. కేవలం రూ.3487.82 కోట్లు మాత్రమే రైతు. ఖాతాల్లో జమచేసి సాగదీస్తున్నారు. మూడెకరాల వరకు మాత్రమే రైతుభరోసా కుదించే ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐదెకరాల వరకు రైతుభరోసా ఇస్తామని లీకులు ఇస్తుంది. రాష్ట్రంలో 1.48 కోట్ల ఎకరాల భూమికి రైతుభరోసా అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పటి వరకు 58.13 లక్షల ఎకరాల వరకు మాత్రమే ఇప్పటి వరకు రైతుభరోసా అందించింది.

ప్రభుత్వ ప్రకటనలకు, పథకం అమలుకు ఏమాత్రం పొంతన కుదరడం లేదు. పదేళ్లు ప్రగతిబాట పట్టిన తెలంగాణ వ్యవసాయం ఏడాది కాంగ్రెస్ పాలనలో తిరోగమనం వైపు పయనిస్తున్నది. అన్నం పెట్టే అన్నదాతలు కాంగ్రెస్ పాలనలో మళ్లీ అధోగతి పాలవుతున్నారు. ఇది ప్రజాపాలన కాదు .. రైతులను వేధించే పాలన.

ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని రూ.12 వేలకు కుదించారు. రైతు భరోసా అమలు చేయడం చేతకాక రాష్ట్రంలో 1.20 లక్షల సర్వే నంబర్లు బ్లాక్ లిస్టులో పెట్టారు. ఆ సాయం కూడా రైతులకు అందించకుండా వేధించడం దారుణం.

# ఉపమాక వెంకన్నకు హోంమంత్రి అనిత పట్టువస్త్రాలు

- ఘనంగా వేంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవాలు ప్రారంభం

నక్కపల్లి: ఉపమాకలో వేంచేసిన వేంకటేశ్వర స్వామికి ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీవారి వార్షిక కల్యాణోత్సవం సందర్భంగా ఆమె స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో మంత్రికి నాయకులు, దేవస్థాన అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అంతరాలయంలో మంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మంత్రికి ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థప్రసాదాల్ని పండితులు అందజేశారు. అనంతరం భరత నాట్య కళాకారుల్ని మంత్రి అనిత ఘనంగా సత్కరించారు. హోం మంత్రి ఆర్థిక సహాయంతో



ఉపమాక ఆలయం వద్ద మజ్జిగ, క్యాలెండర్లు పంపిణీ చేశారు.

హోం మంత్రి అనిత మాట్లాడుతూ ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని.. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామి వారిని దర్శించికుంటున్నారని, గత ప్రభుత్వంలో భక్తులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని, కూటమి ప్రభుత్వ హయాంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేపట్టామన్నారు.

వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రార్థించానన్నారు.

తిరుమల తిరుపతి స్వామి వారి ప్రసాదం కూడా ఉపమాకలో అందుబాటులో ఉందని తెలిపారు. భక్తులకు మజ్జిగ, భోజనం సౌకర్యం ఏర్పాటు చేశామని, ఎన్డీఏ కూటమికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# బీసీల పక్షపాతి టీడీపీ!

- గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి

మంగళగిరి, మహానాడు:

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకుని కూటమి సర్కారు ముందుకు సాగుతోందని గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి అన్నారు. మంగళగిరి కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీగా మరోసారి నిరూపించుకుంది. మొత్తం అయిదు ఎమ్మెల్సీ స్థానాల్లో టీడీపీకి మూడు, జనసేన, బీజేపీలు చేరొకటి పంచుకున్నారు. టీడీపీ మూడు స్థానాల్లో రెండు స్థానాలకు బీసీలకు, మరొకటి దళితులకు కేటాయించారు. బీసీలకు సంబంధించి రాయలసీమకు చెందిన బీటీ నాయుడు, కోస్తాంధ్రాకు సంబంధించి నెల్లూరుకు సంబంధించిన బీదా రవిచంద్ర, ఉత్తరాంధ్రకు సంబంధించిన దళిత మహిళ అయినటువంటి గీష్మాలకు కేటాయించారు.

ఈ మూడు పేర్లు కూడా ప్రకటించటం మరొకసారి తెలుగుదేశం పార్టీ బీసీల జెండా అని కూడా నిరూపించారు. మాటల్లో చెప్పటం వేరు.. చేతల్లో చూపటం వేరు.. నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ అధికారంలోకి రాకముందు ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తరువాత పదవులన్నీ తన సొంత సామాజికవర్గానికే కేటాయించుకున్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత.. రాకముందు కూడా బడుగు బలహీన వర్గాలు ముఖ్యంగా బీసీ వర్గాలు కుల వృత్తులు చేసుకుని బతుకు సాగించేవారు. బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, వ్యాపారపరంగా వెనకబడి ఉన్నటువంటి పరిస్థితుల్లో ఆనాడు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి వారికి అండగా నిలిచారు. ఈ రోజు దేశంలోనే ఏపీలో స్థానిక సంస్థల 20 శాతం వాటా ఇచ్చి బీసీలకు మొట్టమొదటిసారిగా రాజ్యాధికారం ఇచ్చిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్.

సీఎం చంద్రబాబు ఆ వారసత్వాన్ని కొనసాగించి 20 శాతాన్ని 34 శాతానికి పెంచారు. కూటమి ప్రభుత్వం అధి



కారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర క్యాబినెట్‌లో బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎనిమిది మంది మంత్రి పదవులు ఇచ్చింది. అంతే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ, విభజిత ఆంధ్రప్రదేశ్‌లోగానీ మొట్టమొదటిసారిగా ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన కె.విజయానంద్‌ని చీఫ్ సెక్రెటరీగా నియమించారు. అలాగే నామినేటెడ్‌లో మొట్టమొదటి పదవిని పొల్యూషన్ బోర్డు కంట్రోల్ చైర్మన్‌గా కృష్ణయ్య యాదవ్ ని నియమించారు.

జగన్ రెడ్డి హయాంలో చీఫ్ సెక్రెటరీగా జవహర్ రెడ్డిని, డీజీపీగా కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డిని నియమించుకున్నారు. ఈ విధంగా జగన్ రెడ్డి తన సొంత సామాజికవర్గానికి చెందిన వారికే అత్యున్నత పదవులు కట్టబెట్టారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇటీవల రిటైర్ అయిన ద్వారక తిరుమల రావు బీసీ సామాజికవర్గానికి చెందిన వారేనని గర్వంగా చెప్పుకుంటున్నాం. అధికారం కోల్పోయాక కూటమి ప్రభుత్వంపై బురద జల్లే క్రమంలో ఎన్ని జిమిక్కులు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరు. మొత్తం వ్యవస్థలన్నీ ధ్వంసం చేసిన మీకు ప్రతిపక్షానికి కూడా పనికి రావని ప్రజలు ఇంటికి పంపించారు. ఇలాంటి పరిస్థితిలో ఇంకా నాటకాలు ఆడుతామంటే కుదరదని హెచ్చరించారు.



# ఎమ్మెల్యేలకు ఆట, పాట!

- స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో మంత్రి మండిపల్లి సమావేశం
- సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మంత్రులు, ఎమ్మెల్యేలు
- 18 నుంచి 20 వరకు ఎమ్మెల్యేలకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలపై చర్చ

అమరావతి, మహానాడు:

బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసన సభ్యులకు మార్చి 18, 19, 20 తేదీల్లో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ పాత సంప్రదాయాన్ని పునరుద్ధరించడం పట్ల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లు పట్ల క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, మంత్రులు ఎమ్మెల్యేలతో స్పీకర్ అయ్యన పాత్రుడు అసెంబ్లీ లో సమావేశం ఏర్పాటు చేసి, పలు సూచనలు చేశారు. రాజకీయ నాయకులకూ రిలీఫ్ ఉండే విధంగా పురుష ఎమ్మెల్యేలకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి వాటిలో పోటీలు, మహిళా ఎమ్మెల్యేలకు బ్యాడ్మింటన్, త్రో బాల్, టెన్నీ కాయిట్, టగ్ ఆఫ్ వార్, వంద మీటర్ల పరుగు పందెం వంటివి. పాటలు, నాటకాలు, స్కిట్లు, నృత్యం, సోలో అభినయం తదితర సాంస్కృతిక కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని అని కోరారు. 20న రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాల్లో పాల్గొనే విధంగా ఆహ్వానించనున్నారు.

# చంద్రబాబు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను

- పార్టీ కోసం కష్టపడిన వారిని చంద్రన్న ఎప్పుడూ వదులుకోరు
- మాజీ మంత్రి కేఎస్ జవహర్



విజయవాడ, మహానాడు:

తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ. మాదిగలకు అండగా ఉండేందుకు ఎస్సీ వర్గీకరణ అమలు చేసింది చంద్రబాబే. త్వరలో ఎస్సీ వర్గీకరణ జరగనుంది... మాదిగల గౌరవాన్ని, నాయకత్వాన్ని తెలుగుదేశం ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి కెఎస్ జవహర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కూడా ఆర్థికంగా, రాజకీయంగా పైకి ఎదగాలని ఎప్పుడూ ఆకాక్షించే వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఆయన ఏమి చేసినా ఆలోచించే నిర్ణయాలు తీసుకుంటారు. ఈ క్రమంలో అందర్ని సంతృప్తి పరచలేరు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల భర్తీ సామాజిక న్యాయానికి అద్దంపడుతుంది. చంద్రబాబు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను. ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రకటించబడిన వారికి నా అభినందనలు. పార్టీ కోసం కష్టపడిన వారిని చంద్రన్న ఎప్పుడూ వదులుకోరు. పార్టీ కార్యకర్తకు మించి పెద్ద పదవి ఏమి ఉండదు. పార్టీ బలోపేతానికి, మాదిగల అభ్యున్నతికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 11, మార్చి 2025 ||







## బీద రవిచంద్రకు మంత్రి లోకేష్ అభినందనలు

**అమరావతి, మహానాడు:** శాసన సభ్యుల కోటానుంచి టీడీపీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన టీడీపీ సీనియర్ నేత బీద రవిచంద్ర సోమవారం మర్యాద పూర్వకంగా మంత్రి లోకేష్ ను కలిశారు. ప్రజా సమస్యలను శాసన మండలి దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఈ సందర్భంగా రవిచంద్రకు లోకేష్ అభినందనలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు కూడా ఉన్నారు.

## బీసీల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీగా మరోసారి రుజువైయింది
- బడుగు బలహీన వర్గాలకు చెందిన బీద రవిచంద్ర, బీటి నాయుడు, కావలి గ్రీష్మ ఎమ్మెల్సీలుగా ఎంపిక చేయడం ఇది నిదర్శనం
- ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు నందికనము బ్రహ్మయ్య



**ఒంగోలు:** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటి నామినేటెడ్ పదవి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) బీసీ వర్గానికి చెందిన వ్యక్తికి (పి.కృష్ణయ్య) కేటాయించింది. బీసీ అభ్యున్నతికి ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని అదే బాటలో సీఎం చంద్రబాబు గారు కూడా బీసీలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. "నా బీసీలు" అంటూ అధికారంలోకి వచ్చి బీసీలను జగన్ రెడ్డి ఊచకోత కోస్తే... బడుగు, బలహీనవర్గాలు కూడా ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం అవ్వాలని చంద్రబాబు గారు కృషి చేస్తున్నారు.

### బీసీలకు కేటాయించిన కీలక పదవులు

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా 2 బీసీలు, ఒక్కరు దళిత మహిళకు కేటాయించి.. బడుగు, బలహీనవర్గాల బంధువుగా చంద్రన్న నిలిచారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బీసీ అధికారి కె.విజయానంద్‌కు అవకాశం కల్పించారు. ఉమ్మడి ఏపీలో గాని, నవ్యాంధ్రలో గాని ఇప్పటి వరకు బీసీలకు సీఎస్ పోస్టు దక్కలేదు. తొలిసారిగా బీసీ అధికారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన ఘనత సీఎం చంద్రబాబుదే.

అత్యంత ప్రాధాన్యత కలిగిన టీటీడీ ఈఓగా బీసీ వర్గానికి చెందిన శ్యామల రావును నియమించారు.

గత డీజీపీ ద్వారకా తిరుమలరావు బీసీనే, టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా బీసీ నేత పల్లా శ్రీనివాస్.

అసెంబ్లీ స్పీకర్‌గా సీనియర్ నేత, బీసీ వర్గానికి చెందిన వారు చింతకాయల అయ్యన్న పాత్రుడుకు అవకాశం.

ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా మరో బీసీ ముద్దాడ రవిచంద్రను అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్‌గా మాజీ ఐఏఎస్ అధికారి పీ. కృష్ణయ్యను నియమించారు.

### బీసీల సంక్షేమానికి తెలుగుదేశం కృషి

రాష్ట్రంలోని మద్యం షాపుల్లో బీసీలకు 10 శాతం షాపులను కేటాయించారు.

బీసీలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా బీసీ రక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు.

జగన్ రెడ్డి హయాంలో రద్దు చేసిన ఆదరణ లాంటి పథకాలు కూటమి ప్రభుత్వంలో మళ్లీ అందుబాటులోకి వచ్చాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.1000 కోట్లు కేటాయించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీల సంక్షేమానికి 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్లో రూ.39,007 కోట్లు, 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో రూ.47,000 కోట్లు నిధులను ప్రభుత్వం కేటాయించింది.

టీడీపీ పాలనలో బీసీ కార్పొరేషన్లు, ఉపాధి అవకాశాలు, విద్య, ఉద్యోగుల్లో రిజర్వేషన్లు కల్పించి బీసీల ఎదుగుదలకు రెడ్ కార్పెట్ వేసింది.

### వైసీపీ పాలనలో బీసీలపై వివక్ష

జగన్ అధికారంలోకి రాక ముందు "నా బీసీలు" అని గొంతు చించుకొని చెప్పి ఓట్లు వేయించుకొని ఆ తర్వాత రంగులు మార్చారు.

స్థానిక సంస్థల్లో జగన్ రెడ్డి 34 శాతం నుంచి 24 శాతానికి బీసీలకు రిజర్వేషన్ కోత వేశారు. దీంతో 16,600 మంది బీసీలు పదవులకు దూరమయ్యారు.


బీసీ కార్పొరేషన్ నిధుల నుండి రూ.3,432 కోట్లను జీవో నెం.6 ద్వారా దారి మళ్లించేశారు.

వైసీపీ పాలనలో బీసీలకు నిధులు కేటాయించడంలో అసమర్థత, అవకాశాల కోత, రాజకీయంగా పక్కన పెట్టడం వంటివి చేసి వంచనకు గురి చేశారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎస్, డీజీపీ సహా అన్ని కీలక స్థానాల్లో తన సామాజికవర్గానికి చెందిన వాళ్లనే జగన్ రెడ్డి నియమించారు.

## బీసీల పార్టీ తెలుగుదేశం

- తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ స్థానాల కేటాయింపులో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత
- ఏపీటీడీసీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ



**ఒంగోలు:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ స్థానాల కేటాయింపులో బడుగు, బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కూడా బీసీల పార్టీగా తెలుగుదేశం పార్టీ గుర్తింపు పొందింది. ఈ రాష్ట్రంలో బీసీలందరూ కూడా తెలుగుదేశం పార్టీతోనే కలిసి నడుస్తున్నారు.

ఎమ్మెల్సీ స్థానాల జాబితాలో బడుగు బలహీన వర్గాలకు మూడు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించారు. ఒకటి బీద రవిచంద్ర కి, రెండవది బీటీ నాయుడు కి, మూడవది గ్రీష్మ కి కేటాయించారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు ఎల్లప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందనేది మరోసారి రుజువైంది. దేశంలోని ఏ పార్టీ ఇవ్వని అవకాశాలను తెలుగుదేశం పార్టీ బీసీలకు కల్పిస్తోంది.

తెలుగుదేశం పార్టీ నినాదం బీసీల జీవిత నినాదంగా మారింది. అందుకే రాష్ట్రంలోని బీసీలందరూ కూడా తెలుగుదేశం వెంట నడవాల్సిన ఆవశ్యకత ఉంది. తెలుగుదేశంతోనే బడుగు బలహీనవర్గాల భవిష్యత్తు సురక్షితం. గత ప్రభుత్వ కాలంలో బీసీలపై జరిగిన అన్యాయాలను తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ఎత్తి చూపుతూనే ఉంది. బీసీల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. బీసీల సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తోంది.

రాష్ట్రంలో బీసీల జనాభా 50 శాతానికి పైగా ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం లభించలేదు. తెలుగుదేశం పార్టీ మాత్రమే బీసీలకు తగిన గుర్తింపు ఇచ్చింది. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగు దేశం పార్టీ బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ఈ ఎమ్మెల్సీ స్థానాల కేటాయింపు బీసీల పట్ల తెలుగుదేశం పార్టీ ఉన్న నిబద్ధతను మరొకసారి చాటి చెప్పింది. రానున్న రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీ బీసీలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని ఆశిస్తున్నాము.

## రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్‌తో ఎంపీ రవిచంద్ర భేటీ

**ఢిల్లీ:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి ఖమ్మం జిల్లాలో నెలకొన్న సమస్యలపై రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ తో సమావేశమై చర్చించారు.

ఎంపీ రవిచంద్ర ఢిల్లీలోని రైల్ నిలయంలో సోమవారం ఆయనను కలిసి తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో నెలకొన్న సమస్యల గురించి ప్రస్తావిస్తూ వినతిపత్రం అందజేశారు. పలు రైల్వేస్టేషన్ల ఆధునీకరణ, కొత్తగా ప్లాట్ ఫారంల ఏర్పాటు,పాత వాటి విస్తరణ, కోవిడ్ కు ముందు రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించడం,అదనపు హాల్టింగ్ లు,మరిన్ని రైలు సర్వీసులను ప్రారంభించడం తదితర అంశాలపై ఎంపీ రవిచంద్ర బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ తో చర్చించారు.

ఎంపీ వద్దిరాజు ప్రస్తావించిన అంశాల పట్ల ఛైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీనిచ్చారు.





## బడుగులకు సీట్లివ్వడం సంతోషం

- ఇదే ట్రెండ్ కొనసాగాలి
- వేములవాడలో మీడియాతో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**వేములవాడ:** రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేసిన సర్వే తరువాత జరిగిన శాసన సభ్యుల ద్వారా ఎంపిక అయ్యే శాసన మండలి అభ్యర్థులను బలహీన వర్గాలకు కేటాయించడం శుభసూచకం. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ,ఎస్టీ, బీసీ brs ఒక బీసీ, సిపిఐ కి కేటాయించిన సీటు కూడా బీసీకి కేటాయించండి. ఈ ఐదు స్థానాలు కూడా పూర్తిగా ఎస్సీ, ఎస్టీ, బీసీకి ఇవ్వడం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా స్వాగతిస్తున్న. అందరికీ ధన్యవాదాలు. ఇదే ఉత్సాహాన్ని ,ప్రోత్సాహాన్ని తీసుకుని రాబోయే కాలంలో 42 శాతం రిజర్వేషన్ల తో పాటు అందరూ ఐక్యంగా ఉండి సామాజిక ఆర్థిక రాజకీయ అంశాల్లో ఎదగాలని కోరుతున్నా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సహచర మంత్రులకు ధన్యవాదాలు

పేద విద్యార్థులు చదువుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లు చదువుకునే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం 11 వేల కోట్లతో 55 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం సంక్షన్ చేయడం దేశ చరిత్రలో విప్లవాత్మక నిర్ణయం. ఒక విద్యార్థి నాయకుడిగా, బలహీన శాఖ మంత్రిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా.చాలా చారిత్రక నిర్ణయం. 11 వేల కోట్లు 55 నియోజకవర్గాల్లో ఈ యంగ్ ఇండియా స్కూల్లో ఏర్పాటు చేయనున్నారు. Msme పరిశ్రమల ఏర్పాటు బలహీన వర్గాలు ఉపయోగించుకుని ,బీసీ సబ్ ప్లాన్ భవిష్యత్తులో బీసీలు రాజకీయంగా ఉపయోగించుకోవాలి. శాసన మండలి అభ్యర్థులుగా ఎంపికైన ఐదుగురు ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలందరికి హృదయపూర్వక అభినందనలు..



## కూటమి ప్రభుత్వ హయాంలో బలహీన వర్గాలకు పెద్దపీట

- బీద రవిచంద్రకు మంత్రి సుభాష్ అభినందనలు

**అమరావతి:** ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవికి ఖరారైన బీద రవిచంద్రకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందనలు తెలియజేశారు.

ఎస్సీ, బీసీలకు పదవులు కేటాయించడంలో, ప్రాధాన్యత ఇవ్వడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ఆదర్శంగానే ఉంటారన్న మంత్రి సుభాష్. టీడీపీ అంటేనే బీసీ పక్షపాతి అని, ప్రాంతాలు, సామాజిక వర్గాలకు సమ న్యాయం చేస్తూ టీడీపీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు బీసీల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు. ఎమ్మెల్సీలుగా ఎంపిక అయిన కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, బీటీ నాయుడులకు కూడా మంత్రి సుభాష్ అభినందనలు తెలియజేశారు.

- అప్పులు తీసుకొచ్చి బడా కాంట్రాక్టర్లకు పంచుతున్న రేవంత్ సర్కార్
- సీఎంకు పేదల పట్ల ఆలోచన లేదు
- లక్ష 50 వేల కోట్లు అప్పు తెచ్చి కూడా ఆడపిల్లలకు ఒక్క స్కూటీ కూడా ఇవ్వలేదు
- లక్ష 50 వేల కోట్ల అప్పు తెచ్చి కూడా ఒక్క మహిళకూ 2500 ఇవ్వడం లేదు
- అప్పులు, ఖర్చులపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- కేసీఆర్ పదేళ్లలో 50 లక్షల కోట్ల సంపద సృష్టించారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



## 15 నెలలు... రూ.1,50,000,00,00,000 అప్పు

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి బడా కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. 15 నెలల పాలనలో రేవంత్ రెడ్డి సర్కారు రూ. లక్షా 52 వేలకుపైగా అప్పులు చేసిందని ఎండగట్టారు. కానీ పేద ప్రజలకు ఒక్క మంచి పనీ చేయలేదని, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని, మరి ఈ డబ్బులన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు.

అప్పులు, ఖర్చులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సోమవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ.... తెలంగాణ గొప్పగా, ఉన్నతంగా ఉందంటూ జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పదేళ్లలో కేసీఆర్ చాటిచెప్పి పెట్టుబడులను ఆహ్వానిస్తే... ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రాష్ట్ర పరిస్థితి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బాగలేదని అబద్దాలు చెబుతున్నారని, ఇలాంటి వ్యక్తి మన రాష్ట్రానికి రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన దురదృష్టకరమని మండిపడ్డారు. దాంతో దేశంలో ఉన్న అన్ని పత్రికలు కూడా తెలంగాణ ఆర్థిక సంక్షోభంలో ఉందని రాశాయని, ఇది బాధాకరమన్నారు.

తెలంగాణ రాష్ట్రం పట్ల, ప్రజల పట్ల రేవంత్ రెడ్డికి గౌరవం లేదని విరుచుకుపడ్డారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కనీసం రూ 500 కోట్లు కూడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టడానికి (మూలధన వ్యయం) ఖర్చు చేయలేకపోతున్నామని, రాష్ట్రానికి రూ 5500 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం రావడం లేదని అని అబద్దాలు చెప్పారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రానికి నెలకు రూ 18 వేల కోట్లు వస్తున్నాయని, రూ 6 వేల కోట్లు ఖర్చవుతున్నాయని, దాదాపు రూ 12 వేల కోట్లు రాష్ట్రానికి మిగులుతున్నాయని వెల్లడించారు.

సగటున దాదాపు రూ 3 వేల కోట్లు మూలధన వ్యయంగా ఖర్చు చేస్తున్నారని, కానీ ముఖ్యమంత్రి మాత్రం అందుకు విరుద్ధంగా ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాలు ముఖ్యమంత్రికి తెలియదా లేక అవగాహన లేదా..? అన్నది చెప్పాలని డిమాండ్ చేశారు.

హామీలను అమలు చేయకుండా తప్పించుకోవడానికి ముఖ్యమంత్రి దొంగ లెక్కలు చెబుతున్నారని మండిపడ్డారు. తప్పుడు లెక్కలతో సొంత రాష్ట్రాన్ని అవమానిస్తున్న ముఖ్యమంత్రి వైఖరిని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రికి సామాజిక స్పృహ, దృక్పథం లేదని, హామీలు అమలు చేయాలన్న నియ్యత్ లేదని, భవిష్యత్తు పట్ల దూరదృష్టి లేదు పేదల కడుపునింపాలన్న ఆలోచన లేదని మండిపడ్డారు. 15 నెలల్లో పేదలకు ఒక్క మంచి పనీ చేయలేదని, కానీ బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం నిరంతరం కొనసాగుతుందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత పెద్దవాళ్లపై ఉందని, పేద వాళ్లపై లేదని విమర్శించారు.

2023 నవంబరు నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్షా 50 వేల కోట్లు అప్పు చేసిందని, అంటే సగటున నెలకు రూ 10 వేల కోట్లు అప్పు తెస్తున్నారని, మరి ఈ డబ్బులన్నీ ఏం చేస్తున్నట్లని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడం లేదు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా పథకం సంపూర్ణంగా అమలు కాలేదు, వరికి బోనస్ బోగస్ అయింది.. ఈ డబ్బులు ఎక్కడికి పోతున్నాయని నిలదీశారు.

కాగా, "కేసీఆర్ లక్షల కోట్లు అప్పు తీసుకొచ్చారని బద్నాం చేశారు. కేసీఆర్ చేసిన అప్పుకు ప్రతీ పైసాకు లెక్క చెప్తాం. మరి లక్షా 50 వేల కోట్ల అప్పుకు లెక్క చెప్తారా ? పదేళ్లలో కేసీఆర్ కేవలం 4 లక్షల 30 వేల కోట్లు అప్పు తెచ్చారు. కానీ అంతకు రెట్టింపు అభివృద్ధి చేశారు.. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ 90 వేల కోట్లు ఖర్చు చేశారు, ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.లక్షా 35 వేల కోట్లు , మిషన్ భగీరథకు - 37 వేల కోట్లు, రుణమాఫీకి - రూ 30 వేల కోట్లు, ఉచిత విద్యుత్తుకు - 36 వేల కోట్లు, రైతు బంధుకు - 73 వేల కోట్లు , రైతు బీమాకు - 6800 కోట్లు, విద్యుత్తు రంగంపై - రూ లక్షా 38 వేల కోట్లు, ఆరోగ్య రంగంపై - 61 వేల కోట్లు, సంక్షేమ రంగంపై రూ. 2 లక్షల 83 వేల కోట్లు ఖర్చు చేశారు. అప్పు 4 లక్షల కోట్లు అయితే.. సృష్టించిన సంపద 50 లక్షల కోట్లు" అని వ్యాఖ్యానించారు.



## విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధ్యం

- నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థికి లాప్టాప్ అందజేసిన "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్"

**రామచంద్రపురం:** నిరుపేద కుటుంబానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థికి "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" చైర్మన్ వాసంశెట్టి సత్యం సోమవారం లాప్టాప్ ను ఉచితంగా అందజేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే నిరుద్యోగులకు జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఇటీవల పలువురు నిరుపేద విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా లాప్ టాప్ లు అందజేసిన సంగతి తెలిసిందే.

ఈ సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ , తమ ఫౌండేషన్ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రామచంద్రపురంకు చెందిన నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థి దొమ్మలపాటి అభిషేక్ ప్రీతమ్ కు రూ. 90 వేలు విలువచేసే లాప్టాప్ ను ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఉచితంగా అందజేశారు.

పేదరికంలో ఉన్న విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా సహాయ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు లాప్టాప్ చాలా అవసరమని, ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడంలో చాలా ఆత్మ సంతృప్తి ఉందన్నారు. చదువును మించిన ఆస్తి మరొకటి లేదని, ప్రతి ఒక్కరు చదువుకుని ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 11, మార్చి 2025

నరసరావుపేటలో వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిల పై పోలీసులకు ఫిర్యాదు అందింది. మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఆయన కుమారుడు శివరామకృష్ణపై తప్పుడు కేసులు పెట్టించారని టీడీపీ శ్రేణులు ఫిర్యాదు చేశాయి. తప్పుడు కేసుల వలన మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఆత్మహత్యకు కారణం అయ్యారని ఆరోపించాయి.





## అభివృద్ధి జరగాలి అంటే ప్రజల సహకారం తప్పనిసరి

◆ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్లా మాధవి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం విస్తృతంగా పర్యటించారు. త్వరలో శంకర్ విలాస్ బ్రిడ్జి విస్తరణ పనుల ప్రారంభం కానుండటంతో ట్రాఫిక్ మళ్లింపు ప్రాంతాలను ఎమ్మెల్యే, కమిషనర్ పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు శంకర్ విలాస్ బ్రిడ్జి విస్తరణ పనులు ఇప్పటికే మొదలయ్యాయి. ట్రాఫిక్ ను మళ్లించటం వలన ఇబ్బందులున్నాయి. ఈ దృష్ట్యా పెరుగుతున్న ట్రాఫిక్‌కు తగ్గట్టు రోడ్ల నిర్మాణానికి ఆయా ప్రాంతాలను పరిశీలించాం. ట్రాఫిక్ మళ్లింపు కోసం బ్రాడిపేట 14వ లైన్, కంకరగుంట ఆర్.యూ.బీ, పట్టాభిపురం పోలిస్ స్టేషన్ రోడ్డు, పట్టాభిపురం బ్రిడ్జి ప్రాంతాలను గుర్తించాం. ఈ ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా రోడ్లను వేగంగా విస్తరించుకోవాలని నిర్ణయం తీసుకున్నాం.

ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ప్రజల సహకారం తప్పనిసరి. అవసర మైన ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగింపునకు ప్రజలు సహకరించాలని కోరారు. కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారం నుండి పనులు ప్రారంభమవుతాయి. 10 రోజుల్లోపు మార్కింగ్ ఆర్ డి. పి పనులను ప్రారంభి స్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈరంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, అడకా పద్మావతి, సాధు రాజేష్, జెట్టిబాబు,ఆళ్ళ హరి, దగ్గు కిరణ్,చిన్న బాజీ, కట్టా కాళీదాసు, అడపా మాణిక్యాల రావు, విజయలక్ష్మి, గుర్రం ప్రసాద్, కామినేని చంద్ర,షేక్ బాబు, బుడే, కురంగి శ్రీను, దళవాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది బీఈడీ కోర్సు తప్పనిసరి!

◆ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నకు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సమాధానం



**నెల్లూరు:** జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్‌సీటీఈ) రెండేళ్ల బీఈడీకి బదులుగా ఒక సంవత్సరం బీఎడ్ కోర్సును ప్రతిపాదించింది వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఆయన లోక్‌సభలో దీనిపై పలు ప్రశ్నలు వేశారు. 2014లో 1 సంవత్సరం బి.ఎడ్. కోర్సును ఆపివేసి ఇప్పుడు తిరిగి ప్రారంభించ డానికి గల కారణాలు ఆరా తీశారు. బి.ఎడ్. కోర్సును అందించే సంస్థలు 2028 నాటికి బహుళ విభాగ సంస్థలుగా మారాలన్న ప్రతిపాదన ఉందా అని వివరాలు కోరారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ), 2020 ప్రకారం.. నాలుగేళ్ళ మల్టీడిసిప్లినరీ బ్యాచిలర్ డిగ్రీలకు సమానమైన కోర్సు పూర్తి చేసిన లేదా ఏదొక స్పెషాలిటీలో మాస్టర్స్ డిగ్రీ పొందిన, లేదా ఆ స్పెషాలిటీలో సబ్జెక్ట్ టీచర్ కావాలనుకునే ఉపాధ్యాయ విద్యార్థుల కోసం 1 సంవత్సరం బీఈడీ ప్రవేశపెట్టడం తప్పనిసరి అన్నారు. ఎన్‌ఈపీ - 2020 ప్రకారం, ఎన్‌సీటీఈ నిబంధనలు, 2025 పేరుతో నిబంధనలు, ప్రమాణాలను రూపొందించిందన్నారు. వీటిని 2025 ఫిబ్రవరి 20న నాటి పబ్లిక్ నోటీసు ద్వారా పబ్లిక్ డొమైన్‌లో ఉంచినట్టు వివరించారు. ఎన్‌ఈపీ-2020 నిర్దేశించిన ప్రకారం, ఎన్‌సీటీఈ నిబంధనలు- 2025 ముసాయిదాలో పేర్కొన్న విధంగా బీఈడీ అందించే సంస్థలు 2028 నాటికి బహుళ విభాగ సంస్థలుగా మారాల్సి ఉంద న్నారు. ఎన్‌సీటీఈ నిబంధనలు, 2025 ముసాయిదా దశలో ఉన్నందున ఇప్పటి వరకు ఇనిస్టిట్యూషన్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానించలేదని స్పష్టం చేశారు.




## ఎమ్మెల్సీ స్థానానికి సరైన అభ్యర్థి సోము వీర్రాజు

◆ మంత్రి సత్య కుమార్

**అమరావతి, మహానాడు:** శాసన సభ కోటాలో అయిదు స్థానాల ఎమ్మెల్సీ ల్లో టీడీపీ 3, జనసేన 1, అలాగే బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు నామినేషన్ వేశారని మంత్రి సత్యకుమార్ సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. చంద్ర బాబు సహకారం, ఆశీర్వాదం కోరాం. బీజేపీ సిద్ధాంతం తో పార్టీ విస్తరణ కొరకు నిరంతరం సోము వీర్రాజు సేవలు అందిస్తున్నారు. ఎమ్మెల్సీ స్థానానికి సరైన అభ్యర్థిగా సోము వీర్రాజుని ఎన్నుకున్నాం. గతంలో శాసన మండలి సభ్యుడిగా ప్రజా సమస్యలపై పోరాటం చేశారు. విశేష అనుభవం తో శాసన మండలి లో బీజేపీ అడుగు పెడుతుంది. సంఖ్య బలం మండలిలో ఉందని వైసీపీ సభ్యులు వస్తున్నారు. మండలిలో వారు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తాము ఎండగడు తున్నాం. అలాగే సీనియర్ నాయకుడు సోము వీర్రాజు మాతో పాటు గళం విప్పుతారు. స్వర్ణంధ్ర ప్రదేశ్‌ని తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది.

సోము వీర్రాజు మాట్లాడుతూ చంద్రబాబు ఆధ్వర్యంలో మేం కలిసి పనిచేస్తాం. రెండోసారి కౌన్సిల్ సభ్యుడిగా ప్రవేశిస్తున్న కేంద్ర పార్టీ ప్రతిపాదన మేరకు సీఎం చంద్రబాబు అమోదించారు. వారికీ నా ధన్యవాదాలు తెలుపుతున్నా... ఇక్కడున్న ప్రత్యేక పరిస్తుతుల దృష్ట్యా రాష్టం అడిగిన వెను వెంటనే కేంద్రం సహకారం అందిస్తోంది. అభివృద్ధికరమైన కార్యక్రమాలకి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని సోము వీర్రాజు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి

◆ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ



**మంగళగిరి, మహానాడు:** మహిళలను ఆర్థికంగా వృద్ధి చెందేందుకు, వారి కాళ్ళపై వారు నిలబడేందుకు చంద్రబాబు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారు. వారిలో మానసిక స్థైర్యాన్ని నింపారు. మహిళల గౌర వాన్ని కల్పించారు. వారికి అత్యధిక గౌరవాన్ని ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు అని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఇక్కడి ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఇంకా, ఆయన ఏమన్నా రంటే... తొలి మహిళా స్పీకర్‌గా ఓ మహిళను నియమించడం టీడీపీకే దక్కింది. ప్రతిభా భారతిని స్పీకర్ చేయడం గొప్ప విషయం. ఎస్సీ మహిళలకు దక్కాల్సిన గౌరవం దక్కింది. ఒక స్పీకర్ స్థానంలో ఎస్సీ మహిళను కూర్చోబెట్టగలగడం అందరికి సాధ్యం కాదు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళాభ్యు న్నతికి అనేక పథకాలు రూపొందించారు. లక్ష మంది పారిశ్రామిక వేత్తలను తయారు చేయడమే చంద్రబాబు లక్ష్యం. ఆ దిశగా మహిళల్ని సెర్ఫ్ ద్వారా, మెప్మా ద్వారా, ఎస్ఎంఎస్సి ద్వారా ముందుకు తీసుకెళ్తున్నారు. మెప్మాలో 30 వేల మందికి, రాపిడో ద్వారా పది వేల మందికి స్వయం ఉపాధి కల్పించబోతున్నారు. అలాగే కేంద్ర ప్రయోజిత పథకాల్లో, టూరిజం డిపార్ట్మెంట్‌లో నాలుగు వేల మంది ఇలా ఒక లక్ష మంది వరకు పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. మహిళల భద్రత కోసం శక్తి బృందాలను ఏర్పాటు చేశారు.

మహిళ, ఆడపిల్లల భద్రత కోసం శక్తి సంఘాలని చంద్ర బాబు ప్రారంభించారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలకు, చిన్నా రులకు జరిగే వేదింపుల నుండి రక్షించడానికి వాటిని అరికట్ట డానికి, వారికి తక్షణ సాయం అందించడానికి రక్షణ కవచం లాగా శక్తి బృందాలు ఉపయోగపడతాయి. చేనేత రంగాల ద్వారా మహిళలకు చేయుతనివ్వాలని తలచి ప్రతి జిల్లాకు లక్షలాది రూపాయలు కేటాయించారు. అలాగే ఉత్పత్తులు, విక్రయం సులభతరం చేశారు. ఇందు కోసం ప్రతి చేనేత మహిళ 36 చీరలు నేసేందుకు నూలును ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

స్త్రీలకి లేటెస్ట్ టెక్నాలజీ నేర్పించేలాగా లక్ష 50 వేల మందికి కుట్టు మిషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. వాళ్ళకు కుట్టు మిషన్ లో అత్యధునిక శిక్షణ తరగతులు నిర్వహించి, స్వయం ఉపాధి కల్పించాలనేది ప్రభుత్వ ఉద్దేశం. మహిళలకు 645 కోట్ల రూపాయలు రుణాల రూపేణ పంపిణీ చేశారు. ఒక్కొక్క మహిళకి 50 వేల నుంచి రెండు లక్షల వరకు కూడా లోన్లు ఇప్పించారు. 7471 మంది పట్టణ పేద మహిళలకు 645 కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు ఇప్పించారు. ఉత్పత్తుల విక్రయానికి ఫ్లిప్ కార్డ్ తో సంబంధాలు పెట్టుకుని ఒప్పందం కుదుర్చుకుని వారి ఉత్పత్తుల్ని ఫ్లిప్‌కార్డ్ ద్వారా విక్రయించే ఏర్పాటు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు, సౌకర్యాలను వినియోగించుకొని స్త్రీలు వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడాలని, వాళ్ళు ఆర్థికంగా పైకి ఎదగాలని కొనకళ్ల నారాయణ ఆకాంక్షించారు.

## సభకు సర్వం సిద్ధం!

◆ అధికారులతో మంత్రి దుద్దిళ్ల, స్పీకర్ గడ్డం ప్రసాద్‌బాబు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సమీక్ష





**హైదరాబాద్:** మార్చి 12 నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వ హణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధి కారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఈరోజు శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్‌లో ముందస్తు సమావేశం నిర్వహిం చిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ ఏర్పాట్లపై చర్చించారు.

శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఫైనాన్స్) -రామకృష్ణారావు, GAD సెక్రటరీ రఘునందన్ రావు, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, రాష్ట్ర DGP డాక్టర్ జితేందర్, ADG, లా & ఆర్డర్ మహేష్ భగవత్, DG ఫైర్ నాగిరెడ్డి, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనర్లు -సివి అనంద్, సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ IG- కార్తికేయ, అసెంబ్లీ చీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి హాజరయ్యారు.

సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... బుధవారం నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, శాసనసభ అధికారులు, సిబ్బంది అందరికి ధన్యవాదాలు.

తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల హుందాతనాన్ని పెంపొందించే విదంగా ఏర్పాట్లు ఉండాలి. ఈసారి జరిగేవి బడ్జెట్ సమావేశాలు కావున ఎక్కువ రోజులు జరుగుతాయి. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలి. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్య మైనంత త్వరగా అందించాలి. సభలో సభ్యులు ప్రస్తావించిన అన్ని అంశాలకు సంబంధించిన సరైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సభకు, సభ్యులకు అందించాలి.

సభకు సమర్పించే సమాధాన పత్రాలను ముందుగానే పంపి నట్లయితే వాటిని సభ్యులు చదువుకొని సభలో మాట్లాడడానికి, చర్చించడానికి అవకాశం ఉంటుంది. సమాచారాన్ని తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ బాషలలో ముద్రించి ముందస్తుగా సభ్యులకు అందించితే వారు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుంది. శాఖకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యు లకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలి.

శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరుపున చర్యలు తీసుకోవాలి. సభ లోపలితో పాటుగా, పరిసరాలలో కూడా శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే చర్చలు బాగా జరుగుతాయి. సభ జరుగుతున్న సమయంలో ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలి. ఇంటెలిజెన్స్ వ్యవస్థ సమర్ధవంతంగా, చురుకుగా పనిచేయాలి.

కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలం గాణ రాష్ట్ర శాసన సమావేశాలు విజయవంతంగా నిర్వహిం చేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలన్నారు. సమావేశాలు జరిగే సమావేశం అన్ని శాఖల అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలని సూచించారు. నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలని కోరారు.

అసెంబ్లీ సమావేశాలు జరిగే సమయంలో చాలా సంఘాలు చలో అసెంబ్లీకార్యక్రమాలకు పిలుపునిచ్చే అవకాశాలు ఉన్నందున పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సమావేశాలు జరిగే రోజుల్లో అసెంబ్లీ , శాసన మండలి చుట్టూ మూడు అంచెల భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆయన సూచించారు. అలాగే వీఐపీల నివాసాలు , అసెంబ్లీకి వచ్చే రూట్ లో కూడా భద్రతను ఏర్పాటు చేయాలి. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తాం. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలకు జవాబులను త్వరగా అందజేసేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రతి శాఖ తరుపున ఒక నోడల్ అధికారిని నియమిస్తాం. తద్వారా అనుసంధానానికి సులభమవుతుంది.









## ప్రేమ వివాహం ఇష్టం లేక పాస్టర్ దగ్గరికి తీసుకువెళ్ళి నా భర్తను చంపారు!


- అక్కడే ఏదో మందు తాగించి గర్భం పోయేలా చేశారు...
- టీడీపీ గ్రీవెన్స్‌లో బాధితురాలి ఫిర్యాదు
- నిందితులను అరెస్ట్ చేసి, న్యాయం చేయాలంటూ విన్నం
- ఉపాధి కోసం కువైట్ కు వెళితే భూమి కబ్జా
- కబ్జాదారుల నుండి భూమిని విడిపించాలంటూ బాధితురాలి ఫిర్యాదు
- వివిధ రకాల అర్జీలు స్వీకరించిన నేతలు
- పరిష్కారానికి కృషి చేసిన ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, టీడీపీ సీనియర్ నేత పిల్లి సత్తిబాబు

**మంగళగిరి, మహానాడు:** తాను ప్రేమించి పెళ్లి చేసుకోవడం ఇష్టం లేకపోవడంతో.. తన భర్తకు దెయ్యం పట్టిందని పాస్టర్ కల్వపల్లి మణికుమార్ అనే వ్యక్తి వద్దకు తీసుకెళ్లి తీవ్రంగా కొట్టించి కావాలని తన భర్తను చంపారని.. తనకు ఏవో మందులు కలిపిన నీళ్లు తాగించి గర్భం పోయేలా చేశారని.. తన భర్త చనిపోవడానికి.. తన ఈ దుస్థికి కారకులైన గురజాల సుబ్బారావు, గురజాల మల్లేశ్వరి, గురజాల గంగా, పిట్టా అనూషలపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా లింగాయపాలెం మండలానికి చెందిన పి.ప్రశాంతి సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో కోరారు. అర్జీలను నేతలు ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, టీడీపీ సీనియర్ నాయకులు పిల్లి సత్తిబాబు స్వీకరించారు.

- తమ వద్ద డబ్బులు తీసుకోవడమే కాకుండా.. తిరిగి తన భర్తను చంపేందుకు పోతుల పెద్దిరాజు, అతని కుమారుడు షాలేములు ప్రయత్నిస్తున్నారని.. వారి నుండి తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం, గుమ్మలూరు గ్రామానికి చెందిన యండమూరి మంగ అనే మహిళ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి ఆవేదన వ్యక్తం చేశారు.
- అన్నమయ్య జిల్లా, సుండుపల్లి మండలానికి చెందిన కామిని అంజమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తాను ఉపాధి కోసం కువైట్ కు వెళితే తమకు వారసత్వంగా వచ్చిన భూమిని కామిని రామకృష్ణ అనే వ్యక్తి ఆక్రమించుకోవడమే కాకుండా చేలోని మామిడిచెట్లను అన్యాయంగా నరికించాడని.. అతనిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.
- కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలం చెర్లకొత్తూరు గ్రామానికి చెందిన ఆర్.వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తమ సాగులో ఉన్న భూములపైకి వైసీపీ నేతల దౌర్జన్యంగా రావడమే కాకుండా దాడులకు దిగుతున్నారని.. దయ చేసి తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించి తమకు న్యాయం చేయాలని గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- వీటితో పాటు పలువురు నూతన పింఛన్ లు, రేషన్ కార్డులు, ఆర్థిక సాయం కోసం అర్జీలు ఇచ్చి అభ్యర్థిం చారు. వినతులు స్వీకరించిన నేతలు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.







జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 11, మార్చి 2025

# బీజేపీకి కార్యకర్తలే బలం

- ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన సోము వీర్రాజు

**విజయవాడ, మహానాడు:**
కూటమి అభ్యర్థి గా ఎమ్మెల్సీ నామినేషన్ వేసిన సోము వీర్రాజు బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. బీజేపీ... కార్యకర్తలు బలంతోనే రాజకీయ క్షేత్రంలో పనిచేస్తోంది. సోమవారం ఉదయం వరకు ఎమ్మెల్సీ అవకాశం వస్తుందని తెలియదు. అయితే పార్టీ ఆదేశాల మేరకే నామినేషన్ దాఖలు చేశాను. పార్టీ కోసం నిరంతరం కృషి చేయాలని అదేవిధంగా కృషి చేసిన వారిని పార్టీ గుర్తించుకుంటుందని అన్నారు.

బీజేపీ పోలింగ్ బూత్ స్థాయిలో పనిచేస్తున్న నేపథ్యంలో విజయాలు సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. జాతీయ నాయకత్వం పార్టీ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటు కూరి సూర్య నారాయణ రాజు, బీజేపీ రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి, గోపి కృష్ణ, శ్రీదేవి, యామినీ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో ముస్లింల దాడి అత్యంత హేయం!

- వీరభద్ర స్వామి పార్వేటి ఉత్సవం పైన రాళ్ళు
- దాడిని నిలువరించలేక హిందువులపైనే కేసులు
- విధి నిర్వాణలో ఎస్ఐ నర్సింహారెడ్డి విఫలం
- తక్షణం ఎస్ఐ, ఆ పైస్థాయి పోలీసుల అధికారులను సస్పెన్షన్‌కు డిమాండ్
- గళమెత్తిన హిందువులు



**గుంటూరు, మహానాడు:**
రాయచోటిలో వీరభద్ర స్వామి పార్వేటి ఉత్సవం పైన ముస్లింల దాడికి నిరసనగా సోమవారం గుంటూరు కలెక్టరేట్ ఎదుట విశ్వహిందూ పరిషత్, హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జాతీయ నాయకుడు రాఘవులు మాట్లాడుతూ స్వామివారి ఊరేగింపు జరుగుతున్న సమ యంలో కావాలనే కొందరు ముస్లింలు ఊరేగింపు పైన రాళ్ల రువ్వి దాడి చేయడం, ఊరేగింపుని ఆపేటువంటి ప్రయత్నాలు చేసిన కారణంగానే గొడవ మొదలైందని తెలిపారు. గొడవలను ఆపడంలో పోలీసులు వైఫల్యం చెంది, ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవటం కొరకు పోలీసు వాళ్లు ఏకపక్షంగా హిందువుల పైన కేసులు బనాయించి హిందువుల పైన జరిగిన దాడికి హిందువులనే బాధ్యులుగా చేస్తూ కేసులు కట్టారని ఆరోపించారు.

ఈ సంఘటనలో పోలీసులు పూర్తిగా వైఫల్యం చెంది శాంతిభద్రతలను కాపాడలేకపోయారని, అక్కడున్నటువంటి స్థానిక ఎస్సై నర్సింహారెడ్డి ఆర్ఎస్ఎస్, వి.హెచ్.పి సంస్థల పేర్లను కూడా ఎఫ్ఐఆర్లో జోడించి కేసులు కట్టడం దుర్మార్గమని దుమ్మెత్తిపోశారు. తక్షణం వారిని ఎస్ఐని, ఆపై స్థాయి అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరు దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ధర్నా నిర్వహించి రాయచోటి ఎస్సై నరసింహారెడ్డి పైన, అలాగే అక్కడ ఉన్న పోలీస్ అధికారుల పైన తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో మరెక్కడ పునరావృతం కాకుండా చూసుకోవాలని ముఖ్యమంత్రికి, ఉపముఖ్యమంత్రి, కలెక్టర్ ద్వారా వినతి పత్రం ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి నవీన్ రెడ్డి, రమణ మూర్తి, విశ్వ హిందు పరిషత్ రాష్ట్ర నేత గోపికృష్ణ, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివ నారాయణ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

- రాష్ట్రంలో విద్యార్థుల జీవితాలతో కూటమి సర్కార్ చెలగాటం
- కొత్త ఉద్యోగాలు భ్రమ... నిరుద్యోగభృతి మిధ్య
- కూటమి ప్రభుత్వ దుర్మార్గాలపైనే 'యువత పోరు'
- మెగా డీఎస్సీ నియామకాలు ఎందుకు చేయడం లేదు?
- ఇరవై లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి?
- అంగన్‌వాడీల ఆందోళనకు వైయస్ఆర్‌సీపీ మద్దతు
- నిలదీసిన మాజీ మంత్రి సాకె శైలజానాథ్

**అనంతపురం:** రాష్ట్రంలో యువతను, విద్యార్థులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకే ఈ నెల 12వ తేదీన వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 'యువత పోరు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ తెలిపారు.

అనంతపురం వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్యరంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని మండిపడ్డారు. రాష్ట్రంలో కొత్త ఉద్యోగాలు కల్పన లేదు, నిరుద్యోగభృతి అమలు అంతకంటే లేదు, చివరికి విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంకు కూడా తూట్లు పొడిచే దుర్మార్గ పాలనను చూస్తున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం వ్యాపార ధోరణితోనే పాలన సాగిస్తున్నారు. ఈ రోజు గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి వివిధ నగరాల్లో ఐటీ, వృత్తి నిపుణులుగా యువత ఉద్యోగాలు చేసుకుంటున్నారంటే దానికి కారణం ఆనాడు ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం.

దానిని కొనసాగిస్తున్న వైయస్ జగన్ కృషి. ఈ రోజు పేద, మద్యతరగతి వర్గాల నుంచి కూడా లక్షలాది మంది ఐటీ నిపుణులుగా అనేక ప్రాంతాల్లో తయారవుతున్నారంటే దాని వెనుక ఫీజురీయింబర్స్‌మెంట్ పథకం ఉంది. కుల, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసిన స్వర్గీయ వైయస్ఆర్ ఘనత ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపింది.

**ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అరకొర కేటాయింపులా?**

నేడు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యార్థులకు రూ.3900 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉంది. తాజా బడ్జెట్‌లో మాత్రం కేవలం రూ.2600 కోట్లు మాత్రమే కేటాయించింది. అంటే మొత్తం విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ ను అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదని తెలుస్తోంది. దీనిపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీసేందుకు ఈ నెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి వైయస్ఆర్‌సీపీ యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

స్కూళ్ళకు వెళ్ళే విద్యార్థులను ప్రోత్సహించేందుకు వైయస్ జగన్ గారు దేశంలోనే తొలిసారిగా అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టి దానిని విజయవంతంగా అమలు చేశారు. దానిని కాపీకొట్టి తల్లికి వందనం పేరుతో కూటమి పార్టీలు హామీ ఇచ్చాయి. ఈ పథకాన్ని తొలి ఏడాది పూర్తిగా ఎత్తేశారు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలో అయినా అమలు చేస్తారని ఆశిస్తుంటే, ఈ పథకానికి అరకొరగా చేసిన కేటాయింపులను చూస్తే చంద్రబాబు ఉద్దేశం ఏమిటో అర్థమవుతోంది.

**నిరుద్యోగులను మోసం చేసిన కూటమి సర్కార్**

రాష్ట్రంలోని నిరుద్యోగులను కూడా కూటమి సర్కార్ నిలువునా మోసం చేసింది. 2014-19లో కూడా తెలుగుదేశం ప్రభుత్వం నిరుద్యోగులకు భృతి ఇస్తామంటూ ఎంతో ఆర్భాటంగా ప్రకటించింది. వారి పార్టీలోని రాజకీయ నిరుద్యోగులకు మాత్రమే భృతి కల్పించి, నిరుద్యోగులను మోసం చేశారు. తిరిగి తాజా ఎన్నికల్లో వైయస్ జగన్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున బురదచల్లుతూ కూటమి పార్టీలను గెలిపిస్తే లక్షల సంఖ్యలో ఉద్యోగాలు, నిరుద్యోగులకు భృతి చెల్లిస్తామంటూ ఆశలు కల్పించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత ఎందుకు దీనిపై బడ్జెట్‌లో కనీస కేటాయింపులు కూడా చేయ లేదు?

ప్రతిసారీ వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఏకంగా రూ.14 లక్షల కోట్లు అప్పులు చేసింది, అందువల్లే సూపర్ సిక్స్ అమలు చేయలేకపోతున్నామంటూ చంద్రబాబు పదేపదే అబద్దాలు చెప్పారు. తీరా బడ్జెట్ లెక్కల్లోనే గతంలోని తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అప్పులతో సహా కలిపి కూటమి



ప్రభుత్వం ఏర్పాటయ్యే నాటికి ఉన్న మొత్తం రాష్ట్ర అప్పులే రూ.7 లక్షల కోట్లు అని తేలిపోయింది.

ఇప్పటికైనా గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందనే నిందలను, దుష్ప్రచారాన్ని కట్టిపెట్టి నిజాయితీగా ఎందుకు నిరుద్యోగులకు భృతిని ఇవ్వడం లేదో చెప్పాలి. ఎన్నికల నాడు ఇచ్చిన హామీ మేరకు తక్షణం నిరుద్యోగభృతిని చెల్లించాలి. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పదహారు వేల టీచర్ పోస్ట్‌లతో మెగా డీఎస్సీని ప్రకటించారు. ఇప్పటి వరకు ఈ నోటిఫికేషన్ ను ఎందుకు జారీ చేయడం లేదు? పదేపదే ఎందుకు నోటిఫికేషన్ ను వాయిదా వేస్తూ వస్తున్నారు?

**కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేటీకరించే కుట్ర**

చంద్రబాబు పాలన పూర్తిగా వ్యాపారాత్మకంగా సాగుతోంది. ఎక్కడైతే లాభాలు ఉంటాయో వాటిపైనే చంద్రబాబు దృష్టి సారిస్తున్నారు. విద్యారంగంలో ప్రైవేటు స్కూళ్ళ ఆధిపత్యానికి కారణం చంద్రబాబు. ఈ రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చిన తరువాత నుంచి ఇప్పటి వరకు కేవలం 11 మెడికల్ కాలేజీలు ఉంటే, వైయస్ జగన్ గారు ముఖ్యమంత్రిగా రూ.8 వేల కోట్ల ఖర్చుతో ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టారు.

ఇప్పటికే అందులో అయిదు కాలేజీలు నిర్మాణం పూర్తయ్యి, తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం మిగిలిన కాలేజీలను పూర్తిగా నిర్వీర్యం చేయడం, ప్రైవేటు వ్యక్తులకు అప్పటించేందుకు కుట్ర చేస్తోంది. కొత్త మెడికల్ కాలేజీలకు సీట్లు కేటాయిస్తామంటూ కేంద్రం ముందుకు వస్తే, మౌలిక సదుపాయాలు లేవు, మాకు మెడికల్ సీట్లు వద్దంటూ రాష్ట్రప్రభుత్వం లేఖ రాయడం దుర్మార్గం కాదా? కేవలం తొమ్మిది నెలల్లో రూ.1.19 లక్షల కోట్లు అప్పులు చేశారు.

దీనిలో కొంతమేరకు అయినా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కేటాయిస్తే రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు ఎంత మేలు జరిగేదో. కానీ చంద్రబాబుకు ప్రభుత్వరంగంలో మెడికల్ కాలేజీలను నిర్వహించడం ఇష్టం లేదు. ప్రైవేటు వ్యక్తులకు ఆ కాలేజీలను అప్పగించాలన్నదే చంద్రబాబు లక్ష్యం. ఈ కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే విధానానికి నిరసనగా, ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలనే డిమాండ్ తో రేపు జరిగే యువత పోరులో విద్యార్థులు, యువత తమ నిరసనను ప్రకటించబోతోంది.

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేస్తున్న ఆందోళనలకు వైయస్ ఆర్‌సీపీ పూర్తి మద్దతు ఇస్తోంది. వారి డిమాండ్ లపై కూడా తక్షణం ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాం.

# 'యానాది' అభివృద్ధి 'కార్పొరేషన్'తో సాధ్యం

- కోవూరు నియోజక్కవర్గంలో 30 వేల మంది గిరిజనులు
- గిరిజన కాలనీలలో ప్రత్యేక ఆధార్ డ్రైవ్ సెంటర్స్ పెట్టాలి
- దళిత బిడ్డల కోసం స్కిల్ సెంటర్ పెట్టాలి
- సచివాలయ స్థాయిలో ఒక నోడల్ ఆఫీసర్‌తో పథకాలపై అవగాహన కల్పించాలి
- శాసన సభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**అమరావతి, మహానాడు:**
ఎస్సీ, ఎస్టీల వెనుకబాటుతనంపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అసెంబ్లీలో గళమిప్పారు. కోవూరు నియోజకవర్గంలోని దళిత, గిరిజన సమస్యలను ఆమె సోమవారం శాసనసభలో ప్రస్తావించారు. కోవూరు నియోజకవర్గంలో ఉన్న 138 గిరిజన కాలనీలలో దాదాపు 30 వేల వరకు గిరిజనులు ఉన్నారని వారిలో 90 శాతానికి పైగా దారిద్ర్యరేఖకు దిగువన వున్నారని గిరిపుత్రల దయనీయ జీతాలను ఎమ్మెల్యే సభ దృష్టికి తెచ్చారు. నిరక్ష్య రాస్యత అవగాహనా రాహిత్యంతో పాటు చాలా మందికి ఆధార్ కార్డులు లేని కారణంగా కొందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నారన్నారు.

గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ డ్రైవ్ చేపట్టాలని కోరారు. గిరిపుత్రుల దీన స్థితి చూసి ఇందుకూరుపేట మండలంలో తన చొరవతో 500 కు పైగా ఆధార్ కార్డులు చేయించిన విషయాన్ని వివరించారు. సచివాలయ స్థాయిలో ఓ నోడల్ ఆఫీసర్ ను ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలని ఆమె విజ్ఞప్తి



చేశారు. సామాజికంగా వెనుకబడ్డ గిరిజనుల కోసం యువగళం పాదయాత్ర సందర్భంగా యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానన్న మంత్రి లోకేష్ హామీ అమలు చేసి యానాదులను ఆదుకోవాలని అభ్యర్థించారు.

పొట్ట కూటి కోసం వలసబాట పడుతూ సంచార జీవితం గడిపే యానాదులకు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ద్వారా చేపల వేటకు వలలు, సైకిళ్ళు, ఆటోలు అందించాలని మనవి చేశారు.

గత ఐదేళ్లలో మాటలు తప్ప దళితులకు ఆర్థిక లబ్ధి చేకూర్చే ఏ పథకం అమలుకు నోచుకోలేదనన్నారు. దళిత బిడ్డల స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు చూపించాలన్నారు. కోవూరు నియోజకవర్గంలో 120కి పైగా వున్న దళిత కాలనీలలో పాతికేళ్ల క్రితం ప్రభుత్వం కట్టించిన పక్కా గృహాలు శిథిలావస్థకు చేరాయని కొత్తగా పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. ఇళ్ళు లేక రోడ్ల పక్కన, కాలువల పక్కన గుడెసెలు వేసుకుని జీవనం సాగిస్తున్న దళిత, గిరిజనుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి విజ్ఞప్తి చేశారు.

# ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి

- పాత ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టండి
- నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ భట్టి విక్రమార్క మల్లు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:**
ప్రాధాన్యత క్రమంలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో జరిగిన సాగునీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో వారు పలు అంశాలు చర్చించారు.

ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలని, AMRPలో ఐదవ పంపు ఏర్పాటు చేసుకునే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు పూర్తిగా స్టడీ చేసి గోదావరి నీటితో పాలేరు రిజర్వాయర్ ను పరిపుష్టం చేసే పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గోదావరి పరిధిలో బస్వాపూర్ మొదలు సింగూరు వరకు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఏదుల నుంచి వట్టెం - ఏదుల కాలువలు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు.

డిండి ఎత్తిపోతల పథకం పరిధిలో చివరి దశకు చేరుకున్న ప్రాజెక్టులను పూర్తి చేయడంపై అధికారులు దృష్టి సారించాలని ఇరువురు మంత్రులు ఆదేశించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో వివిధ ప్రాజెక్టుల కింద ఉన్న భూ సేకరణ, పాత ప్రాజెక్టుల నిర్వహణ, క్యాపిటల్ వర్క్స్ పై దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను ఆధునికరించుకోవడం, కాలువలకు లైనింగ్ ద్వారా ప్రాజెక్టుల జీవితకాలం పెరుగుతుందని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు.

గత పది సంవత్సరాల పాటు పరిపాలించిన వారు కేవలం ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి సారించి, రాష్ట్రంలో ఉన్న పాత ప్రాజెక్టుల నిర్వహణ అంశాన్ని గాలికి వదిలేయడంతో అవి ప్రమాదంలో పడే పరిస్థితి ఎదురైందని వివరించారు. పాత ప్రాజెక్టులను కాపాడుకునేం



దుకు మెయింటెనెన్స్ పనులు చేసుకుంటూనే, కేంద్ర నుంచి వివిధ పథకాల ద్వారా నిధులు రాబట్టేందుకు ఉన్న అవకాశాలను త్వరితగతిన పరిశీలించాలని మంత్రులు తెలిపారు.

సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక లీగల్ టీం ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని మీడియం, మైనర్ ప్రాజెక్టుల గేట్ల పరమతులు పూర్తి చేయాలని ఆదేశించారు. కాలువలను బలోపేతం చేసుకునే పనులపై దృష్టి పెట్టాలని సూచించారు.

గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు అడ్డగోలుగా ఎక్కువ వడ్డీ రేట్లు కు అప్పులు తేవడంతో ఆ భారం ప్రస్తుత ఖజానా నిర్వహణపై పడుతుందని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు 10% వడ్డీ రేటుకు అప్పులు తేగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ వడ్డీ రేట్లు 8 శాతానికి తగ్గించేందుకు అధికారులు మంచి ప్రయత్నం చేశారని మంత్రులు తెలిపారు. గృహ జ్యోతి పథకం కింద 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. ఈ పథకం నిర్వహణలో ఇబ్బందులు తలెత్తకుండా పౌర సరఫరాల శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు.

సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సాగునీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్య దాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ENC జనరల్ అనిల్, స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, R&R కమిషనర్ విజయ్ కృష్ణారెడ్డి, O &m ENC విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జనసేన ఆవిర్భావ దినోత్సవం

- అనంతరం ప్రాంగణం, పరిసరాలు శుభ్రం చేసే బాధ్యత మాదే
- ఫ్లెక్సీలు, జెండాలు కూడా తొలగిస్తాం
- సభా వేదిక నుంచి యువత, రైతు, మహిళ ప్రతినిధులకు మాట్లాడే అవకాశం
- కాకినాడ కంట్రోల్ రూంలో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**కాకినాడ, మహానాడు:** పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా ఈ నెల 14న జరగనున్న పార్టీ ఆవిర్భావ సభకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పార్టీ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా నభూతో న భవిష్యత్తు అన్న రీతిలో సభను నిర్వహిస్తున్నామని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు మొదలయ్యే ఈ సభ దాదాపు ఐదు గంటలపాటు సాగుతుందని చెప్పారు. మన భాష, యాస, సంస్కృతిని ప్రతిబింబించేలా కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేశామన్నారు. సభ పర్యవేక్షణ కోసం కాకినాడలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో ఆయన సోమవారం మీడియాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... సభను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడానికి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు జరుగు




తున్నాయి. సభకు ఏపీ, తెలంగాణ నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలిరానున్నారు. వారికి ఎటువంటి ఇక్కట్లు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా తిరుగు ప్రయాణంలో భోజనానికి ఇబ్బంది కలకుండా ముఖ్యమైన నాలుగు రహదారుల్లో భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నాం.

**యువతకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తాం**

ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభలో యువతకు మాట్లాడే అవకాశం కల్పించాలని మా పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆదేశించారు. అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందిస్తున్నాం. అదే విధంగా రైతు, మహిళ ప్రతినిధులు మాట్లాడతారు. కూటమి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై మా నాయకులు మాట్లాడతారు. పవన్ కల్యాణ్ పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, అభివృద్ధి కార్యక్రమాలపై దిశానిర్దేశం చేస్తారు.

**పారిశుద్ధ్యం కోసం ప్రత్యేక కమిటీ**

సభ పూర్తయిన అనంతరం పరిసరాలను శుభ్రం చేయడానికి ప్రత్యేక కమిటీ నియమించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగం ఇది. ఈ మేరకు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 25 మంది స్థానిక నాయకులతో కమిటీని నియమించాం. ఈ కమిటీ సభ ముగిసిన అనంతరం సభాప్రాంగణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తుంది. మా పార్టీ జెండాలు, ఫ్లెక్సీలే కాకుండా ఇతర పార్టీల జెండాలు కిందపడినా వాటిని జాగ్రత్తగా తొలగిస్తాయి. పర్యావరణ పరిరక్షణకు ఇలాంటి ఆలోచన భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ ఇంతవరకు చేయలేదు. మా పార్టీ మూల సిద్ధాంతాల్లో పర్యావరణాన్ని పరిరక్షించే మూల సిద్ధాంతం ఉంది. దానిని పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ముందుకు తీసుకెళ్తాం

**తోపుడు బండ్ల వారికి ఉపాధి కల్పించేలా వినూత్న ప్రయత్నం**

వాతావరణంలో మార్పులు కనబడుతున్నాయి. ఉష్ణోగ్రతలు అంతకంతకు పెరుగుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని సభకు తరలివచ్చే కార్యకర్తల కోసం మజ్జిగ, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నాం. వీటితో పాటు పుచ్చకాయ ముక్కలు ఉచితంగా అందిచేలా ప్రణాళిక చేస్తున్నాం. కార్యకర్తలకు ఎండ నుంచి ఉపశమనం కలిగించే విధంగా ఉచితంగా పుచ్చకాయ ముక్కలు అందించే విధంగా ప్రణాళిక రచిస్తున్నాం. ఇందుకు కాకినాడతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉండే తోపుడు బండ్ల వారితో మాట్లాడుతున్నాం. వారికి అందుకయ్యే మొత్తాన్ని పార్టీ చెల్లిస్తుంది.

**75 సీసీ కెమెరాలతో నిఘా**

ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కల్యాణ్ ఈ సభకు హాజరవుతున్నందును ఆయన భద్రతాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోలీస్ డిపార్టుమెంట్ తీసుకుంటుంది. పార్టీ పరంగా మేం కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఇందుకోసం 75 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నాం. బందోబస్తు విషయంలో ఎక్కడ పొరపాట్లు జరగకుండా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నాం.

ఎస్వీఎస్ఎన్ వర్మ చాలా సీనియర్ నాయకులు, కూటమి భాగస్వామి పక్షంగా పిఠాపురంలో పవన్ కల్యాణ్ గెలుపు కోసం ఆయన కష్టపడ్డారు. జనసేన పార్టీ తరఫున వర్మకి న్యాయం జరగాలని మేము కోరుకుంటున్నాం. అయితే పదవులు అనేవి వాళ్ల పార్టీ అంతర్గత విషయమన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శాసనసభ్యులు పంతం నానాజీ, బొలిశెట్టి శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస, మాజీ శాసన సభ్యుడు పెండెం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

# కోడూరు బీచ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- రోడ్డును నిర్మించడంతో పాటు వాటర్ స్పోర్ట్స్, టూరిజం పార్కు ఏర్పాటు చేయాలి
- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- సానుకూలంగా స్పందించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి:** తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరు బీచ్ కు ఎంతో ప్రాధాన్యం ఉంది. వేళాంగిణి మాత చర్చి ఉండటంతో ప్రతి వారం వేలాదిగా పర్యాటకులు వస్తుంటారు. కోడూరు బీచ్‌కు సమీపంలోనే కృష్ణపట్నం పోర్టు, పవర్ ప్రాజెక్టులున్నాయి. పారిశ్రామిక ప్రాంతం కావడంతో వారమంతా పనిచేసిన కార్మికులు ఈ బీచ్‌కు వచ్చి సేదతీరుతుంటారు. నెల్లూరుతో పాటు వివిధ ప్రాంతాల నుంచి నిత్యం పర్యాటకుల రాకపోకలు జరుగుతుంటాయి. ఇప్పటికే బీచ్ లో ఉన్న రిసార్ట్స్ కు మంచి ఆదరణ లభిస్తోంది. బీచ్‌లో వాటర్ స్పోర్ట్స్, టూరిజం పార్కు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

మహాలక్ష్మి పురం నుంచి బీచ్‌కి వెళ్లే రోడ్డు దారుణంగా ఉంది. ఆ రోడ్డు నిర్మాణానికి రూ.3.50 కోట్లు అవసరమవుతాయి. నిధులు మంజూరు చేయాలని ఇప్పటికే పర్యాటక శాఖ మంత్రిని కోరాను..నేను కూడా నా వంతు ప్రయత్నం చేస్తున్నాను. కోడూరు బీచ్ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి.

## నేటి నుంచి ఎన్టీఆర్ వైద్య సేవా ఎంప్లాయిస్ డ్యూటీలు బంద్




**అమరావతి:** తమ సమస్యల పరిష్కారం కోసం ఏపీ వైద్యసేవ ఎంప్లాయీస్ ఈ రోజు నుంచి విధులు బహిష్కరించనున్నారు. దీర్ఘకాలంగా తమ డిమాండ్లు పరిష్కారం కావడం లేదని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ పరిధిలో పనిచేసే ఫీల్డ్ సిబ్బంది, వైద్యమిత్ర, టీం లీడర్స్, జిల్లా మేనేజర్, ఆఫీస్ అసోసియేట్స్, సీసీ కెమెరా మానిటర్ సిబ్బంది ఈ నెల 10, 17, 24 తేదీల్లో విధులు బహిష్కరించనున్నారు. దీంతో ఆస్పత్రుల్లో వైద్య సేవలకు అంతరాయం కలిగే ఛాన్సుంది.



సిద్దిపేటలోని పట్టణ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో.. మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తోముకుంట నరసారెడ్డి సమక్షంలో తెలంగాణ ఉద్యమకారుడు, సినీ నటుడు గుండు రవితేజ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.



సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నెల్లికంటి సత్యం. నామినేషన్ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీపీఐ నేతలు



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి అద్దంకి దయాకర్ దంపతులు.



గుంటూరు,కృష్ణ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రికార్డు విజయం సాధించిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేసిన టిడిపి యువనేత చిగురుపాటి నాని



ప్రధాని నరేంద్రమోదీని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ తన కుటుంబ సభ్యులతో కలిసిన దృశ్యం.

## బండి చొరవతో ఏపీ-తెలంగాణ బందీలకు విముక్తి

మొదటి పేజీ తరువాయి..

రెండు విమానాల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. తొలుత వీరిని థాయ్‌లాండ్‌లోని మై సోట్ పట్టణానికి తరలించిన అక్కడి అధికారులు అక్కడి విమానా శ్రయం నుంచి ఢిల్లీకి తరలిస్తున్నారు. సోమవారం 270 మందితో కూడిన తొలి విమానం థాయ్‌లాండ్‌లోని మై సోట్ నుంచి ఢిల్లీకి బయల్దేరింది. మంగళవారం మరో 270 మందితో రెండో విమానం ఇండియాకు రానుంది. ప్రస్తుతం వీరంతా మయన్మార్‌లోని మేవాడీ జిల్లాలో ఆర్మీ పరిరక్షణలో ఉన్నారు. వీరందరినీ మంగళవారం ఉదయం మయన్మార్ ఆర్మీ ట్రక్కుల్లో తొలుత థాయ్‌లాండ్‌లోని మైసోట్‌కు, అక్కడ ప్రత్యేక ఆర్మీ విమానంలో ఇండియాకు తీసుకురానున్నారు. వాస్తవానికి వీరంతా విదేశాల్లో ఉద్యోగాలు చేసేందుకు వెళ్లి అక్కడ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నారు. థాయ్‌లాండ్ కేంద్రంగా వీరందరికీ ఉద్యోగాలిప్పిస్తామని స్థానిక ఏజెంట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు ఆయా యువతకు ఆశ చూపారు. వారికి ఉద్యోగాలు ఖరారయ్యాయని నమ్మబలికిన ఏజెంట్లు థాయ్‌లాండ్‌తోపాటు పొరుగున్న కంబోడియా, లావోస్, మయన్మార్‌లలో పలు సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో వీరిని విక్రయించారు. అక్కడికి వెళ్లాక వారితో బలవంతంగా ఆన్‌లైన్ నేరాలు చేయిస్తున్నారు.

ఒకవేళ సైబర్ నేరాలు చేయకపోతే యువతీ, యువకులకు కరెంటు షాకులిచ్చి హింసిస్తారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం రంగపేట గ్రామానికి చెందిన మధుకర్‌రెడ్డి అనే యువకుడు ఇలాగే కొలువు కోసం వెళ్లి బందీగా మారిన విషయం మీడియాలో వచ్చింది. వెంటనే స్పందించిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ వారిని రప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. భారత విదేశాంగశాఖకు స్వయంగా లేఖ రాశారు. మయన్మార్, థాయ్‌లాండ్ దౌత్యకార్యాలయాలను అప్రమత్తం చేశారు. ఈ నేపథ్యంలో మయన్మార్ ప్రభుత్వం తన ఆర్మీని పంపి సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లలో బంధీలుగా ఉన్న భారతీయులను రక్షించింది. అనంతరం బండి సంజయ్ చొరవతో కేంద్రం వారందరినీ స్వదేశానికి రప్పిస్తుండటం గమనార్హం.

# బీసీలే అభివృద్ధే చంద్రబాబు శ్వాస... అభిలాష

- అసెంబ్లీలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- బడ్జెట్‌లో బీసీలకు అత్యధిక నిధుల కేటాయింపు
- బీసీలకు టీడీపీతోనే రాజకీయ ప్రాధాన్యం
- త్వరలో ఆర్యవైశ్య, క్షత్రియ, కమ్మ, రెడ్డి కో ఆపరేటి క్రెడిట్ సొసైటీల ఏర్పాటు
- హాస్టళ్ల విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం
- బీసీలను మోసగించిన జగన్
- 3 ఎమ్మెల్సీ పదవులు బడుగులకే కేటాయింపుపై మంత్రి సవిత హర్షం



**అమరావతి:** బీసీలే శ్వాస... వారి సంక్షేమమే ధ్యాస... వారి అభివృద్ధే ఆశ... ఇదే చంద్రబాబునాయుడు అభిలాష అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా బీసీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. సోమవారం బడ్జెట్‌పై చర్చ సందర్భంగా అసెంబ్లీలో మంత్రి సవిత మాట్లాడారు.

తమది బీసీల పక్షపాత ప్రభుత్వమన్నారు. బీసీల అభివృద్ధికి కోసం గతంలో ఎన్నడూలేనంతగా ప్రస్తుత బడ్జెట్ లో అత్యధికంగా రూ.33,878.45 కోట్ల నిధులు కేటాయించినందుకు సీఎం చంద్రబాబునాయుడికి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. చేపలు ఇవ్వడం కాదు...చేపలు ఎలా పట్టాలో నేర్పాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు.

దీనిలో భాగంగానే బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం ఆర్థిక సాయమందిస్తున్నామన్నారు. స్వయం ఉపాధి పథకాల అమలు చేస్తున్నామన్నారు. మినీ డెయిరీలు, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లు, జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓబీఎంఎంఎస్ ద్వారా మేదర, కుమ్మరి/శాలి వాహన కుల వృత్తులకు చెందిన వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. సముద్రంలో చేపల వేట విరామ సమయంలో రూ.20,000లు ఆర్థిక సహాయం అందజేయబోతున్నామన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

### బీసీలకు టీడీపీతోనే రాజకీయ ప్రాధాన్యం

సమాజానికి బీసీలు వెన్నెముకలాంటి వారని సీఎం చంద్రబాబునాయుడు భావన అని అన్నారు. వెనుకబడిన తరగతులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేస్తూ, పెద్దపీట వేస్తున్నారన్నారు. తన కేబినెట్ 8 మంది బీసీలను మంత్రులుగా నియమించారన్నారు. సీఎస్ సహా పలు కీలక పోస్టుల్లోనూ బీసీలకు ప్రాధాన్యమిచ్చారన్నారు.

చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రప్రభుత్వ తదుపరి చర్యకు సిఫార్సు చేశామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక సంస్థల్లో కూడా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### బీసీ బిడ్డల విద్యకు ప్రాధాన్యం

బీసీ బిడ్డల విద్య కోసం అధిక ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేశామన్నారు. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి వచ్చే విద్యా సంవత్సరం నుంచి సన్న బియ్యం వినియోగించనున్నామన్నారు. బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్సు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. గతేడాది 25 ఎంజేపీ స్కూళ్లో కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేశామన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఎంజేపీ స్కూళ్లో విద్యనందిస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వం చెల్లించకుండా మిగిల్చిన డైట్ ఛార్జీలను (రూ.76.38 కోట్లను) మా ప్రభుత్వం చెల్లించింది. వసతి గృహాల్లో ఎఫ్.ఆర్.ఎస్.(ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) అటెండెన్స్ విధానాన్ని ప్రవేశ పెట్టామన్నారు. వసతి గృహాల భవనాల్లో మరమ్మతులకు రూ.13.10 కోట్లు మంజూరు చేశామన్నారు. 56 మంది ఎమ్మెల్యేలు సొంత నిధులు వెచ్చించి తమ నియోజక వర్గాల్లోని బీసీ హాస్టళ్లను మరమ్మతులు చేసినందుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

విజయనగరం, కర్నూలు ఎంపీలు రూ.కోటి చొప్పున ఎంపీ ల్యాడ్స్ నుంచి హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేసిశారన్నారు. వసతి గృహాల్లోని పిల్లల మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహద పడేలా స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయబోతున్నామన్నారు.

### బీసీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్

త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ నిర్వహించినట్లు మంత్రి సవిత వెల్లడించారు. మహిళలు, ఇతరుల కోసం కూడా ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సివిల్ సర్వీసెస్ సిద్ధమయ్యే బీసీ అభ్యర్థులకు కూడా ఉచిత శిక్షణ అందజేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

### బీసీ, కాపు భవన్ల నిర్మాణానికి నిధులు మంజూరు

2014-19లో అప్పటి తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, కాపు భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ నిర్మాణాలను పక్కనపడేసిందన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన బీసీ, కాపు, మినీ కాపు కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.

### అక్రమ కేసులతో బీసీ నాయకుల వేధింపులు

గత ప్రభుత్వం బీసీలపైనా, ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులపైనా తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు పాల్పడిందని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. బీసీ నాయకులు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర వంటి ఎందరో బీసీ నాయకులను గత ప్రభుత్వం జైల్లో పెట్టిందన్నారు. 'చివరికి సీఎం చంద్రబాబునాయుడు సహా మిమ్మల్ని కూడా గత ప్రభుత్వం జైల్లో పెట్టింది' అని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుని ఉద్దేశించి మంత్రి తెలిపారు. 200 మందికిపైగా బీసీలు హత్యకు గురయ్యారని. 2600 మందికిపైగా అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు.

### బీసీలను మోసగించిన జగన్

ఒక్క ఛాన్స్ అంటూ బడుగు బలహీన వర్గాలతో ఓటేసుకుని అధికారంలోకి వచ్చిన జగన్ బీసీ బిడ్డలను అన్ని విధాలా అణగదొక్కారని మంత్రి సవిత మండిపడ్డారు. కరెంట్ ఛార్జీలు పెంచను అని చెప్పి 9 సార్లు కరెంట్ చార్జీలు పెంచారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగినా పట్టించుకోలేదన్నారు. జగన్ అసమర్థ పాలన కారణంగా ఇరిగేషన్ రంగం పడకేసిందని, రైతులు నష్టపోయారని, ఇలా రంగం చూసినా బీసీలే నష్టపోయారన్నారు.

### క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీల ఏర్పాటు

ముందు చూపుతో బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీని సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఆ సొసైటీ రూ.200 కోట్ల టర్నోవర్ తో కార్యకలాపాలు సాగిస్తోందని మంత్రి తెలిపారు. బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ తరహాలో ఆర్యవైశ్య, క్షత్రియ, కమ్మ, రెడ్డి సామాజిక వర్గాల కోసం కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు ఏర్పాటు చేయనున్నామన్నారు.

### బడుగులకు ఎమ్మెల్సీల పదవులపై కేటాయింపు మంత్రి హర్షం

5 ఎమ్మెల్సీల్లో టీడీపీకి దక్కిన మూడు ఎమ్మెల్సీలనూ బడుగులకు కేటాయించడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు చెందిన బీటీ నాయుడు, బీదా రవింద్రతో పాటు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కావలి గ్రీష్మకు ఎమ్మెల్సీలుగా ఇచ్చినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం చంద్రబాబునాయుడుకు ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందని మంత్రి సవిత తెలిపారు.

# రేవంత్ రెడ్డి బీజేపీ కోవర్టు

- రాహుల్ గాంధీ కూడా తెల్చుకోవాలి
- అమ్ముడుపోవడం రేవంత్ రెడ్డికి అలవాటు.
- రజతోత్సవం వేడుకల సందర్భంగా 14 ఏళ్ల పోరాటం, 10 ఏళ్ల పాలన రెండింటి మేళవింపు మా రజతోత్సవ వేడుకలు
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలోతన పాలన రెఫరండంగా నాకు ఓటు వేయండి అని అడిగాడు రేవంత్ రెడ్డి
- ప్రజలు చిత్తుచిత్తుగా ఓడగొట్టారు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి ఓటమికి రేవంత్ రెడ్డే కారణం
- బిజెపి టిడిపితో పొత్తులో ఉన్న పార్టీ, కాంగ్రెస్ పార్టీకి బాబును అడిగే ధైర్యం లేదు
- వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం ఏర్పాట్లను, స్థలాన్ని పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి హరీష్ రావు



**వరంగల్:** గుజరాత్‌లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ లో మోడీ కోవర్టులు ఉన్నారు అని అన్నాడు. దీనికి బలం కలిగిస్తూ రేవంత్ రెడ్డి మోడీ మంచోడు, కిషన్ రెడ్డి చెడ్డోడు అని అన్నాడు. రాహుల్ గాంధీ కూడా తెల్చుకోవాలి. తెలంగాణలో కూడా బిజెపి కోవర్టులు ఉన్నారు.

మోడీకి భయపడి దగ్గరుండి బీజేపీకి గిఫ్టుగా గెలిపించాడు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బడే భాయ్ కోసం చోటే భాయ్ తోఫా ఇచ్చాడు. పిసిసి అధ్యక్షునిగా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు హుజురాబాద్, దుబ్బాక, మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోయింది. అమ్ముడుపోవడం రేవంత్ రెడ్డికి అలవాటు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలోతన పాలన రెఫరండంగా నాకు ఓటు వేయండి అని అడిగాడు రేవంత్ రెడ్డి. ప్రజలు చిత్తుచిత్తుగా ఓడగొట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి ఓటమికి రేవంత్ రెడ్డే కారణం. రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో డీకే అరుణను రేవంత్ రెడ్డి గెలిపించాడు.

ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ లో రజతోత్సవ సభను నిర్వహించాలని పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీకి, ఉద్యమానికి వరంగల్ నగరానికి విడదీయరాని అనుబంధం ఉంది. ఈరోజు తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకమైన ప్రాధాన్యత కలిగిన రోజు, మిలియన్ మార్చ్ జరిగిన రోజు. పదేండ్ల కేసీఆర్ పాలన దేశానికే దిక్సూచిగా నిలిచింది. కేసీఆర్ ప్రారంభించిన మిషన్ భగీరథ దేశానికి ఆదర్శంగా నిలిచింది. రైతుబంధు పథకం జాతీయ స్థాయిలో పీఎం కిసాన్ పథకానికి ప్రేరణనిచ్చింది. దేశంలో అత్యంత ఎక్కువ వరి ధాన్యం పండించే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దారు. మిషన్ కాకతీయ కింద చెరువుల్లో పూడికలు తీసి ప్రాజెక్టుతో అనుసంధానం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయలేదు. ఉచిత బస్సు ఒకటే ఇచ్చి మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న 2500 ఎగ్గొట్టారు. రైతుబంధు అన్నారు, 2 లక్షల రుణమాఫీ అన్నారు, అమలు చేయలేదు.

ఇచ్చిన హామీల అమలు చేయని చరిత్ర కాంగ్రెస్ ది అయితే, హామీ ఇవ్వకపోయినా 13 లక్షల మంది పేదింటి ఆడపిల్లలకు 11,000 కోట్లు ఖర్చుపెట్టి కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేసిన ఘనత కేసీఆర్‌ది.

రైతుబంధు, రైతు బీమా, ఉచిత చేప పిల్లల పంపిణీ, ఉచిత గొర్రెల పంపిణీ, కేసీఆర్ కిట్టు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టు, కంటి వెలుగు, అమ్మ ఒడి హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం ఇలా అనేక పథకాలు చెప్పకపోయినా అమలు చేశాం.


రాజకీయాల్లో గెలుపోటములు ఉంటాయి, ఒడిదుడుకులు ఉంటాయి. రజితోత్సవ వేడుకల సందర్భంగా 14 ఏళ్ల పోరాటం, 10 ఏళ్ల పాలన రెండింటి మేళవింపు మా రజతోత్సవ వేడుకలు. ఈ వేడుకలు ఏడాది పాటు జరపాలని పార్టీ నిర్ణయించింది. వరంగల్‌లో ఈ వేడుకలు ప్రారంభమవుతాయి. తెలంగాణ ప్రసవించిన బిడ్డ బిఆర్ఎస్ పార్టీ. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి బనకచర్ల నుండి గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించకపోతే ప్రశ్నించింది బిఆర్ఎస్ పార్టీ.

తెలంగాణలో కట్టే ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు చేయకుండా గోదావరి జలాలను ఎలా తరలించకపోతారని ఆంధ్రప్రదేశ్ ని నిలదీసింది బిఆర్ఎస్ పార్టీ. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మౌనంగా ఉన్నాయి. బిజెపి టిడిపితో పొత్తులో ఉన్న పార్టీ, కాంగ్రెస్ పార్టీ కి బాబును అడిగే ధైర్యం లేదు. ప్రజల పక్షాన నిజాయితీగా ధైర్యంగా నిలబడే శక్తి ఉన్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ మాత్రమే.

నా ఎత్తు గురించి మాట్లాడి బాడీ బాడీ షేమింగ్ చేశారు రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క. వారిలా ఎత్తు గురించి మాట్లాడను. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపాలని పోరాడిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు విషయంలో ఉత్తంకుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి పెదవులు మూసుకుంటే 42 రోజులు అసెంబ్లీని స్తంభింపజేసింది బిఆర్ఎస్ పార్టీ. రాష్ట్రంలో ఆరుగురితో మంత్రి పదవులకు రాజీనామా చేయించి కొట్లాడిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ.

# రిలయన్స్ సంస్థకు 2600 ఎకరాలు అవసరమా?

- పరిశ్రమలకు కేటాయించిన భూములు ఏళ్ల తరబడి ఖాళీగా ఉండటం బాధాకరం
- ప్రతి సెజ్ లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసి రైతుల త్యాగానికి సార్ధకత చేకూర్చాలని కోరుతున్నాం
- నైపుణ్యం కలిగిన విద్యావంతులెందరో మన ప్రాంతంలోనే ఉన్నారు..వారందరికీ ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పించాలి
- అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**అమరావతి:** ముత్తుకూరు మండలం కృష్ణపట్నం వద్ద పవర్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం 2008లో 2600 ఎకరాల భూమిని రిలయన్స్ సంస్థకు అప్పగించారు. 2008 నుంచి ఆ భూములు ఖాళీగానే ఉన్నాయి. ఎకరాకు రూ.30 వేలు లెక్కన వేసుకున్నా ఏడాదికి రూ.9 కోట్లు ఆదాయం పోయింది. ఇండస్ట్రీయల్ పాలసీ ప్రకారం భూములు కేటాయించిన తర్వాత రెండేళ్లలో పరిశ్రమ కార్యకలాపాలు ప్రారంభం కావాలి.

రెండేళ్లు కాకపోయినా నాలుగేళ్లకైనా ప్రారంభించవచ్చు. అలా కాకుండా ఏళ్ల తరబడి భూములను బీడుగా పెట్టి రైతులు, రైతు కూలీలను పనులు లేకుండా పస్తులు పెట్టడం దురదృష్టకరం. అప్పట్లో ఎకరాకు రూ.3 లక్షల పరిహారం ఇస్తామంటే మేం ఒప్పుకోలేదు..నేను ఓడిపోయి ప్రతిపక్షంలో ఉన్నా రైతులకు అండగా నిలిచి ఎకరాకు రూ.7 లక్షల నుంచి రూ.7.70 లక్షలు ఇప్పించాం. అప్పట్లో రూ.7 లక్షలకు శంషాబాద్ ప్రాంతంలో వస్తుందని ఆయా కంపెనీల ప్రతినిధులు అభ్యంతరం తెలిపినా మేం రాజీపడలేదు. పోరాటం సాగించి ఆ రోజుల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించాం. 2029 నాటికి రూ.20 వేల కోట్లతో రెండు యూనిట్లు పెడతామని ఇప్పుడు రిలయన్స్ సంస్థ ముందుకొచ్చిందంటున్నారు. ఒక్కో యూనిట్ లో 800 నుంచి 1000 మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయంటున్నారు.

ఆ ఉద్యోగాలను కూడా స్థానికులకే ఇవ్వాలని కోరుతున్నాను. నైపుణ్యం కలిగిన వారు మన ప్రాంతంలోనే ఎందరో ఉన్నారు. 2600 ఎకరాల భూమి అంతా తమకు అవసరమని రిలయన్స్ సంస్థ చెబుతోంది. ఆ కంపెనీ పెట్టే పరిశ్రమలకు అంత భూమి అవసరం ఉందా..అనే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలి. మిగిలిన భూములను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి ఇతర పరిశ్రమలకు అప్పగించాలి.

రిలయన్స్ సంస్థకు కేటాయించిన భూములే కాదు..జిల్లాలో ఇంకా వేలాది ఎకరాల భూములు ఖాళీగా ఉన్నాయి. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పెన్నార్ డెల్టాలోని 2700 ఎకరాలతో రాచర్లపాడు వద్ద కిసాన్ సెజ్ ఏర్పాటు చేశారు. కృష్ణపట్నం సెజ్ లో 7 వేల ఎకరాలు, మేనకూరు సెజ్ లోనూ ఇంకా భూములు ఖాళీగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక 10 ఎకరాల నుంచి 1000 ఎకరాల వరకు ఎంత భూమి ఉన్నా సేకరించి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం శుభపరిణామం. ఇప్పటికే ఖాళీగా ఉన్న వేలాది ఎకరాల భూములను ఉపయోగంలోకి తీసుకొచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 11, మార్చి 2025 ‖







ఎమ్మెల్యేల కోటాలో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపికైన బీటీ నాయుడు , బీద రవిచంద్ర యాదవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీటీ నాయుడు, రవిచంద్రకు సీఎం అభినందనలు తెలిపారు.

## 12న 'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం

- ఫీజు రీఇంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల - ప్రైవేటీకరణపై ప్రభుత్వం దిగివచ్చేవరకూ పోరాడదాం
- యూనివర్శిటీల లోపల లేదా బయట యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ
- 12న అన్ని యూనివర్శిటీల నుంచి పెద్ద ఎత్తున ర్యాలీలు
- అన్ని సంఘాలను కలుపుకుని యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు, విద్యార్థి, యువజన విభాగం నేతలతో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి టెలికాన్ఫరెన్స్
- టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న 13 యూనివర్శిటీల విద్యార్థి నాయకులు, మేధావులు, విద్యారంగ ప్రముఖులు



**తాడేపల్లి:** ఈనెల 12న చేపట్టిన 'యువత పోరు' ద్వారా రాష్ట్రంలో యువతను, నిరుద్యోగులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని నిలదీయాలని వైయస్‌ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. యువత పోరు నిరసన కార్యక్రమంపై తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శులు, రీజనల్ కోఆర్డినేటర్లు, విద్యార్థి, యువజన విభాగం నేతలు, 13 యూనివర్శిటీల విద్యార్థి నాయకులు, మేధావులు, విద్యారంగ ప్రముఖులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు, యువతను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైయస్ జగన్ గారు యువత పోరు కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఫీజు రీఇంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వం దిగివచ్చేవరకూ పోరాడదాం.

జిల్లా కేంద్రాల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయా వర్గాల ప్రజలు సంయుక్తంగా ర్యాలీగా జిల్లా కలెక్టర్‌కు మెమోరాండంను సమర్పించాలి. ఇందుకు సంబంధించి యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేయాలి, రాష్ట్రంలోని 13 యూనివర్శిటీల నుంచి వీలైనంతమంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి, రేపు యూనివర్శిటీల లోపల లేదా బయట యువత పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి వారందరికీ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను ఎలా నిర్వీర్యం చేసిందో వివరించాలి.

వైయస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో విద్యా వ్యవస్థ ఎలా ఉంది, ఆ తర్వాత విద్యార్థి, యువత ఎలా నష్టపోయిందనే అంశాలు వారికి వివరించాలి. అనంతరం 12న జరిగే యువత పోరు నిరసన కార్యక్రమంలో అన్ని యూనివర్శిటీలు, కాలేజీల నుంచి విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి వారి డిమాండ్‌లు వినిపించాలి. ఈ నిరసన కార్యక్రమం విజయవంతమైనప్పుడే ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగి వారి సమస్యలు పరిష్కారమవుతాయి, కావున వైఎస్సార్‌సీపీ విద్యార్థి, యువజన విభాగాలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏమన్నారంటే... యువత పోరు కార్యక్రమం కూటమి ప్రభుత్వం చెంప చెల్లుమనిపించేలా ఉండాలి, విద్యార్థి, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ఇందుకు అవసరమైతే రాష్ట్రస్థాయి నాయకుల సహకారం కూడా అందుబాటులో ఉంటుందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి, యువజన విభాగాల నాయకులకు సూచించారు.

## చరిత్రలో నిలిచేలా 'జనసేన' ఆవిర్భావ సభ ఏర్పాట్లు

- 14న జరిగే సభకు అంతా సమాయత్తం
- పండుగ వాతావరణంలో పిఠాపురం
- జనసైనికుల్లో ఫుల్ జోష్..




**అమరావతి:** అందరి చూపు పిఠాపురం వైపే కనిపిస్తుంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ ఆవిర్భవించి ఈ నెల 14కు 11 ఏళ్లు పూర్తి కానుంది. ఈ క్రమంలో పవన్ ను ఎమ్మెల్యేగా గెలిపించిన పిఠాపురం ప్రజల సమక్షంలో ఈ నెల 14న జనసేన ఆవిర్భావ వేడుకలు జరగనున్న సంగతి తెలిసిందే. పార్టీ అధికారంలోకి వచ్చాక మొట్టమొదటి కార్యక్రమం కావడంతో జనసేన ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవంగా జరిపేందుకు పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఆమేరకు

ఆవిర్భావ సభ ఏర్పాట్లను ముమ్మరం చేసింది.

ఇందుకోసం పిఠాపురం పరిధిలోని చిత్రాడ ఆవిర్భావ వేడకలకు వేదికగా నిలిచింది.

పవన్ కళ్యాణ్ ఆదేశాలతో..:

జనసేన ఆవిర్భావ వేడుకలకు సంబంధించి పార్టీలోని దాదాపుగా ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేస్తూ సాగుతున్న తీరు ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇప్పటికే పార్టీ ఆవిర్భావ సభ నిర్వహణకు సంబంధించిన పలు కమిటీలను పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అందుబాటులోకి వస్తున్న మరింత మంది నేతలను ఆయా కమిటీల్లోకి జత చేస్తూ సాగుతున్నారు.

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ సారథ్యంలో ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ అయితే ఈ ఏర్పట్లలో నిండా మునిగిపోయారు. సభ ఏర్పాట్లకు సంబంధించి జరుగుతున్న ప్రతి చిన్న పనిని కూడా ఆయన దగ్గరుండి మరీ చూసుకుంటున్నారు. పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు, కింది స్థాయి కార్యకర్తలు అంతా ఈ ఏర్పాట్లలోనూ మునిగిపోయారు. ఫలితంగా పిఠాపురంలో పండుగ వాతావరణం నెలకొంది.

### ఊరూరా జనసైనికుల జోష్:

జనసేన ఆవిర్భావ సభ నేపథ్యంలో ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాలలో జనసేన ఫ్లెక్సీలు, జెండాలు వారం ముందు నుంచే రెపరెపలాడుతున్నాయి. పార్టీ అధినేతలు, ద్వితీయ శ్రేణినేతలు, జనసైనికులతో చిత్రాడ ప్రాంగణం సందడిగా మారింది. సాధారణ కార్యకర్తల నుంచి సీనియర్ నేతల వరకూ అందరిలో ఆవిర్భావ సభ జోష్ కనిపిస్తోంది.

### కాకినాడలో కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ:

తాజాగా శనివారం జనసేన ఆవిర్భావ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను నిత్యం పర్యవేక్షించేందుకు ఏకంగా కంట్రోల్ రూం అందుబాటులోకి వచ్చింది. పిఠాపురంలో ఈ కంట్రోల్ రూంను నాదెండ్లతో కలిసి ఉదయ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ ఏర్పాట్ల తీరు చూస్తుంటే.. నిజంగానే జనసేన ఆవిర్భావ వేడకలు ఏ రేంజిలో జరుగుతాయన్న అంశం అసలు ఊహకే అందట్లేదు. ఎన్నికల్లో జనసేన 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించడం, పవన్ చట్టసభల్లోకి అడుగుపెట్టడతోనే డిప్యూటీ సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తీరుతో పార్టీ శ్రేణులు ఉరిమే ఉత్సాహంతో ఉన్నారు. ఫలితంగా ఈ సభకు 10 లక్షలకు మించిన జనం హాజరైనా ఆశ్చర్యపోవాల్సిన పని లేదన్న వాదన వినిపిస్తోంది.

### ఇంటింటికి ఆహ్వానం:

పిఠాపురం వేదికగా జనసేన పార్టీ ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు కసరత్తు చేస్తున్నాయి. 12వ ఆవిర్భావ సభకు మహిళలను ఆహ్వానించేందుకు ఆ పార్టీ నేతలు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఆడపడుచులను ఆహ్వానించేలా ప్రత్యేకంగా రూపొందించిన బొట్టు స్టిక్కర్లతో కూడిన ఆహ్వాన పత్రికను పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ కాకినాడ కంట్రోల్ రూమ్లో ఆవిష్కరించారు. పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తరఫున ఆడపడుచులను ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి సభకు ఆహ్వానించేలా పార్టీ వీరమహిళ విభాగానికి చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా పార్టీ అధిష్టానం దిశానిర్దేశం చేసింది.

## రాజధానిలో భూములు పొందిన 13 సంస్థలకు కేటాయింపులు రద్దు

- మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం
- మంత్రి పయ్యావుల కేశవ్



**అమరావతి:** రాజధానిలో గతంలో భూములు పొందిన 13 సంస్థలకు ఆయా కేటాయింపులు రద్దు చేస్తూ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది..వివిధ కారణాలతో కేటాయింపులు రద్దునకు సబ్ కమిటీ ఆమోద ముద్ర వేసింది...అమరావతిలో సంస్థలకు భూముల కేటాయింపులకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం సమావేశం సచివాలయంలో జరిగింది.

రెండో బ్లాక్ లోని మొదటి అంస్థులో జరిగిన ఈ సమావేశానికి మంత్రులు పొంగూరు నారాయణ,పయ్యావుల కేశవ్,కందుల దుర్గేష్,కొల్లు రవీంద్ర,టీజీ భరత్ తో పాటు మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్,సీఆర్డీఏ కమీషనర్ కన్నబాబు, ఇతర అధికారులు హాజరయ్యారు..2014-19 మధ్య కాలంలో అమరావతిలో భూములు కేటాయించిన సంస్థల విషయంలో కొన్ని మార్పులు చేర్పులు చేస్తూ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది.

ఈ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులు నారాయణ,పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. అమరావతిలో గతంలో 131 సంస్థలకు భూములు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు... వీటిలో 31 సంస్థలకు గతంలో చేసిన కేటాయింపులు కొనసాగించాలని నిర్ణయించామన్నారు. మరో రెండు సంస్థలకు గతంలో ఇచ్చిన చోట కాకుండా వేరొక చోట కేటాయింపులు చేస్తూ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు..ఇక 16 సంస్థలకు గతంలో కేటాయింపులు చేసిన విస్తీర్ణంలో మార్పులు చేయడంతో పాటు వేరొక ప్రాంతాల్లో కేటాయింపులు చేస్తున్నామన్నారు.. ఇక 13 సంస్థలకు వివిధ కారణాలతో భూకేటాయింపులు రద్దుకు సబ్ కమిటీ అంగీకారం తెలిపిందని మంత్రి చెప్పారు.

వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపుతో మూడు ముక్కలాట ఆడి రాజధానిని పక్కన పడేసింది..అప్పట్లోనే 43 వేల కోట్లకు విలువైన పనులకు టెండర్లు పిలిచి 9 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేసామన్నారు...అయితే వైసీపీ కక్ష సాధింపుతో అమరావతిపై మూడు ముక్కలాట ఆడింది...కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడానికి 8 నెలలు పట్టింది.

48 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచి ఇప్పటికే ఏజెన్సీలను ఎంపిక చేసాం.సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం పొందగానే ఆయా సంస్థలతో సీఆర్డీఏ అగ్రిమెంట్లు చేసుకుంటుంది...ఆ వెంటనే రెండు మూడు రోజుల్లో అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు మంత్రి నారాయణ..ఎన్నికల కోడ్ ఉండటంతో టెండర్ల ప్రక్రియ ఆలస్యం అయిందని మరోసారి స్పష్టం చేసారు మంత్రి.

### భూముల అమ్మకం ద్వారానే అమరావతి నిర్మాణం: పయ్యావుల కేశవ్.

రాజధాని కోసం ప్రజల సొమ్ము ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదని మంత్రి కేశవ్ తెలిపారు.భూముల అమ్మకాలతో మాత్రమే అమరావతి నిర్మాణం జరుగుతుందని...ఖజానాపై భారం లేకుండా సీఎం చంద్రబాబు మంచి మోడల్ డిజైన్ చేసారని చెప్పారు...గతంలో అమరావతి కోసం జగన్ లక్ష కోట్లు కావాలని ప్రజలను తప్పుదోవ పట్టించారని...లక్ష కోట్లు అవసరం లేకుండానే రాజధాని నిర్మిస్తున్నామని మంత్రి పయ్యావుల అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలను మభ్య పెట్టి వారితో ఆడుకున్నారని ఎద్దేవా చేసారు.

## వర్గీకరణ ఘనత రేవంత్‌దే

- దేశ చరిత్రలో ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్న మొదటి సీఎం రేవంత్ రెడ్డి
- కులగణన చేయడానికి ఎవరు సాహసించలేదు
- 15 ఏళ్ల నుంచి మమునూరు ఎయిర్పోర్ట్ పెండింగ్ లోనే ఉంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో సాధించి చూపించారు
- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



**ఢిల్లీ:** కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. 15 ఏళ్ల నుండి పెండింగ్ ఉన్న మమునూరు ఎయిర్పోర్ట్ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో సాధించి చూపించారని తెలిపారు. మామునూరు ఎయిర్పోర్టు విస్తరణకు అవసరమైన 256 ఎకరాల భూ సేకరణకు 205 కోట్లు విడుదల చేస్తూ తెలంగాణ ప్రభుత్వం గతంలోనే జీవో విడుదల చేసిందని పేర్కొన్నారు.

ఎయిర్ పోర్టు కట్టడానికి సంబంధించి డిజైన్లతో కూడిన డీపీఆర్ సిద్ధం చేయాలని ఎయిర్పోర్టు అథారిటీకి రోడ్లు, భవనాల శాఖ లేఖ రాసిందన్నారు. మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్చలు జరిపి ఇటీవల నో అబ్జక్షన్ లెటర్ తీసుకొచ్చారన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్స్, ఇతర పారిశ్రామిక అభివృద్ధి కి మమునూరు ఎయిర్పోర్ట్ ఎంతగానో ఉపయోగపడనుందని తెలిపారు.

రెండు మూడేళ్లలో వరంగల్ ప్రజలకు ఏర్పోర్ట్ అందుబాటులోకి వస్తుందని ఎంపీ అన్నారు. మాటల్లో చెప్పడం కాదు, చేతల్లో చేసి చూపించిన రాష్ట్ర గౌరవ సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారికి ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య కృతజ్ఞతలు తెలియజేశారు. దేశ చరిత్రలోనే ఎస్సి వర్గీకరణ కు సానుకూలంగా నిర్ణయం తీసుకున్న మొదటి సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. కులగణన చేయడానికి ఎవరు సహసించలేదని, అలాంటి సాహసోపేతమైన అంశాన్ని గౌరవ సీఎం రేవంత్ రెడ్డి పూర్తిచేశారన్నరు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వెల్లడించారు.

ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందను స్పష్టం చేశారు. మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను అందుబాటులో తీసుకొచ్చి అందిస్తున్న ఘనత సీఎందని అన్నారు.

కాజీపేట డివిజన్ సహా రైల్వే పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ని కోరినట్లు తెలిపారు. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. పేద పిల్లల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 11 వేల కోట్లను మంజూరు చేసిందన్నారు. 55 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో స్కూల్‌కు 200 కోట్లు చొప్పు పరిపాలన అనుమతులను మంజూరు చేసిందన్నారు. ఫెజ్ 1లో తన పార్లమెంట్ పరిధిలో నాలుగు నుండి ఐదు పాఠశాలలు మంజూరు రావడం జరిగిందని పేర్కొన్నారు.

## ప్రకృతి వ్యవసాయానికి ఏపీని చిరునామాగా మారుస్తాం

మొదటి పేజీ తరువాయి..

మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంది. క్యాన్సర్ వస్తే డాక్టర్ వైద్యం చేస్తారు...రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. రానున్న నాలుగేళ్లలో 50 లక్షల ఎకరాలకు ప్రకృతి సేద్యం విస్తరిస్తాం. ప్రకృతి వ్యవసాయానికి చిరునామాగా ఏపీని మార్చుతాం. మన దేశంలో ఉన్నంత బోధనా సౌకర్యం ఏ దేశంలోనూ లేదు. కొంతమంది ఇంగ్లీష్ గురించి మాట్లాడుతున్నారు. కమ్యునికేషన్‌కు మాత్రమే ఇంగ్లీష్ భాష పని చేస్తుంది. మాతృభాషలో చదువుకుంటేనే జ్ఞానం వస్తుంది. పుస్తకం చదవడం, జ్ఞానాన్ని పెంచుకోవడం చాలా అవసరం. జ్ఞానాన్ని పెంచుకుంటే అవకాశాలు మెండుగా లభిస్తాయి' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కాన్సర్ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడు




రచించిన మంటాడు టు మ్యాన్ హ్యాటన్ గ్రంథావిష్కరణ విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హొటల్ జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు.

### దత్తాత్రేయుడు తెలుగువారు కావడం గర్వకారణం

మారుమూల గ్రామమైన మంటాడలో పుట్టి ప్రపంచాన్నే మెప్పించి, ప్రపంచానికే సేవలందించిన దత్తాత్రేయుడు మన తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణం. ఆయన అదృష్టంతోపైకి రాలేదు. ప్రగాఢమైన సంకల్పంతో అంచంచలమైన విశ్వాసంతో ముందుకెళ్లారు. ఎన్టీఆర్ ఇదే జిల్లాలో సాధారణ కుటుంబంలో పుట్టి ఇలాంటి వ్యక్తి మళ్లీ పుడుతారా అనే స్థాయికి వచ్చారంటే అదొక చరిత్ర. ఒక్కోసారి ఒక్కొక్కరి జీవితంలో మలుపు తిరుగుతుంది..దాన్ని అందిపుచ్చుకుంటే ఏ స్థాయికైనా వెళ్తారు. దత్తాత్రేయుడు కుటుంబం వృత్తిలో ఉంటూ సేవలందిస్తున్నారు. వైద్య రంగంలో ఎన్నో అవార్డులు పొందారు. 50 ఏళ్ల పాటు క్యాన్సర్ వ్యాధికి సుధీర్ఘంగా సేవలందించారు. మా అత్త బసవతారకం క్యాన్సర్ బారిన పడితే మా కుటుంబం అంతా బాధలో ఉన్నాం. అప్పట్లో దేశంలో రెండు ఆసుపత్రులు మాత్రమే ఉన్నాయి. అప్పటికే అమెరికాలో చికిత్స అందిస్తున్న దత్తాత్రేయుడు వద్దకు వెళ్లి చికిత్స తీసుకున్నారు. సీఎం భార్యగా డబ్బులు పెట్టుకుని వైద్యం కోసం అమెరికా వచ్చాను, ఇలా ఎంతమందని ఇక్కడికి రాగలగుతారు అని బసవతారకం అన్నారు.

ప్రజలకు అవసరమైన ఒక క్యాన్సర్ ఆసుపత్రి పెడితే బాగుంటుందని అన్నారు. అప్పట్లో ఎన్టీఆర్ దత్రాత్రేయుడితో మాట్లాడి 7 ఎకరాలు భూమి




కేటాయించారు. బసవతారకం చనిపోయాక ఆసుపత్రి పనులు నిలిచిపోయాయి. మళ్లీ నేను ముఖ్యమంత్రి అయ్యా పనులు చేపట్టి బసవతారకం ఆసుపత్రిని ప్రారంభించాం. హైదరాబాద్‌లో ఉన్న ఆసుపత్రి బాగుంది..అమరావతిలో కూడా పెట్టండని దత్తాత్రేయుడు సంకల్పించారు. అమరావతిలో కూడా బసవతారకం ఆసుపత్రికి స్థలం కేటాయించాం. దత్తాత్రేయుడుకు చికిత్స అందించడం వల్ల వచ్చిన అవార్డులు కంటే వైద్యం తీసుకున్న పేషెంట్ల నుంచి వచ్చిన అభినందనలే పెద్ద అవార్డుగా భావిస్తారు.' అని అన్నారు.

### ప్రభుత్వ సలహాదారుగా దత్తాత్రేయుడు

'క్యాన్సర్ వచ్చిందంటే పేషెంట్లు సగం చనిపోతారు. ఆర్థికంగా



చితికిపోయే పరిస్థితి వస్తుంది. క్యాన్సర్‌లో ఇండియా 3వ స్థానంలో ఉంది. దేశంలో ఏటా 13 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతుండగా 9 లక్షల మంది వరకు చనిపోతున్నారు. ఏపీలో ఏటా 70 వేలమంది క్యాన్సర్ బారిన పడి 40 వేల మంది చనిపోతున్నారు. అందుకే రెగ్యులర్ స్క్రీనింగ్ పరీక్షలు ఇంటింటికీ వెళ్లి చేస్తున్నాం. దీని కోసం రూ.624 కోట్లు కేటాయించాం.

4.09 కోట్ల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 1.49 మందికి పూర్తి చేశాం. ఇందులో 56,851 మంది క్యాన్సర్ అనుమానితులుగా గుర్తించాం. 2 కోట్ల మందికి బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు టార్గెట్ పెట్టుకోగా ఇప్పటి వరకు 77.53 లక్షల మందికి పరీక్షలు పూర్తి చేశాం. వీరిలో వీరిలో 33 వేల మంది అనుమానితులుగా ఉన్నారు. వ్యాధి నిర్ధారతను ముందుగా తెలుసుకుంటే క్యాన్సర్ నుంచి బయటపడొచ్చు.

దత్తాత్రేయుడు వద్దకు ఎన్నో పెద్ద యూనివర్సిటీల వారు వచ్చి వైద్యం గురించి నేర్చుకునే పరిస్థితికి వచ్చారు. జన్మభూమిని చూసిన తర్వాత పులకించి ఇక్కడే ఆయన రాసిన గ్రంథం విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. దత్తాత్రేయుడుని క్యాన్సర్‌పై ప్రభుత్వ సలహాదారుగా తీసుకుంటున్నాం.' అని సభలో ప్రకటించారు.

### ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది

రైతు వెంకటేశ్వరావు తృణ దాణ్యాల ప్రాధాన్యం, ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలు, ప్రకృతి వ్యవసాయం ఎలా చేయాలి, భూతాపం ఎలా తగ్గించాలి వంటి అంశాలపై అనేక పుస్తకాలు రాశారు. దావోస్ పర్యటనలో అందరూ భూతాపం, వాతావరణ మార్పు వంటి వాటిపై మాట్లాడారు. దీంతో గ్రీన్ ఎనర్జీ, పచ్చదనం పెంచడం, ప్రకృతి




వ్యవసాయం వంటివి మార్గం అని చర్చ ప్రారంభమైంది.

అప్పుడు సుభాష్ పాలేకర్‌ను రాష్ట్రానికి పిలిపించి రైతులకు శిక్షణ అందించి ప్రకృతి వ్యవసాయానికి ప్రచారం కల్పించాం. ప్రపంచంలోనే ఎక్కడా ఇంత పెద్ద ఎత్తున ప్రకృతి వ్యవసాయ సాగు లేదు. అప్పట్లో ఐటీ, ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నాం. క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. డీప్ టెక్నాలజీ ఎలా వాడాలి, ఎలా రీసెర్చ్ చేయాలి, క్వాంటమ్ కంప్యూటింగ్ ఎలా రావాలనే దానిపై వర్కవుట్ చేస్తున్నాం.

### పూల బుకేలు కాదు...పుస్తకాలు తీసుకురండి

పంజాబ్ వాళ్లు ఎక్కువగా దేశాన్ని రక్షించడానికి సైన్యంలో పనిచేస్తారు. దేశానికి అన్నం పెట్టిన రాష్ట్రం పంజాబ్. కానీ ఆ రాష్ట్రంలో ఎక్కవగా వ్యవసాయంలో మందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగారు. చికిత్స కోసం ఢిల్లీకి వెళ్తున్నారు. పుట్టిన భూమికి సేవలందించడానికి ముందుకొచ్చిన దత్తాత్రేయుడుని అభినందిస్తున్నా. వెల్తీ, హెల్దీ, హ్యాపీ రాష్ట్రంగా ఏపీ ఉండాలి. డబ్బులుండాలి, ఆరోగ్యం ఉండాలి, ఆనందం ఉండాలి.

ప్రపంచంలో ఎక్కడ టాలెంట్ ఉన్నా, టెక్నాలజీ ఉన్నా రాష్ట్రానికి తీసుకొస్తా. దత్తాత్రేయుడుకు నేను ఇచ్చింది పదవి కాదు...బాధ్యత. ఆయన వల్ల కొన్ని లక్షల మందికి క్యాన్సర్ రాకుండా కాపాడుకేనే అవకాశం వస్తుంది. నన్ను కలవడానికి వచ్చే వారు పూలబుకేలు కాకుండా పుస్తకం తీసుకురావాలనే చెప్తున్నా. మనం ఖర్చు చేసే ప్రతిపైసా పేదలకు ఉపయోగపడాలి.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 11, మార్చి 2025 ||


# మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి ఫరూక్



**అమరావతి, మహానాడు:** రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో మంత్రి ఫరూక్ మాట్లాడారు. దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా మైనార్టీల సంక్షేమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచే టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భారీ ఎత్తున నిధులను కేటాయించినట్లు తెలిపారు.

గత ఏడాది బడ్జెట్ కంటే ప్రస్తుత ఏడాది బడ్జెట్లో మైనార్టీల సంక్షేమం కోసం 24 శాతం అదనంగా నిధుల కేటాయింపు చేస్తూ నిధులు పెంచారని మంత్రి ఫరూక్ సభలో వెల్లడించారు. 2025-2026 బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి రూ. 5434 కోట్లు బడ్జెట్ పెట్టడం జరిగిందని, ఇందులో సబ్ ప్లాన్ నిధులను మినహాయించి మిగిలిన రూ. 2512 కోట్ల నిధులను మంజూరు చేస్తూ సభ ఆమోదించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా షాది ఖానాల నిర్మాణం, ఖబరస్థాన్‌ల కోసం, ఇతరత్రా పనుల కోసం ఆయా నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలు వినతులు ఇస్తున్నారని వాటన్నింటినీ ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.





# వైభవంగా ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం

- **బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేష్**

**కదిరి, మహానాడు:** శ్రీ సత్యసాయి జిల్లా కదిరిలోని శ్రీమాత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఇలపై వెలసిన మహా విష్ణువు ప్రతిరూపం కదిరి శ్రీమాత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల తొమ్మిదో తేదీన అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. 15 రోజులపాటు వైభవంగా సాగనున్నాయి.



బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జరిగిన స్వామివారి కల్యాణమహోత్సవంలో మంత్రి పాల్గొని ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణ మహోత్సవాన్ని వీక్షించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వేదపండితులు వసంత వల్లభుడికి మంత్రి నారా లోకేష్ తో సంకల్పం చేయించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అంతకుముందు శ్రీఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు వేద పండితులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించు కుని పార్టీశ్రేణులు పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో పాటు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, హిందూపూర్ ఎంపీ బీకే పార్థసారథి, టీడీపీ సీనియర్ నేత పల్లె రఘునాథరెడ్డి,ఇతర టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### మంత్రి లోకేష్‌కు అడుగడుగునా జన నీరాజనం

సత్యసాయి జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి లోకేష్‌కు అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పట్టారు. పుట్టపర్తి విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో కదిరి వస్తుండగా పార్టీ శ్రేణులు, ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. ప్రతి గ్రామానా ఘనస్వాగతం పలుకుతూ పూలవర్షం కురిపించారు. దారిపొడవునా బాణసంచా కాల్చుతూ తమ అభిమానం చాటుకున్నారు. కాన్వాయ్ ను ఆపి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేం దుకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.







# క్వశ్చన్ పేపర్ లీకేజ్ నిందితుల అరెస్ట్

**గుంటూరు:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బీఈడీ ప్రశ్నాపత్రం లీకేజ్ వ్యవహారంలో నిందితులను పెదకాకాని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్పీ సతీశ్ కుమార్ తన కార్యాలయంలో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. వివేకానంద కళాశాల కరస్పాండెంట్ ఏ1 రఫీ ఏ2, ఏ3గా ఉన్న నిందితులు సురేశ్, స్వర్ణరాజ్తో కలిసి క్వశ్చన్ పేపర్ని సామాజిక మాధ్యమాల ద్వారా లీక్ చేశారన్నారు. ఈ కేసులో 10 మందిని అరెస్టు చేశామన్నారు.

# ‘తెల్లదేవరపాడు’లో అడుగుపెట్టిన ‘పంచాయతీ ఛాంపియన్స్’

**- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) చొరవతో గ్రామంలో సేవలు**

**జి.కొండూరు, మహానాడు:** ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాలకు మేరకు హైదరాబాద్ జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ సంస్థ (ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్) లో సమగ్ర గ్రామీణాభివృద్ధి కోసం శిక్షణ పొందిన పంచాయతీ చాంపియన్స్ జి.కొండూరు మండలంలో తెల్లదేవరపాడు గ్రామంలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహిం



చారు. మండల సమైఖ్య అధ్యక్షురాలు హైమావతి, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు పొన్నెకంటి నాగమల్లేశ్వరరావు, గ్రామ ఉప సర్పంచ్ లింగాల కుమారి, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్ ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ మాట్లాడారు. వికసిత్ పంచాయిత్ లో భాగంగా గ్రామాలను ఏ విధంగా సమగ్రాభివృద్ధి చేసుకోవచ్చు..పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, కుటీర పరిశ్రమల స్థాపన పై వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో తాగునీరు-సాగునీరు సమస్య రాకుండా, వ్యవ సాయం, పరిసరాల పరిశుభ్రత, వైద్యం, విద్య, ఉపాధి అవకాశాలు అభివృద్ధి చేసుకునే విషయాల్లో పంఛాయతీ ఛాంపియన్స్ ఏ విధంగా కృషి చేస్తారనేది ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి అందించే సబ్సీడీ వివరాలు కూడా తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్-2047 ఆశయాలను స్పూర్తిగా తీసుకుని వికసిత్ పంచాయత్ కోసం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కృషి చేస్తున్నారని తెలిపారు.



# తీవ్ర సమస్యల్లో కోడికత్తి శ్రీను కుటుంబం

- **పూట గడవక ఇబ్బంది పడుతున్నామంటూ ఆవేదన**
- **నాడు పిఠాపురం యువగళం పాదయాత్రలో లోకేష్ దృష్టికి సమస్యను తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు**
- **ఆదుకోవాలంటూ చంద్రబాబును కలిసేందుకు టీడీపీ కేంద్ర కార్యాలయానికి రాక**
- **పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యకు సమస్యను విన్నవించుకున్న కుటుంబ సభ్యులు**
- **ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆదుకుంటామని రామయ్య హామీ**

**మంగళగిరి, మహానాడు:** జగన్ రెడ్డి కోర్టుకు హాజరు కాకపోవడంతో కేసు పరిష్కారం కాకుండా కోర్టులకు డబ్బులు పెట్టుకోలేకా కోడికత్తి శ్రీను( జనుపల్లి శ్రీనివాసరావు) కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బంది పడుతుందని.. పూటగడవని స్థితికి చేరిందని.. దయ చేసి వారి కుటుంబ సభ్యులకు ఏదైనా ఉద్యోగం కల్పించి వారి కుటుంబానికి అండగా నిలావాలని అడ్వకేట్ సలీమ్ శ్రీను కుటుంబ సభ్యులతో సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు వచ్చారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్లరామయ్యకు వినతి పత్రం ఇచ్చి సమస్యను వివరించారు. నాడు పిఠాపురంలో యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ బాబును కలిసి సమస్యను చెప్పుకోగా అధికారంలోకి వచ్చిన తరువాత ఆదుకుంటామని హామీ ఇచ్చారని.. అందుకే ముఖ్యమంత్రిని కలిసి తమ గోడు చెప్పుకోవడానికి వచ్చామని తెలిపారు. వారితో పాటు వచ్చిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్ మాట్లాడుతూ.. జగన్ రెడ్డి వలన ఒక దళిత బిడ్డ ఐదేళ్లు జైల్లో మగ్గడమే కాక.. దళిత కుటుంబం ఆర్థిక బాధలతో పస్తులు ఉండాల్సి వస్తోందన్నారు. ఈ సందర్భంగా వారి నుండి అర్జీ స్వీకరించిన వర్ల రామయ్య మాట్లాడుతూ..

జగన్ అరాచక పాలనలో దళితులకే ఎక్కువ అన్యాయం జరిగిందని.. నా ఎస్సీలు, నా దళితులు అంటూనే వారినే హతమార్చి వారిని జైళ్లకు పంపించారని.. వారికి దక్కాల్సిన ఫలాలు అందకుండా చేసి ఆర్థికంగా తీవ్ర దెబ్బతీశాడని.. అందులో భాగంగానే కోడికత్తి శ్రీను కుటుంబానికి కూడా అన్యాయం జరిగిందని.. దళితులపై ప్రేమ ఉంటే ఆయన కోసం చేసిన చిన్న గాయానికే దళిత బిడ్డను ఐదేళ్లు జైల్లో మగ్గనిచ్చేవాడా..? ఆయనకు ట్రీట్ మెంట్ చేసిన డాక్టర్ కు మాత్రం పెద్ద పదవిని కట్టబెట్టారని విమర్శించారు. కోడి కత్తి దాడి వలనే నాడు సానుభూతి ఓట్లతో జగన్ గద్దెనెక్కాడు. వారు ఎలాంటి వారో అర్థం అయ్యాక శ్రీను కుటుంబ సభ్యులు న్యాయం, సాయం కోసం నేడు టీడీపీ కేంద్ర కార్యాలయ తలుపు తట్టారు. చంద్రబాబు పేదల మనిషి అని ఎటువంటి తారతమ్యాలు లేకుండా పార్టీలకు అతీతంగా ఆదుకునే మానవతావాది అని.. ఆయన దృష్టికి సమస్యను తీసుకెళ్లి సాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా వర్ల రామయ్య శ్రీను కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అలాగే శనివారం ముఖ్యమంత్రిని కలిసి సమస్యను తెలియజేయాలని సూచించారు. దళిత బిడ్డలకు టీడీపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# రుషికొండ బీచ్‌లో మళ్లీ బ్లూఫ్లాగ్ జెండా ఎగురవేస్తాం

- **అసెంబ్లీలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**



**అమరావతి, మహానాడు:** స్పీకర్ అయ్యన పాత్రుడు, శాసన సభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు చెప్పినట్లుగా కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) అనేది పర్యాటక అభివృద్ధికి ప్రతిబంధకంగా ఉంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి సడలింపు తీసుకురావాల్సిన అవసరం ఉంది. దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొంది స్తున్నాం. కొన్ని చోట్ల సీఆర్ జెడ్ సడలింపులు తప్పనిసరి అవసరం ఉంది. రుషికొండ బీచ్ విషయంలో గత ప్రభుత్వ తాలూకు ఆక్రమణల కారణంగా బ్లూఫ్లాగ్ ను తాత్కాలికంగా కోల్పోవాల్సి వచ్చింది.

ఆక్రమణలు తొలగించడం, పరిశుభ్రత పాటించడం, ఎన్విరాన్ మెంట్ ఎడ్యుకేషన్‌ను పెంపొందించడం వంటి అంశాలపై మేం దృష్టిసారించాం. ఏపీలోని ప్రముఖమైన పర్యాటక ప్రాంతాలు వైజాగ్ సమీపంలో ఉన్నాయి. ఆ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తే అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా వెలుగొందే అవకాశం ఉంది. ఇప్పటికే బ్లూఫ్లాగ్ విషయంలో ఒకసారి ఆడిట్ జరిగింది. సంబంధిత బ్లూఫ్లాగ్ వారు సంతృప్తి చెందారు. 18వ తేదీన మరో ఆడిట్ ఉంది. ఆ ఆడిట్ జరిగిన తర్వాత కచ్చితంగా మళ్లీ బ్లూఫ్లాగ్ జెండాను ఎగరవేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది చీరాల సమీపంలోని రామాపురం బీచ్ అభివృద్ధి గురించి, దానికి కావలసిన మౌలిక వసతుల గురించి శాసన సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కందుల దుర్గేష్ సమాధానమిస్తూ అందుకు ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ కావాల్సిన అవసరముందని అభిప్రాయం వ్యక్తం చేశారు. టూరిజం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. పంచాయతీరాజ్, అటవీ శాఖ మంత్రి అయిన పవన్ కళ్యాణ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి గా నేను ఆ కేబినెట్ సబ్ కమిటీలో సభ్యులుగా ఉన్నాం. ఈ కమిటీలో జలవనరుల శాఖ చేర్చమని అడిగాం. మల్టిపుల్ డిపార్ట్ మెంట్స్ చేయాల్సిన పనులు ఈ కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

విద్యుత్ శాఖ మంత్రి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి ఇన్వాల్వ్ అవ్వాల్సిన పనులను శాసనసభ్యులు లేవనెత్తారు. దీనికి ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ అవసరం. తప్పనిసరిగా వీళ్లందరితో ఇంట్రిగ్రేట్ చేసుకొని మౌలిక సదుపాయాల కల్పనకి ఏయే డిపార్ట్ మెంట్ అవసరం ఉంటుందో తెలుసుకొని టేకప్ చేస్తాం. పెట్టుబడుల కోసం పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ ను ప్రభుత్వం ప్రమోట్ చేస్తుంది. ఇప్పటికే విజయవాడ, విశాఖపట్టణం, న్యూఢిల్లీలో ఇన్వెస్టర్ల సమ్మిట్ నిర్వహించాం. పెట్టుబడిదారులు ముందుకు వస్తున్నారు.

నెల్లూరు జిల్లా కోదూరులో వేళాంగిణిమాత పరిసర ప్రాంతాల అభివృద్ధికి సీనియర్ శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రతిపాదించారు. వాస్తవానికి పర్యాటక అభివృద్ధికి అనువైన ప్రదేశం కోదూరు బీచ్ ప్రాంతం. సంబంధిత ప్రదేశానికి సమీపంలో రిసార్ట్స్ లు కూడా ఏర్పాటయ్యాయి. ఈ ప్రదేశానికి ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. కోదూరు బీచ్ ను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నాం.

# హయగ్రీవకు షాక్!

- **నిబంధనలు బేఖాతర్**
- **సంస్థకు కేటాయించిన 13 ఎకరాలు రద్దు**
- **కూటమి సర్కారు నిర్ణయం**

**అమరావతి, మహానాడు:** విశాఖ ఎండాడ గ్రామంలో హయగ్రీవ ఫర్మ్స్ అండ్ డెవలపర్స్ కు కేటాయించిన 12 ఎకరాల 51 సెంట్ల భూమిని రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నిబంధనలు పాటించకుండా వృద్ధులకు, ఓల్డేజ్ హోమ్ నిర్మాణం పేరుతో తీసుకునిదరియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినట్టు విచారణలో నిర్ధారించినట్టు ప్రభుత్వం పేర్కొంది. ఈ భూమిని వెంటనే తిరిగి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.పి. సిసోడియా ఆదేశాలు జారీ చేశారు. భూమి స్వాధీనానికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని అందులో పేర్కొన్నారు. భూమి కేటాయింపు జరిగాక అసలు ఉద్దేశాన్ని పక్కన పెట్టి, అనేక తప్పిదాలు చేసినట్టు గుర్తించినట్టు కలెక్టర్ కు ఇచ్చిన మెమో లో ప్రభుత్వం పేర్కొంది.

అనాథలకు, వృద్ధులకు హోమ్ నిర్మిస్తామని చెప్పి తీసుకున్న భూమిలో 54 శాతం నిర్మాణాలకు బదులు 90 శాతం అమ్మేసింది. ఇది భూ కేటాయింపు నిబంధనలకు విరుద్ధమని, పేదల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిందని గుర్తించినట్టు సర్కారు ఉత్తర్వుల్లో పేర్కొంది. విచారణలో వెల్లడైన వాస్తవాల ఆధారంగా రద్దు చేస్తూ భూమిని స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ కు ఆదేశించింది.

# కూటమి పాలనలో అందరికీ మేలే...

- **అంగన్వాడీలు రోడ్డెక్కాల్సిన అవసరం లేదు**
- **గత ప్రభుత్వంలో అంగన్వాడీలను ట్రాక్టర్ లతో తొక్కించారు**
- **నాటి మంత్రికి అంగన్వాడీలు ఏ శాఖలో ఉంటారో తెలియదు**
- **యాప్‌ల పేరుతో నాడు అంగన్వాడీలపై పనిభారం మోపారు**
- **నేడు ఆ పరిస్థితి లేదు.. ప్రతి నెల జీతం పడుతుంది**
- **రూ.4,200 ఉన్న జీతం రూ.10500 లకు పెంచింది చంద్రబాబే**
- **వైసీపీ అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు కట్ చేశారు**
- **అంగన్వాడీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **వైసీపీ విష ప్రచారంలో పడి అంగన్వాడీలు మోసపోవద్దు**



**మంగళగిరి, మహానాడు:** వైసీపీ విష ప్రచారంలో పడి అంగన్వాడీలు మోసపోవద్దని... రోడ్లు ఎక్కాల్సిన అవసరం లేదని అంగన్వాడీల సంక్షేమానికి, అంగన్వాడీల మేలుకు కూటమి ప్రభుత్వం, చంద్రబాబు కట్టుబడి ఉన్నారని టీడీపీ అంగన్వాడీ, డ్వాక్రా సాధికార విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత అన్నారు. ఈ మేరకు ఆమె ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఐదేళ్ల అరాచక పాలనలో అంగన్వాడీలు ఏ విధంగా ఇబ్బంది పడ్డారో అందరికీ తెలుసు. నాడు న్యాయబద్ధమైన కొర్కెలను నెరవేర్చమంటే వైసీపీ నేతలు పోలీసుల బూటు కాలితో అంగన్వాడీలను తన్నించారు. 2014 -2019 లో రాష్ట్రం ఎన్నో సమస్యలతో ఉన్నా అంగన్వాడీల న్యాయ బద్ధమైన డిమాండ్ నెరవేర్చాలని చెప్పి రూ. 4,200 ఉన్న జీతాన్ని రూ. 10,500 లకు పెంచారు చంద్రబాబు నాయుడు. అంగన్వాడీల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేసింది చంద్రబాబే. ఆయనకు మహిళాభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు మహిళలకు ఏం వరాలు అమలు చేశారో మనకు తెలుసు. అంగన్వాడీల సంక్షేమానికి గ్రాట్యుటీ అమలు చేయడం, వయో పరిమితి 60 ఏళ్ళ నుండి 62 సంవత్సరాలకు పెంచడం, జీవో నెంబర్ 7 ద్వారా మట్టి ఖర్చులకు రూ. 15 వేలు ఇవ్వడంతో పాటు.. అంగన్వాడీల న్యాయబద్ధైన కోర్కెలు అన్నీ నెరవేరుస్తారని తెలిపారు.

గత ప్రభుత్వం అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి వారి సంక్షేమ పథకాలను రద్దు చేసి అన్యాయం చేసింది. మా పాలనలో సంక్షేమ పథకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది. నాడు నేడు పేరుతో దోచుకున్నారే కాని అంగన్వాడీల్లో మౌలిక వసతులను నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీసం పిల్లలకు మంచినీటి వసతులను కూడా ఏర్పాటు చేయలేదు. నేడు అటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి అంగన్వాడీ సెంటర్ లో మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు నిధులు కేటాయించారని ఆమె గుర్తు చేశారు.

2014 నుండి 2019 వరకు అధికారంలో ఉన్నప్పుడు దాదాపు 18 వేల అంగన్ వాడీ కేంద్రాలను చంద్రబాబు నిర్మించారు. కాని జగన్ రెడ్డి నాడు ఎన్నికల హామీల్లో 17 వేలకు పైగా అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పి ఒక్క అంగన్ వాడీ కేంద్రాన్ని నిర్మించలేదు. చంద్రబాబు పాలనలో 50 వేల అంగన్వాడీ కేంద్రాలు ఉంటే దాదాపు 40 లక్షల మంది లబ్ధి పొందారు.

జగన్ పాలనలో బకాయిలు ఇవ్వలేదు, గ్యాస్ బిల్లులు ఇవ్వలేదు, టీఏ,డీఏలు ఇవ్వలేదు. అంతే కాకుండా రక రకాల యాప్ లు తీసుకు వచ్చి అంగన్ వాడీలపై పని భారం మోపారు. నేడు ఆ పరిస్థితి లేదు.. ప్రతి నెల శాలరీలు పడుతున్నాయి. పని భారం తగ్గింది. కూటమి పాలనలో రోడ్ల మీదకు వచ్చే అవసరంలేదు. తప్పకుండా ఏదైతే చెప్పారో అది ఒక్కొక్కటి అమలు చేస్తారు.

సాక్షిలో అంగన్వాడీలు పోరుబాట పట్టారని పిచ్చి రాతలు రాస్తున్నారు. గత ప్రభుత్వంలోనే అంగన్వాడీలు పోరుబాట పట్టారు. నాటి మంత్రికి అంగన్వాడీలు ఏ శాఖలో ఉంటారో కూడా తెలియని దుస్థితి. నేడు అంగన్వాడీ అక్క చెల్లెమ్మలపై ప్రేమను వలకబోయడం దురదృష్టకరం. వైసీపీ పాలనలో అంగన్వాడీ మహిళలకు రక్షణే లేదు. ఒంగోలులో ట్రాక్టర్ తో తొక్కి చంపారు. పామర్రులో వైసీపీ నేతలు అంగన్వాడీని వేధిస్తే.. ఆ మహిళ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. కూటమి పాలనలో అంగన్వాడీలకు ఎటువంటి ఇబ్బంది లేదు. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు. త్వరలోనే ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంటుంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 11, మార్చి 2025 ||

# పండగలను టార్గెట్ చేసిన ఎన్టీఆర్

ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్ లెవెల్ లో గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ ఆ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని దేవర సినిమా చేశాడు. ఈ రెండు సినిమాలు బాగా లేటవడంతో ఎన్టీఆర్ ఇక మీదట చేయబోయే సినిమాల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ఇంతకుముందులా కాకుండా వేగంగా సినిమాలను పూర్తి చేయాలని చూస్తున్నాడు తారక్. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ తన నుంచి రానున్న సినిమాల విషయంలో ఓ ప్లాన్ వేసుకున్నాడని తెలుస్తోంది. ఆడియన్స్ ను బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అలరించాలని చూస్తున్న తారక్, దానికి తగ్గట్టే రాబోయే మూడు సినిమాలను మూడు పండగలకు రిలీజ్ చేయాలని సన్నాహాలు చేస్తున్నాడట. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఎన్టీఆర్ నుంచి ముందుగా వార్2 రిలీజ్ కానుంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో హృతిక్ రోషన్ తో కలిసి చేస్తున్న ఈ సినిమా షూటింగ్ ఆఖరి దశలో ఉంది. రీసెంట్ గానే హృతిక్, ఎన్టీఆర్ పై సాంగ్ షూట్ కూడా మొదలైంది. మరో వారం రోజుల్లో ఆ సాంగ్ కూడా పూర్తి కానుంది. దీంతో వార్2 షూటింగ్ ఆల్మోస్ట్ అయిపోయినట్టే. ఉంటే ఏదైనా చిన్న చిన్న ప్యాచ్ వర్క్ ఉంటుందంతే. వార్2 సినిమా ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఆగస్టు 14న రిలీజ్ కానుంది. ఈ సినిమా తర్వాత కెజిఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ డ్రాగన్ సినిమా చేయనున్నాడు. ఆల్రెడీ ఈ సినిమా షూటింగ్ మొదలవగా, ఏప్రిల్ నుంచి ఎన్టీఆర్ కూడా షూటింగ్ లో జాయిన్ కానున్నాడు. ఈ ఏడాది నవంబర్ లోగా షూటింగ్ పూర్తి చేసి 2026 సంక్రాంతికి సినిమాను రిలీజ్ చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో




సంక్రాంతి టార్గెట్ మిస్ కాకూడదని ఎన్టీఆర్ నీల్ కు చెప్పాడని సమాచారం. ఈ రెండు కాకుండా ఎన్టీఆర్ ఒప్పుకున్న మరో సినిమా దేవర2. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన దేవర మూవీకి సీక్వెల్ గా ఈ సినిమా రానుంది. దేవరలో మిగిలిన ఎన్నో ప్రశ్నలకు దేవర2 ద్వారా సమాధానమివ్వనున్నాడు తారక్.

# గోపీచంద్, సంకల్ప్ రెడ్డి న్యూ ప్రాజెక్ట్ ప్రారంభం

మాచో స్టార్ గోపీచంద్, విజనరీ డైరెక్టర్ సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో ఒక ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ చేస్తున్నారు. ఈ మూవీని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. భారీ స్థాయిలో నిర్మించనున్న ఈ హిస్టారికల్ ఎపిక్ మూవీని గ్రాండ్ గా లాంచ్ చేశారు. లాంచింగ్ ఈవెంట్ కి కోర్ టీం, ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. ఐబి 71 (స్కై బ్యాక్ డ్రాప్), ఘాజీ (వాటర్ బ్యాక్ డ్రాప్) అంతరిక్షం (స్పేస్ బ్యాక్ ట్రాప్) చిత్రాలతో విమర్శకులు, ప్రేక్షకుల ప్రశంసలు పొందిన దర్శకుడు సంకల్ప్ రెడ్డి ఇప్పుడు సరికొత్త టెరిటరీలోకి అడుగుపెడుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో ఫైర్ ఎలిమెంట్ ని క్రియేటివ్ గా ఎక్స్ ఫ్లోర్ చేయనున్నారు. భారతీయ చరిత్రలో కీలకమైన, మరచిపోయిన సంఘటన విజువల్ వండర్ గా ప్రజెంట్ చేయనున్నారు.

ఈ చిత్రంలో గోపీచంద్ నెవర్ బిఫోర్ రోల్ లో కనిపించనున్నారు. ఇది ఆయన వెర్సటాలిటీ హైలెట్ చేస్తుంది. 7వ శతాబ్దంలో జరిగే ఈ సినిమా, ఒక ముఖ్యమైన, ఇంకా అన్వేషించబడని చారిత్రక సంఘటనని ప్రేక్షకుల ముందుకు అద్భుతంగా తీసుకొస్తోంది. భారతీయ వారసత్వ మరచిపోయిన అధ్యాయానానికి జీవం పోస్తుంది.





# జాన్వీ కపూర్ క్యూట్ లుక్స్

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి చాలా కాలం అయింది. ఈమె అక్కడ పెద్దగా సక్సెస్‌ను దక్కించుకోలేక పోయింది. అయినా సోషల్ మీడియాలో ఉన్న పాపులారిటీ కారణంగా ఎక్కువ ఆఫర్లు దక్కించుకుంది. సోషల్ మీడియాలో ఈమెకు దక్కిన గుర్తింపు కారణంగా బాలీవుడ్‌లో ఫ్లాప్‌లు పడ్డా వరుసగా ఆఫర్లు అయితే వచ్చాయి. తాజాగా తెలుగులో ఎన్టీఆర్‌కి జోడీగా కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమాలో నటించింది. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో మొదటి కమర్షియల్ బ్రేక్‌ను దక్కించుకుంది. తెలుగులో ఈ అమ్మడు ప్రస్తుతం రామ్ చరణ్‌కి జోడీగా నటిస్తున్న విషయం తెల్సిందే. ఎన్టీఆర్‌తో దేవర సినిమాలో నటించి నటిగా ఆశించిన స్థాయిలో అలరించలేక పోయిన జాన్వీ కపూర్‌కి ప్రస్తుతం నటిస్తున్న రామ్ చరణ్ మూవీతో కచ్చితంగా మంచి మార్కులు వస్తాయని అంతా భావిస్తున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబోలో రూపొందుతున్న సినిమాలో జాన్వీ కపూర్ పల్లెటూరు అమ్మాయిగా కనిపించబోతుంది. బుచ్చిబాబు మొదటి సినిమా ఉప్పెనలో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. కనుక ఈ సినిమాలోనూ జాన్వీ కపూర్ పాత్రకు మంచి ప్రాముఖ్యత ఉండటం ద్వారా టాలీవుడ్‌లో ఈ అమ్మడు మరింతగా ప్రేక్షకులకు చేరువ అయ్యే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ రేంజ్ మాసివ్ రోల్! జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. ప్రతి సారి జాన్వీ కపూర్ ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. ఏ ఔట్ ఫిట్‌లో అయినా జాన్వీ కపూర్ చాలా అందంగా ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. అలాంటి ఫోటోలను షేర్ చేసే జాన్వీ కపూర్ తాజాగా మరో సారి తన క్యూట్ ఫోటోలను షేర్ చేసింది. ఒక డ్రింక్‌ను తాగుతూ క్యూట్‌గా నవ్వుతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన జాన్వీ కపూర్ మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇంత క్యూట్‌గా ఉండటం జాన్వీ కపూర్ కే సాధ్యం అంటూ కొందరు నెటిజన్స్ సోషల్ మీడియా ద్వారా కామెంట్ చేస్తున్నారు. టాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తున్న జాన్వీ కపూర్ మరో వైపు బాలీవుడ్‌లోనూ అదే జోరును కొనసాగిస్తోంది. తెలుగులో ఈ అమ్మడు చేస్తున్న సినిమా ప్రస్తుతం ఒకటే అనే విషయం తెల్సిందే.



# చైతూ లవ్‌స్టోరీ

తండేల్‌తో సూపర్ సక్సెస్ అందుకున్నాడు అక్కినేని హీరో నాగ చైతన్య. చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా విషయంలో ముందు నుంచి అంచనాలు ఉన్నాయి. ఐతే వాటికి తగినట్టుగానే సినిమా ఉండటంతో సినిమా సూపర్ హిట్ అందుకుంది. ముఖ్యంగా నాగ చైతన్యని 100 కోట్ల క్లబ్ లో నిలబెట్టింది తండేల్ సినిమా. సినిమాలో చైతన్య, సాయి పల్లవి జోడీ కూడా స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. తండేల్ తర్వాత నాగ చైతన్య విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ దండు డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. నాగ చైతన్యతో కార్తీక్ దండు మరో థ్రిల్లింగ్ కథతో రాబోతున్నాడని తెలుస్తుంది. త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుండగా చైతు నెక్స్ట్ సినిమా ప్లానింగ్ కూడా సెట్ రైట్ అవుతున్నట్టు తెలుస్తుంది. నాగ చైతన్య కార్తీక్ దండు సినిమా తర్వాత మరోసారి ప్రేమకథతో రాబోతున్నాడని టాక్. ఈమధ్యనే ఒక డైరెక్టర్ చెప్పిన కథకు నాగ చైతన్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. అక్కినేని హీరోలు లవ్ స్టోరీస్ తీస్తే ఆ లెక్క వేరేలా ఉంటుంది. ఇప్పటికే చైతన్య కెరీర్ లో ఎన్నో లవ్ స్టోరీస్ చేశాడు. నెక్స్ట్ లవ్ స్టోరీ కూడా బాగుంటుందని అంటున్నారు. అంతేకాదు సినిమా ప్రేమ కథ అయినా అన్ని వర్గాల ఆడియన్స్ మెప్పించేలా కథ కథనాలు ఉంటాయని అంటున్నారు. తండేల్ సినిమాతో కెరీర్ లో కొత్త ఉత్సాహం తెచ్చుకున్న చైతన్య ఎలాంటి సినిమా అయినా సరే కష్టపడితే తప్పకుండా ప్రతిఫలం సాటిస్ఫైడ్ గా ఉంటుందని ప్రూవ్ చేశాడు.అందుకే ఇక చేయబోయే సినిమాలకు కూడా అదే ఫాలో అవ్వాలని ఫిక్స్ అయ్యాడు. కార్తీక్ దండు సినిమా కూడా థ్రిల్లర్ జోనర్ లో పాన్ ఇండియా అటెంప్ట్ చేయబోతున్నారు. ఈ సినిమా గురించి కూడా స్పెషల్ కేర్ తీసుకుంటున్నారని తెలుస్తుంది.








# సమ్మర్‌లో సందడి చేయనున్న సినిమాలివే







సమ్మర్ సినిమాల హడావిడి మొదలైనట్టే. మార్చి వచ్చేసింది. అంటే వేసవికాలం వచ్చేసినట్లే. వాస్తవానికి ఈ సమ్మర్ కు చిరంజీవి 'విశ్వంభర'తో పాటూ ప్రభాస్ 'రాజా సాబ్' కూడా రిలీజవాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల ఆ సినిమాలు సమ్మర్ రేస్ నుంచి తప్పుకున్నాయి. అధికారిక ప్రకటన మాత్రమే రాలేదు కానీ వాయిదా మాత్రం దాదాపు ఫిక్స్ అయినట్టే. ఈ నేపథ్యంలో పలు మధ్యతరహా, లో బడ్జెట్ సినిమాలు సమ్మర్ రిలీజ్ కు రెడీ అయ్యాయి. పవన్ కళ్యాణ్, నాని, విజయ్ దేవరకొండ, అనుష్క, కిరణ్ అబ్బవరం, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, సిద్ధు జొన్నలగడ్డ, మంచు విష్ణు, శ్రీ విష్ణు, కళ్యాణ్ రామ్ ఈ సమ్మర్ లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి రెడీ అయిపోయారు. వీరి సినిమాలతో పాటూ పలు డబ్బింగ్ సినిమాలు కూడా ఈ సమ్మర్ లో రిలీజ్ కానున్నాయి. అవేంటో తెలుసుకుందాం. మార్చి 14న కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన 'దిల్ రూబా' సినిమాతో పాటూ నాని నిర్మాణంలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన 'కోర్టు' సినిమాలు రిలీజ్ కానున్నాయి. మార్చి 21న సప్తగిరి లీడ్ రోల్ లో నటించిన 'పెళ్లి కాని ప్రసాద్' రిలీజ్ కానుండగా, మార్చి 27న విక్రమ్ నటించిన తమిళ మూవీ 'వీర ధీర శూరన్ పార్ట్2' మరియు మలయాళ మూవీ 'ఎల్2: ఎంపురాన్' రిలీజ్ కానున్నాయి. మార్చి 28న నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన 'రాబిన్‌హుడ్' సినిమాతో పాటూ సితార బ్యానర్ లో మ్యాడ్ కు సీక్వెల్ గా 'మ్యాడ్ స్క్వేర్' రిలీజ్ కానున్నాయి. ఈ రెండు సినిమాలపై మంచి బజ్ కూడా ఉంది. అలానే మార్చి 30న సల్మాన్ ఖాన్, రష్మిక జంటగా నటించిన బాలీవుడ్ మూవీ సికిందర్ కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఏప్రిల్ నెలలో 4వ తేదీన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటించిన 'భైరవం' సినిమా రిలీజ్ కు రెడీ అయింది. నారా రోహిత్, మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమాకు విజయ్ కనకమేడల దర్శకత్వం వహించాడు. ఏప్రిల్ 10న సిద్దూ జొన్నలగడ్డ 'జాక్' తో పాటూ సన్నీ డియోల్ జాత్, అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ఏప్రిల్ 17కి కళ్యాణ్ రామ్ హీరోగా, విజయశాంతి కీలకపాత్రలో నటించిన 'అర్జున్ సన్నాఫ్ వైజయంతీ' షెడ్యూల్ కాగా, 18న టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రలో నటించిన 'ఘాటీ' రిలీజవుతుంది. దీంతో పాటూ ఏప్రిల్ 18న 'సుందరకాండ' మరియు 'కేసరి చాప్టర్2' లు కూడా రిలీజవుతున్నాయి. ఏప్రిల్ 25న మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు 'కన్నప్ప' రిలీజ్ కు అన్ని ఏర్పాట్లు చేసుకుంటుంది. ఈ సినిమాలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, కాజల్ లాంటి భారీ తారాగణం ఉంది. ఇక మే నెలలో అసలు పోటీ ఉంది. క్రేజీ సినిమాలన్నీ మే లోనే రిలీజవుతున్నాయి. ముందుగా మే 1న నాని నటించిన 'హిట్ ది థర్డ్ కేస్' తో పాటూ సూర్య తమిళ మూవీ రెట్రో,





బాలీవుడ్ నుంచి రైడ్2 రిలీజవుతున్నాయి. మే 9న ఎన్నో ఏళ్లుగా పవన్ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్న 'హరిహర వీరమల్లు పార్ట్1' రిలీజ్ కానుంది. అదే రోజున నితిన్ తమ్ముడు కూడా రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసుకుంది. ఒకవేళ పవన్ సినిమా వస్తే నితిన్ ఆ డేట్ నుంచి తప్పుకుని మరో డేట్ ను చూసుకుంటాడు. పవన్ సినిమా వాయిదా పడితే నితిన్ ఆ స్లాట్ ను వాడుకునే ఛాన్సుంది. మే 16న సింగిల్ మూవీ రిలీజ్ కానుండగా, మే 21న మిషన్ ఇంపాజిబుల్- ది ఫైనల్ రెకనింగ్ రిలీజ్ కు రెడీ అయింది. విజయ్ దేవరకొండ- గౌతమ్ తిన్ననూరి కలయికలో తెరకెక్కుతున్న కింగ్‌డమ్ మూవీ మే 30న రిలీజ్ కు ముస్తాబవుతుంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144